RNI.No.TELTEL/2000/00272

Estd.: 2000

www.voodayam.com /voodayam /Voodayam

ASHISH MEDIA SERVICES (AMS)
You can download news from our 'AMS News Agency'
Logon to our website and registar.
News from the Unreached AMS NEWS
www.ashishmediaservices.blogspot.com
Contant No. : 7075458621


# వుదయం

Simultaneously published from Hyderabad, Adilabad, Khammam, Karimnagar, Guntur & Warangal

రిపోర్టర్లు కావలెను...
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో
వుదయం తెలుగు దిన పత్రికకు రిపోర్టర్లుగా
పని చేయుటకు ఆసక్తిగల,
అనుభవజ్ఞులైన అభ్యర్థులు కావలెను.
- సిరికొండ అగస్టిన్
BA. L.L.B., M.C.J.
వుదయం ఎడిటర్
సెల్: 9247698676

సంపుటి : 25 || సంచిక :250 || హైదరాబాద్ || సోమవారం,నవంబర్ 11, 2024 || VOODAYAM Telugu Daily || వెల : రూ. 3.00 || పేజీలు : 12





# పాలమూరు వెనుకబాటుకు గత పాలకుల నిర్లక్ష్యమే కారణం

## -ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

హైదరాబాద్,నవంబర్10(వుదయం ప్రతినిధి): పాలమూరు జిల్లా వెనుకబాటుకు గత పాలకుల నిర్లక్ష్యమే కారణమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. శ్రీ కురుమూర్తి స్వామివారి బ్రహ్మోత్సవాల్లో పాల్గొనేందుకు ఆదివారం మహబూబ్ నగర్ కు వెళ్లిన సీఎం మాట్లాడుతూ..."పేదల తిరుపతిగా కురుమూర్తి స్వామి ఆలయం ప్రసిద్ధి పొందింది.తెలంగాణ నుంచే కాకుండా కర్ణాటక నుంచి కూడా భక్తులు ఇక్కడకు వచ్చి మొక్కులు తీర్చుకుంటారు.భక్తుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని రూ.110 కోట్లతో ఫూట్ రోడ్, ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణానికి శ్రీకారం చుట్టాం.దేవాలయ అభివృద్ధి కార్యక్రమాలకు అంచనాలు రూపొందించి నివేదిక ఇవ్వాలని అధికారులను ఆదేశిస్తున్నా.వలసలకు మారుపేరు పాలమూరు జిల్లా.అలాంటి పాలమూరు జిల్లాలో ప్రాజెక్టులు పూర్తి కాకపోవడానికి కారణం గత పాలకుల నిర్లక్ష్యమే.తెలంగాణ వచ్చి పదేళ్లయినా వలసలు కొనసాగుతున్నాయి.జిల్లాలో ప్రాజెక్టులు పూర్తి చేసి పాడిపంటలతో విలసిల్లేట్లు చేసేవిధంగా ప్రభుత్వ నిర్ణయాలుంటాయి.నారాయణ్ పెట్ కొడంగల్ ప్రాజెక్టు పూర్తి చేసి త్వరలోనే మక్తల్, నాగర్ కర్నూల్, కొడంగల్ ప్రాంతాలకు కృష్ణా జలాలు పారిస్తాం. మా ప్రయత్నాన్ని అడ్డుకోవాలని కొందరు ఆరోపణలు చేసి చిల్లర రాజకీయాలు చేయాలని ప్రయత్నిస్తున్నారు.ఈ జిల్లా బిడ్డగా సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేయకపోతే నన్ను చరిత్ర క్షమించదు.నాపై కోపం ఉంటే రాజకీయంగా నాపై కక్ష సాధించండి తప్ప ప్రాజెక్టులను అడ్డుకోవద్దు... జిల్లా అభివృద్ధిని అడ్డుకోవద్దు.అలా చేస్తే పాలమూరు జిల్లా ప్రజలు మిమ్మల్ని క్షమించరు.. మీరు చరిత్ర హీనులుగా మిగిలిపోక తప్పదు.నేను ఎక్కడ ఉన్నా.. ఈ జిల్లా అభివృద్ధిని కాంక్షించేవాడినే.

జిల్లాలో అమర్ రాజా బ్యాటరీస్ కంపెనీలో 2వేల మంది స్థానిక నిరుద్యోగులకు నైపుణ్య శిక్షణ ఇచ్చి ఉద్యోగాలు ఇవ్వడానికి అంగీకరించారు.ఈ ప్రాంతంలో ఏ కంపెనీలు వచ్చినా ఈ ప్రాంత నిరుద్యోగులకు శిక్షణ ఇచ్చి ఉద్యోగాలు ఇప్పించే బాధ్యత మాది.జిల్లాలో గ్రామ గ్రామానికి,

తండాలకు బీటీ రోడ్లు వేసే బాధ్యత మాది.ఆ దిశగా చర్యలు తీసుకోవాలని ఈ వేదికగా కలెక్టర్స్ కు ఆదేశాలు ఇస్తున్నా.విద్య, వైద్యం, ఉపాధి అవకాశాలు కల్పించి జిల్లాను అభివృద్ధి పథంలో ముందుకు నడిపించుకుందాం.కాళ్లల్లో కట్టెలు పెట్టి, కుట్రలు చేసి ఎవరైనా అభివృద్ధిని అడ్డుకోవాలని చూస్తే పాలమూరు బిడ్డలు క్షమించరు..." అని వ్యాఖ్యానించారు.

# తెలంగాణ డబ్బును రేవంత్ రెడ్డి ఇతర రాష్ట్రాలకు పంపుతున్నాడు.

- పాలన గాలికి వదిలి ..గాలి మోటర్లులో మంత్రులు
- నిజాలు చెప్పటానికి వెళ్ళి.. మహారాష్ట్రలో రేవంత్ రెడ్డి అబద్దాలు చెప్పి వచ్చారు
- రుణమాఫీపై మహారాష్ట్రలో సీఎం రేవంత్ చెప్పినవన్నీ అబద్ధాలే
- రేవంత్ రెడ్డి రుణమాఫీ బోగస్, రైతుబంధు బోగస్, వరికి బోనస్ బోగస్
- కాంగ్రెస్ ఆరు గ్యారంటీలు.. గ్యారేజ్ కు పోయాయి
- రోడ్ల మీదున్న వడ్ల కుప్పలే.. రేవంత్ రెడ్డి అసమర్థ పాలనకు నిదర్శనం
- 2లక్షల ఉద్యోగాలు కల్పనపై మహారాష్ట్రలో పచ్చి అబద్దాలు చెప్పారు
- విద్యార్థులను వీపులు పగలకొట్టించిన చరిత్ర కాంగ్రెస్ సర్కార్ ది
- 40లక్షల మందికి రుణమాఫీ చేశామని రేవంత్ అబద్దాలు చెప్పారు
- ఇంకా 22లక్షల మందికి రుణమాఫీ జరగాల్సి ఉంది పూర్తి రుణమాఫీ చేసి తీరాల్సిందే



హైదరాబాద్,నవంబర్10(వుదయం ప్రతినిధి): తెలంగాణ భవన్ లో మాజీ మంత్రి హరీష్ రావు మీడియా సమావేశం.హరీష్ రావు కామెంట్స్: రేవంత్ అబద్దాల ప్రవాహాన్ని మహారాష్ట్రలో కొనసాగించారు తెలంగాణలో మోసం చేసినట్లు మహారాష్ట్ర ప్రజల్ని మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారు. ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చారు ఆరు గ్యారెంటీలు అమలయ్యాయో లేదో చెప్పాలి.దాదాపు ఏడాది పూర్తవుతున్న ఆరు గ్యారెంటీలు అమలు చేయలేదు.100 రోజుల్లో ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని హామీ ఇచ్చారుఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని బాండ్ పేపర్ ఇచ్చారు.ఏ హామీలు అమలు చేశారో.. ఎక్కడ చర్చిద్దాము చెప్పండి.ఆరు గ్యారెంటీల అమలుపై బహిరంగ చర్చకు సిద్ధం.అభయహస్తంలో మొదటి హామీ మహిళకు రూ. 2500 దిక్కులేదు మొదటి హామీకి దిక్కేలేదు.. మహారాష్ట్రలో కోతలు కోస్తున్నారు

మహిళలకు రూ.2500 అమలు చేశావా?ఒక్కో మహిళకు రూ. 27500 ప్రభుత్వం బాకీ ఉందిరేవంత్ గ్లోబల్స్ ప్రచారం చేస్తున్నాడు.

మహారాష్ట్రకు వెళ్లి అన్ని అబద్ధాలే ప్రచారం చేస్తున్నాడు

మొదటి సంతకం ఏకకాలంలో రుణమాఫీ అన్నారు.

రుణమాఫీపై మాట తప్పామని మహారాష్ట్ర ప్రజలకు చెప్పాలి.డిసెంబర్ 9 2023 రుణమాఫీ చేస్తామని మాట తప్పామని మహారాష్ట్ర ప్రజలకు చెప్పాలి.42 లక్షల మందికి రూ.31 వేల కోట్ల చేస్తామని.. రూ.17వేల కోట్లు మాత్రమే రుణమాఫీ చేశారు.రుణమాఫీ చేశామని ట్విట్టర్లో ప్రచారం చేసుకుంటూ కాంగ్రెస్ పార్టీ మోసం చేసే ప్రయత్నం చేస్తోంది.40 లక్షలు రుణమాఫీ చేశామని కాంగ్రెస్ పార్టీ ట్విట్టర్లో పెట్టి మహారాష్ట్ర ఎన్నికల్లో ప్రచారం చేసుకుంటుంది. రుణమాఫీ 7 నెలలు ఆలస్యం చేసి రైతులపై వడ్డీల భారం మోపింది కాంగ్రెస్ పార్టీ. బ్యాంకులు ముక్కుపిండి రైతుల నుంచి వడ్డీలు వసూలు చేశాయి.

ప్రభుత్వం ఆలస్యం చేయటంతో రైతులపై వడ్డీ భారం పడింది.

రేవంత్ రెడ్డి మహారాష్ట్ర ప్రజలకు అబద్ధాలు కాదు తెలంగాణలో ప్రజలను కాంగ్రెస్ పార్టీ మోసం చేసిందని నిజాన్ని చెప్పాలి.

రైతు భరోసా ఎకరానికి రూ.15 వేలు ఇస్తామన్నారు రైతు భరోసా ఇచ్చామని చెప్పగలరా?

రైతు భరోసా ఎవరికిచ్చారు.

రైతు కూలీలకు రూ.12 వేలు ఇస్తామని ఇచ్చారా.

రైతు కూలీలకు ఇచ్చిన హామీ ఇవ్వలేదని చెప్పాలి.

వరి పంటకు మద్దతు ధరతో పాటు రూ. 500 బోనస్ ఇచ్చారో లేదో చెప్పాలి. ఉన్న వడ్లను ప్రభుత్వం కొనకపోవడం తో రైతులు తక్కువ రేటుకు దళారులకు అమ్ముకునే పరిస్థితి తెచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వం.

రాష్ట్రంలో ఎక్కడైనా బోనస్ వస్తుందా రేవంత్ చెప్పాలి.

ఇండ్లు కూలగొట్టావు కానీ ఒక్క ఇళ్లు కట్టావా?

11 నెలల్లో ఒక్క ఇళ్లు కూడా కట్టలేదని మహారాష్ట్రలో చెప్పి ఉంటే నిజం ఒప్పుకోవాలి. ఒక్క ఇళ్లు కట్టలేదు కానీ.. వందల ఇండ్లు కూలగొట్టానని చెప్పాల్సి ఉండే.ఒక్కరికైనా 5 లక్షల భరోసా కార్డు ఇచ్చావా రేవంత్.?

ఫీజు రియింబర్స్ మెంట్ బంద్ పెట్టిన ఘనత రేవంత్ ది.

నేడు విద్యార్థులను, నిరుద్యోగులను రోడ్డు మీదికి తెచ్చావ్.

రూ.4000 ఫించన్ ఇస్తానని వృద్ధులను మోసం చేశారు.

ఒక్కొక్కరికి రూ. 26 వేల పెన్షన్ కాంగ్రెస్ పార్టీ బాకీ పడింది.

41 లక్షల మంది పెన్షన్ దారులకు ప్రభుత్వ బాకీ పడింది.

ఇవన్ని అమలు చేయలేదని రేవంత్ చెబితే బాగుండేది.

10 నెలల్లో 50 వేల ఉద్యోగాలు ఇచ్చామని రేవంత్ పచ్చి అబద్దాలు చెప్తున్నారు. ఏడాదిలో 2 లక్షల ఉద్యోగాలు ఇస్తామని మాట తప్పి, కెసిఆర్ ఇచ్చిన ఉద్యోగాలను తాను ఇచ్చినట్టు మహారాష్ట్రలో చెప్పుకోవడం సిగ్గుచేటు. 2 లక్షల ఉద్యోగాలు ఇస్తానని చెప్పా మోసం చేశానని మహారాష్ట్ర ప్రజలకు నిజం చెప్పాలి.నోటిఫికేషన్ ఇచ్చింది లేదు.. ఎగ్జామ్ పెట్టింది లేదు మరి ఎలా 50,000 ఉద్యోగాలు ఇచ్చారో చెప్పాలి.

అశోక్ నగర్ లైబ్రరీలో నిరుద్యోగులపై లాఠీచార్జ్ చేయించిన ఘనత రేవంత్ రెడ్డి. అర్ధరాత్రి ఆడపిల్లల్ని అరెస్ట్ చేయించిన చరిత్ర కాంగ్రెస్ పార్టీది.ఉద్యోగాల భర్తీలో వైఫల్యంపై మహారాష్ట్రలో ఎందుకు చెప్పలేదు జీవో 29 పేరుతో ఎస్సీ, ఎస్టీ, బీసీ లకు అన్యాయం చేశారు.ప్రశ్నించిన నిరుద్యోగులపై పోలీసులతో అణిచివేసే ప్రయత్నం చేశారు.రాష్ట్రంలో ఎక్కడ కూడా వడ్లు కొనే పరిస్థితి లేదుమద్దతు ధరకు వడ్లు కొనకపోవటంత రైతుల తీవ్రంగా నష్టపోతున్నారు.రూ.1900లకే వడ్లు అమ్ముకునే పరిస్థితి ఏర్పడిందిఅన్ని వడ్లకు ఎంఎస్పీ, బోనస్ ఇస్తున్నానని ప్రకటించావు.రేవంత్ రెడ్డి అసమర్థత పాలనకు రోడ్ల మీద ఉన్న వరి కుప్పలే సాక్ష్యం.బోనస్ ఇచ్చానని బోగస్ మాటలు మాట్లాడావు.అన్ని వర్గాలను మోసం చేసిన వ్యక్తి రేవంత్ రెడ్డి.నిరుద్యోగత యువతకు ఇస్తానన్న రూ. 4 వేల భృతి ఏమైంది

మహారాష్ట్రలో యువతను మోసం చేసే ప్రయత్నం చేశారు.ఎన్నికల హామీలను ఎగవేయటమే కాంగ్రెస్ నైజంగా మారింది

ఎన్నికల ముందు గ్యారెంటీ.. గెలిచాకా గ్యారేజీకి గ్యారెంటీలు.రేవంత్ ఇస్తామన్న గ్యారెంటీలు ఒక్కటీ అమలు చేయలేదుగెలిచేదాకా గ్యారెంటీలు.. గెలిచిన తర్వాత గ్యారెంటీలు గ్యారేజీకి. ఎన్నికల ముందు ఓట్ల కోసం గ్యారెంటీల వల.గెలిచాకా కాంగ్రెస్ పార్టీ చేతిలో ఓటర్లు విలవిల.పోలీసు కానిస్టేబుల్స్ రోడ్ల మీదికి వచ్చే పరిస్థితి వచ్చిందిహాస్టళ్లలో విద్యార్థులు ఆసుపత్రుల పాలవుతున్నారు.సోనియమ్మ మాట.. రాహుల్ గాంధీ మాట అంటూ హామీలిచ్చారుఇప్పుడా గాంధీలు ఎక్కడికి పోయారో తెలియదు.

కాంగ్రెస్ చెప్పేదానికి.. చేసేదానికి పొంతనలేదు.

మహిళలకు లక్ష కోట్ల వడ్డీ లేని రుణాలు ఇచ్చామని అబద్ధాలు.వడ్డీ లేని రుణాలకు సంబంధించి ఇప్పటి వరకు జీవో ఇవ్వలేదు.

వడ్డీ లేని రుణం రూ. 5 లక్షల వరకే ఉంది.

ప్రతీ అప్పుకు వడ్డీ లేని రుణం వర్తిస్తుందొ చెప్పాలి.

24 గంటల ఉచిత కరెంట్ ఇస్తున్నామని పచ్చి అబద్ధాలురైతుల ఉచిత నాణ్యమైన 24 గంటల కరెంట్ ఇచ్చింది కేసీఆర్.ఇది కూడా కాంగ్రెస్ ఖాతాలో వేసుకునే ప్రయత్నం చేస్తున్నారురేవంత్ నిజాలు చెబుతున్నా అని చెప్పి పచ్చి అబద్దాలు చెప్పారు.రేవంత్ నోరు విప్పితే అన్ని అబద్ధాలేమహారాష్ట్ర ప్రజల్ని రేవంత్ రెడ్డి తప్పుదోవ పట్టిస్తున్నారు.మహారాష్ట్రకు డబ్బులు పంపించే పనిలో సీఎం రేవంత్ బిజీగా ఉన్నారు.మహారాష్ట్ర ఎన్నికలకు రేవంతే డబ్బులు సమకూర్చుతున్నారుపాలన గాలికి వదిలి.. మంత్రులు రాష్ట్రాల బాట పట్టారు.తెలంగాణ డబ్బును రేవంత్ రెడ్డి ఇతర రాష్ట్రాలకు పంపుతున్నాడు.మహారాష్ట్రలో ఏ పార్టీకి అనుకూలంగా.. వ్యతిరేకంగా ప్రచారం చేయం.కాంగ్రెస్ ఆరు గ్యారంటీలపై వాస్తవాలు చెప్పటం మా బాధ్యత

# మత్స్యకారుల అభ్యున్నతికి రేవంత్ సర్కార్ ముందడుగు



హైదరాబాద్,నవంబర్10(వుదయం ప్రతినిధి): చేపల పెంపకం, విక్రయాల అధ్యయనం కోసం తెలంగాణ ప్రభుత్వ స్టడీ టూర్మూడు రోజుల పాటు కర్ణాటకకు తెలంగాణ అధికారులుతెలంగాణ ఫిషరీస్ చైర్మన్ మెట్టు సాయికుమార్ ఆధ్వర్యంలో నవంబర్ 11 నుండి 13 వరకు బెంగుళూరు, మైసూరు తదితర ప్రాంతాల్లో మూడు రోజుల క్షేత్రస్థాయి పర్యటన

అన్ని రాష్ట్రాల కంటే తెలంగాణలో అదర్శవంతమైన పాలసీ ఉండాలని సీఎం ఆదేశంగత పదేండ్లలో చేపల పెంపకం పేరుతో బీఆర్ఎస్ నాయకులు కోట్లాది రూపాయలు లూటీ చేసినట్లు పేర్కొన్న ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయికుమార్ పలు రాష్ట్రాల్లో అధ్యయనం తర్వాత రాష్ట్రంలో నూతన పాలసీ తేనున్న తెలంగాణ సర్కార్


# సంపాదకీయం

## నిరుపేదలకూ నికార్సైన వైద్యం

ఐటి రంగంలో బెంగళూరు తర్వాత ద్వితీయ స్థానాన్ని అందిపుచ్చుకున్న భాగ్యనగరం, వైద్య రంగంలోనూ తనదైన ముద్ర వేస్తోంది. దేశంలోనే అత్యుత్తమ వైద్యసేవలు అందించే నగరాల్లో ఒకటిగా ఇప్పటికే పేరు సంపాదించుకుంది. దేశవిదేశాల నుంచి ఇక్కడకు తరలివచ్చే రోగులే ఇందుకు నిదర్శనం. వైద్య రంగంలో చోటు చేసుకుంటున్న వినూత్నమైన మార్పులను అవగాహన చేసుకుంటూ, మారుతున్న సాంకేతిక పరిజ్ఞానాన్ని అవపోసన పడుతూ- పుట్టలకొద్దీ పుట్టుకొస్తున్న కొత్తరకం వ్యాధులను అరికట్టేందుకు ఇక్కడి వైద్యులు నిరంతరం శ్రమిస్తున్నారనడంలో సందేహం లేదు. ఈ క్రమంలో వైద్యపరంగా రెండు వినూత్నమైన పరిణామాలకు హైదరాబాద్ కేంద్రబిందువుగా మారడం హర్షించదగిన విషయం. ఇందులో ఒకటి ఇకపై శస్త్రచికిత్స ద్వారా చేతుల మార్పిడి కూడా సాధ్యమేనంటూ అపోలో ఆస్పత్రి వైద్యులు ముందుకు రావడం. రెండవది- జీర్ణకోశ వ్యాధులకు దారితీస్తున్న హెచ్. పైలోరి అనే బ్యాక్టీరియాపై విస్తృత పరిశోధనలు సాగించేందుకు వీలుగా ఓ రీసెర్చ్ కేంద్రం ఏర్పాటుకు ఏషియన్ గ్యాస్ట్రో ఎంటరాలజీ (ఎఐజి) ఆస్పత్రి యాజమాన్యం పూనుకోవడం. బ్రెయిన్ డెడ్ అయిన రోగులనుంచి గుండె, ఊపిరితిత్తులు, కిడ్నీలు వంటి అవయవాలను సేకరించి, వాటిని బతికున్న రోగులకు అమర్చడమే తప్ప, వైద్యపరంగా చేతుల మార్పిడి ప్రక్రియ అసాధ్యమని అందరూ భావిస్తున్న తరుణంలో అపోలో వైద్యులు ఇది సులభసాధ్యమేనని భరోసా ఇవ్వడం వైద్యరంగంలో ఒక కీలక పరిణామంగా చెప్పుకోవచ్చు. ముక్కలుగా తెగిపడిన చేతి భాగాలను కూడా అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం సహకారంతో అతికించవచ్చంటూ వారు చెబుతున్న మాటలు.. చేతులు లేని లేదా ప్రమాదంలో చేతులు కోల్పోయిన వేలాది మందికి భరోసా ఇస్తాయనడంలో సందేహం లేదు. అయితే బ్రెయిన్ డెడ్ అయిన రోగుల బంధువుల నుంచి సహకారం అందితే తప్ప డాక్టర్లు చేయగలిగిందేమీ ఉండదు. ఈ దిశగా ఇప్పటికే అవయవ దానంపై అవగాహన కల్పించేందుకు విశేషమైన కృషి చేస్తున్న జీవన్ దాన్ వంటి సంస్థలు ఇకపై చేతుల దానానికీ నడుం బిగించవలసి ఉంటుంది. బ్రెయిన్ డెడ్ అయినవారి చేతులను దానం చేస్తే, మరణానికి చేరువైన తమ బంధువుకు చేతులు లేవనే భావన కుటుంబ సభ్యులలో కలగకుండా ఉండేందుకు కృత్రిమ చేతులను అమర్చుతామన్న అపోలో వైద్యుల హామీ ఎంతో ఉదాత్తమమైనది. ఇక రెండో విషయానికొస్తే, ఉదర సంబంధిత వ్యాధులు వస్తే చికిత్స కోసం ఆస్పత్రులకు పరుగు పెట్టడంతప్ప ఆ వ్యాధులు దేని వల్ల కలుగుతున్నాయనే అవగాహన సాధారణ ప్రజానీకానికి ఉండదు. ఈ నేపథ్యం లో మన దేశంలో దాదాపు 50 -60 కోట్ల మంది ప్రజలు హెచ్. పైలోరీ బ్యాక్టీరియా వలన కలిగే వ్యాధులబారిన పడుతున్నారంటూ నోబెల్ బహుమతి గ్రహీత డాక్టర్ బారీ మార్షల్ చెప్పిన మాటలు వింటే వెన్నులో వణుకు పుట్టక మానదు. అల్సర్లు, ఉదరకోశ క్యాన్సర్లకు ఈ బ్యాక్టీరియానే కారణమంటున్న ఆయన, 90 శాతం చిన్నపిల్లలకు తల్లి ద్వారానే ఈ సూక్ష్మక్రిములు సోకుతాయంటున్నారు. హెచ్- పైలోరీ బ్యాక్టీరియాపై పరిశోధనల కోసం తన శరీరాన్నే ఒక ప్రయోగశాలగా మార్చుకున్న త్యాగధనుడు డాక్టర్ మార్షల్ పేరును బ్యాక్టీరియాపై విస్తృత పరిశోధనల కోసం ఎఐజి ఆస్పత్రి యాజమాన్యం ఏర్పాటు చేసిన రీసెర్చి సెంటర్‌కు పెట్టడం ఎంతయినా సమంజసం. భారతదేశం నిరుపేదలకు పుట్టినిల్లు. దాదాపు 145 కోట్ల దేశ జనాభాలో దారిద్ర్యరేఖకు దిగువన ఉన్నవారి సంఖ్యే అధికమనడంలో సందేహం లేదు. రెండు పూటలా కడుపు నింపుకోవడమే గగనంగా మారిన ఇలాంటి మోడువారిన జీవులకు పౌష్టికాహారం దొరకదు సరికదా రోగాలు రొష్టులు వస్తే చికిత్స కోసం ప్రభుత్వ ఆసుపత్రులను ఆశ్రయించవలసిందే తప్ప మరో దారి ఉండదు. కాబట్టి, వైద్య రంగం లో వెలుగు చూస్తున్న సరికొత్త ఆవిష్కరణలు ఇలాంటి అభాగ్యజీవులకు అందినప్పుడే వాటికి ఫలితం ఉంటుంది. ఖరీదైన వైద్యానికి నోచుకోని పేదలకు సరికొత్త చికిత్సా విధానాలు అందాలంటే, వైద్యరంగంలో చోటు చేసుకుంటున్న మార్పులను,

ఆధునిక శస్త్ర చికిత్సా విధానాలను ప్రభుత్వ ఆసుపత్రులు కూడా అందిపుచ్చుకోవాలి. ఇందుకు తగిన రీతిలో ఆసుపత్రులను తీర్చిదిద్దాల్సిన బాధ్యత ప్రభుత్వాలదే. వైద్యరంగంలో నూతన ఆవిష్కరణలకు చిరునామాగా మారుతున్న భాగ్యనగరంలోని కార్పొరేట్ ఆస్పత్రులు సరికొత్త వైద్య విధానాలను, చికిత్సా పద్ధతులను పేదలకు చేరువ చేయడంలో చొరవ చూపాలి. అప్పుడే వైద్యో నారాయణో హరిః అనే నానుడికి సార్ధకత.

# భారత యువశక్తికి నైపుణ్యా అండ కావాలి !



డా: బుర్ర మధుసూదన్ రెడ్డి

దేశ ఘన చరిత్రను మార్చి రాయగలిగేది విద్యావేత్తలు మాత్రమే. దేశ, ప్రపంచ దశ దిశలకు మార్చగలిగే సామర్థ్యం విద్యావేత్తలతో ఉంటుంది. రేపటి సమాజ స్థితిగతులను నిర్ణయించే శక్తియుక్తులు నేటి విద్యావేత్తలు, శాస్త్రజ్ఞులకు మాత్రమే ఉంటుందని గత చరిత్ర ఏకరువు పెడుతున్నది. ప్రతి విద్యావంతుడు ఓ మహత్తర శక్తి అవుతాడు. మేధావి ఒక వ్యాప్తి కాదు, మేధో వ్యవస్థ. సమాజ గతిని మార్చగలిగే ధీరుడు విద్యావేత్త. విద్య లేని వాడు వింత పశువు అన్నారు పెద్దలు. కత్తి కన్న కలం గొప్పది దిగని కూజా విన్నాం. దేశాభివృద్ధిని విద్యావంతుల సంఖ్యతో ప్రమాణీకరించడం పరిపాటి అయ్యింది. వ్యక్తి, కుటుంబ, దేశ ప్రగతికి బాటలు వేయగలిగేది విద్య మాత్రమే. విద్యతో వివేకం తోడైతే ప్రపంచం మనకు సలాం కొడుతుంది. బుద్ధిలేని నిరక్షరాస్యుడి కన్న అనైతిక విద్యావంతుడు అతి ప్రమాదకరం.

మౌలానా అబుల్ కలాం ఆజాద్? జన్మదినం:

స్వతంత్ర భారత తొలి విద్యాశాఖామంత్రి(1947-58), విద్యావేత్త, స్వాతంత్ర్య సమరయోధుడు, జర్నలిస్టు, దార్శనికుడు, సమైక్యతావాధి మేధావి, రచయిత, పరిపాలనాదక్షుడు, భారత రత్న అయిన మౌలానా అబుల్ కలాం ఆజాద్? జన్మదినాన్ని పురస్కరించుకొని ప్రతి ఏట 11 నవంబర్‌న దేశవ్యాప్తంగా "జాతీయ విద్యా దినోత్సవ వేడుక"లను ఘనంగా జరుపుకోవడం ఆనవాయితీగా మారింది. నేటి భారత విద్యా విధానానికి గట్టి బీజాలు వేసిన మహాయోధుడు అబుల్ కలాం. ఆయన నేతృత్వంలోనే భారత దేశంలో అత్యంత ప్రతిష్టాత్మక ఐఐటీలు, ఏఐసిటిఈ, ఐఐఎస్‌సి యూజిసి, వయోజన విద్య లాంటివి నెలకొల్పి దేశ యువతను అంతర్జాతీయ స్థాయిలో రాణించడానికి చక్కటి మార్గాన్ని వేశారు. ఒక బాలిక లేదా యువతి ఒక తరగతి ఎక్కువగా చదివితే ఆవిడ భవిష్యత్తు ఆదాయం 20 శాతం వరకు పెరుగుతుందని పేర్కొనబడింది. మహిళ/బాలికల నిర్బంధ ఉచిత విద్యకు పెద్ద పీట వేసిన కలాం దార్శనికత కొనియాడదగింది. చదువు, నైపుణ్యాల ద్వారానే దేశ సంస్కృతి వారసత్వాలు వెలుగొందుతాయి నమ్మిన మేధావి మన కలాం.

విద్య ప్రయోజనాలు అనేకం:

విద్య ప్రయోజనాలలో వ్యక్తిత్వం వికాసం, ఆకర్షణీయ ఉద్యోగం, సమాజాన్ని జాగృత పరచడం, పేదరికాణి తరిమేయడం, అసమానతలను తొలగించడం, నాణ్యమైన జీవితాన్ని గడపడం, మానవీయ విలువలను జీర్ణించుకోవడం, సమాజంలో గౌరవాన్ని పొందడం, కుటుంబ అభివృద్ధికి దోహదపడడం, చక్కటి జీవనశైలిని పాటించడం, ఆలోచనల్లో విస్తృతి కలగడం, సంభాషనాచాతుర్యం, నాయకత్వ లక్షణాలు అలవడడం, శారీరక మానసిక సమతుల్యత సాధించడం, సన్మార్గంలో నడుస్తూ ప్రజలకు దిశ నిర్దేశనం చేయడం, సద్గుణాలను ఆకలింపు చేసుకోవడం, నైపుణ్యాలను వంటపట్టించుకోవడం, సరైన ప్రశ్నలకు ధీటైన సమాధానాలు ఇవ్వగలగడం, తార్కిక విశ్లేషణలు చేయగలగడం, ఆర్థిక ప్రగతి, సామాజిక చైతన్యం, సాంకేతిక విప్లవం, దేశాభివృద్ధిని కాంక్షించడం లాంటివి అనేకం ఉన్నాయి.

స్టూడెంట్ సెంట్రిక్ ఎడ్యుకేషన్:

విద్యార్థి కేంద్రిత విద్య లేదా స్టూడెంట్ సెంట్రిక్ ఎడ్యుకేషన్ ప్రాధాన్యతను ప్రచారం చేయడం, సృజనశీలతను ఆహ్వానించడం, విలక్షణ ఆలోచనలకు ఊతం ఇవ్వడం, సమ్మిళిత విద్యా విధానానికి పునాదులు వేయడం, నైపుణ్యాల పెంపుకు పట్టం కట్టడం, వ్యక్తిని మహత్తర శక్తిగా మార్చగలగడం నేటి విద్యా విధానానికి ఊపిరి కావాలి. విషయ పరిజ్ఞానానికి నైపుణ్యం తోడైతేనే వ్యక్తి ప్రతిభ దేశానికి దోహదపడుతుంది. నైపుణ్యం లేని విద్య సువాసన లేని పువ్వులాంటిదే అని గమనించి నేటి యువత విద్య, నైపుణ్యాలను సమాంతరంగా ఒట్టపట్టించుకోవాలి. జాతీయ విద్యా దినోత్సవ వేదికగా విద్య ప్రాధాన్యాన్ని వివరించే సదస్సులు/ కార్యశాలలు, కమ్యూనిటీ కార్యక్రమాలు, రీడించ్ హాబిట్‌ను పెంచడం, విద్యావేత్తలను గుర్తించడం, విద్యలో రాణించిన యువతను సన్మానించడం, విద్యార్థులకు విద్య ప్రాధాన్య అంశాల్లో పోటీలు నిర్వహించడం లాంటి పలు కార్యక్రమాలు నిర్వహించవచ్చు.


భారత దేశ విద్యా వ్యవస్థ:

నేటి ఆధునిక డిజిటల్ ఏఐ యుగంలో భారత ప్రభుత్వం విద్యా ప్రాధాన్యాన్ని గుర్తించి సర్వశిక్షా అభియాన్, డిజిటల్ ఇండియా ఇనిషియేటివ్, నూతన విద్యా విధానం-2000 లాంటి పలు కార్యక్రమాలను రూపొందించి అమలు చేస్తున్నారు. నేడు భారత్‌లో అక్షరాస్యత రేడు 77.7 శాతం మాత్రమే ఉన్నది. మన దేశంలో అక్షరాస్యత రేటు కేరళలో అత్యధికంగా 96.9 శాతం, అత్యల్పంగా బీహార్‌లో 61.8 శాతం నమోదు అవుతున్నది. తెలంగాణలో 72.8 శాతం, ఆంధ్రప్రదేశ్‌లో 66.8 శాతం అక్షరాస్యత రేటు నమోదైంది. గ్రామీణ భారతంలో 73.5 శాతం, పట్టణ ప్రాంతాల్లో 87.7 శాతం అక్షరాస్యత నమోదు అవుతుండగా, పురుషుల్లో 84.7 శాతం, మహిళల్లో 70.3 శాతం నమోదు అవుతున్నది. ప్రపంచంలో 3వ అతి పెద్ద విద్యా వ్యవస్థ కలిగిన భారతంలో 56 కేంద్రీయ విశ్వవిద్యాలయాలు, 459 రాష్ట్ర యూనివర్సిటీలు, 126 డీమ్డ్ యూనివర్సిటీలు, 430 ప్రైవేట్ యూనివర్సిటీలు, 1.5 మిలియన్ల పాఠశాలలు ఉన్నాయి. పాఠశాల విద్యను 260 మిలియన్లు అభ్యసిస్తున్నారు. భారత ఉన్నత విద్యలో స్థూల నమోదు నిష్పత్తి 28.4 శాతంగా నమోదు అవుతున్నది. ప్రతి లక్ష జనాభాకు బీహార్‌లో 7 కళాశాలలు, తెలంగాణలో 59 కళాశాలలు ఉండగా దేశంలో సగటున 28 కళాశాలలు ఉన్నాయి. విద్యార్థి ఉపాధ్యాయ నిష్పత్తి అమెరికాలో 13:1, చైనాలో 20:1 ఉండగా భారత్‌లో మాత్రం 30:1గా ఉన్నది. దేశంలో 30 శాతం కళాశాలలు మాత్రమే గుర్తింపు పొందగా, 45 శాతం యూనివర్సిటీలు మాత్రమే గ్రేడ్స్ పొందాయి. ప్రపంచ అత్యుత్తమ 1000 యూనివర్సిటీల్లో భారత్‌కు చెందిన 91 యూనివర్సిటీలు మాత్రమే ఉండడం విచారకరం.

భారత్‌లో విద్యా వ్యవస్థ కొంత వరకు గాడి తప్పినట్లు, నాణ్యతలకు తిలోదకాలిస్తూ, నైపుణ్య విద్యను గంగలో కలుపుతూ యువభారతం నిరుద్యోగంతో అసహనాన్ని వ్యక్తం చేస్తున్నది. గుణాత్మక విద్యను త్యాగం చేస్తూ పరిమాణాత్మక మెరుపులకే మురిసి పోతున్న భారతీయ విద్యా వ్యవస్థను పట్టాలపైకి తీసుకురావలసిన సమయం ఆసన్నమైంది. యువ భారతానికి డిజిటల్ మెరుగులు దిద్ది, నైపుణ్య బుద్దులు నేర్పి అంతర్జాతీయ స్థాయి టెక్నోక్రేట్స్, సైంటిస్టులు, అధ్యాపకులు, పలురంగాల్లో శాసించగల మేధావులను తయారు చేసే నూతన గుణాత్మక విద్య విధానం కావాలని, ప్రభుత్వాలు ఆ దిశలో పటిష్ట అడుగులు వేయాలని కోరుకుందాం. అందరికీ జాతీయ విద్యా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను.

# విద్యా హక్కు పరి రక్షణ అందరి బాధ్యత

ప్రతి సంవత్సరం నవంబర్ 11న దేశవ్యాప్తంగా జాతీయ విద్యా దినోత్సవాన్ని జరుపు కుంటున్నాం. దీన్నే రాష్ట్రీయ శిక్షా దివస్ అని కూడా పిలుస్తారు. దేశంలో విద్యాభివృద్ధికి విశేష కృషి చేసిన మౌలానా అబుల్ కలాం ఆజాద్ పుట్టినరోజును జాతీయ విద్యా దినోత్సవంగా పాటిస్తున్నారు. స్వాతంత్ర్యం వచ్చాక మన దేశానికి మొదటి విద్యాశాఖ మంత్రిగా ఆజాద్ పనిచేశారు. 1947 నుంచి 1958 వరకు తన బాధ్యతల్ని సమర్థంగా నిర్వహించారు. భారతదేశానికి మొదటి ఉప రాష్ట్రపతిగా కూడా ఆయన సేవలందించారు. జాతీయ విద్యా దినోత్సవాన్ని 2008 నుంచి కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తోంది. మౌలానా అబుల్ కలాం ఆజాద్ పుట్టినరోజు సందర్భంగావిద్యా హక్కు పరి రక్షణ గురించి ఆలోచించాల్సిన అవసరం అనివార్యంగా ఉంది. విద్యను ప్రాథమిక హక్కుగా చేశారు. విద్యా హక్కు చట్టం హామీ ఇచ్చినవిధంగా వీరందరికీ వాళ్ల వయసుకు తగిన తరగతిలో చేర్పించి విద్యనందించడమూ ఒక సవాలే. యునిసెఫ్ ప్రకారం దాదాపు సగమందిబీ ప్రణాళికా సంఘం అంచనా ప్రకారం సుమారు 43 శాతం మంది బాలబాలికలు ఎనిమిదో తరగతిలోపే బడి మాని వేస్తున్నారు. షెడ్యూల్డ్ కులాల్లో ఇది 55% షెడ్యూల్డ్ తెగల్లో 63% దాకా ఉందని అంచనా. విద్యను పొందడం మాత్రమే హక్కు కాదు, సరైన ఉపాధ్యాయుడి వద్ద విద్యను అభ్యసించడం కూడా హక్కే. కాలం ఎంతగా మారినా మన సమాజం ఉత్తమ ఉపాధ్యాయులను అధికంగా తయారు చేయలేక పోతుందనేది సత్యం. సాధారణ ఉపాధ్యాయుడు పాఠాల్ని బోధిస్తాడు. మంచి ఉపాధ్యాయుడు వాటిని వివరిస్తాడు. ఉత్తమ ఉపాధ్యా యుడు విశదీకరిస్తాడు. గొప్ప ఉపాధ్యాయుడు స్ఫూర్తిని అందిస్తాడు. గురువుల బోధనతోనే విద్యార్థులు ప్రపంచాన్ని తెలుసు కుంటారు, ఉన్నత వ్యక్తులుగా ఎదుగుతారు. ప్రపంచంలో సుమారు 80కోట్ల మంది నిరక్షరాస్యులు ఉండగా అందులో 23.8 కోట్ల మంది మనదేశం లోనే ఉన్నట్లు వెల్లడైంది. నాణ్యమైన విద్యనందించడం ద్వారా ప్రతి ఒక్కరూ అవసరమైన స్థాయిలో చదువు నేర్చుకుని, తర్వాతి తరగతిలోకి ప్రవేశించ గలిగేలా చేయాల్సిన బాధ్యత పాఠశాలపై ఉంటుందనీ చట్టం పేర్కొంటోంది. న్యూటన్, పైథాగరస్, సర్వేపల్లి రాధాకృష్ణన్ మొదలైన వారు ఆదర్శంగా నిలిచారు. విశ్వా మిత్రుడు, సాందీపుడు, పరశు రాముడు, ఆదిశంకరాచార్యులు, ద్రోణా చార్యులు, పరమహంస మొదలైన వారంతా పేరొందిన గురువులు. విద్య అనే ఆస్తిని సమానంగా పంచగల శక్తి ఒక




ఉపాధ్యాయుడికే ఉంది. ప్రజాదరణ, అపారమైన గౌరవం ఉన్న కారణంగానే ఎంతోమంది ఉపాధ్యాయులు నాయకులయ్యారు. వీరిలో ముఖ్యంగా చెప్పుకోవాల్సిన వారు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్. ఒక అధ్యాపకుడు భారత దేశానికి రాష్ట్రపతిగా పనిచేసిన ఘనత ఆయనకే చెల్లింది. ఆయన పుట్టిన రోజును మన దేశంలో ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపు కుంటాము. ప్రఖ్యాత శాస్త్రవేత్త అబ్దుల్ కలాం రాష్టపతిగా పదవీకాలం ముగియ గానే చెన్నైలోని అన్నా విశ్వ విద్యాలయంలో అధ్యాపకుడిగా చేరారు. బోధన చేస్తూనే ఆయన తుదిశ్వాస విడిచారు. యావత్ ప్రపంచానికి ఆయన గొప్ప సందేశాన్ని అందించారు. జ్ఞాన సముపార్జన గురువు బోధన వలనే సంపూర్ణంగా సిద్ధిస్తుంది. 'గు'శబ్దంధకారే స్సాత్/ 'రు'శబ్దంతి నిరోధతః, అంధకార నిరోధితం/ గురురీత్య బిదీయతే... అనే ఆర్యుల మాటలను పరికించి చూస్తే 'అజ్ఞానమనే అంధకారాన్ని పారద్రోలి జ్ఞానమనే కాంతులను వెలిగించే వారినే నిజమైన గురువులుగా భావించవచ్చు. నీతివంతమైన జీవనానికి అలవాటుపడే విద్యార్థులను ఉపాధ్యాయులు తీర్చిదిద్ద గలగాలి. సమాజాలు మారొచ్చు, సిద్ధాంతాలు మారొచ్చు. కానీ విద్యార్థి, ఉపాధ్యాయుల మధ్య సంబంధం శాశ్వతమైనది. ఈ విషయాన్ని యువ ఉపాధ్యా యులు గుర్తుంచు కోవాలి. విద్యార్థుల భవిష్యత్‌పైనే దేశ భవిష్యత్తు ఆధారపడి ఉంటుంది. సమాచారం అందివ్వడంతోనే ఉపాధ్యాయుడి పాత్ర ముగియదని నిజానికి ఉపాధ్యాయుడు రకరకాల నైపుణ్యాల్ని విద్యార్థులకు అందించ వలసి ఉంటుందని కొఠారి కమిషన్ పేర్కొంది. జాతి నిర్మాణంలో తల్లిదండ్రుల తర్వాత కీలకపాత్ర పోషించేది గురువే అవుతాడు. అనేక మంది గురువులు విద్యార్థుల మదిలో ప్రముఖ స్థానాన్ని ఏర్పరుచు కున్నారు. ఇందుకు ఉదాహరణ లుగా శ్రీరాముడు- విశ్వామిత్రుడు, శ్రీకృష్ణుడు- సాందీపుడు, శివాజీ- సమర్థ రామదాసు, వివేకానంద- రామకృష్ణ పరమ హంసలను పేర్కొనవచ్చు. మాతృదేవోభవ- పితృదేవోభవ- ఆచార్య దేవోభవ అన్నారు పెద్దలు. తల్లిదండ్రుల తరువాతి స్థానం గురువుదే అని స్పష్టం చేశారు. ఉపాధ్యాయ వృత్తిలో అడుగు పెట్టేవారు తమ వృత్తిని ప్రేమించే లక్షణం కలిగి ఉండాలి. తాము భావి పౌరులను తీర్చిదిద్దు తున్నామనే భావన ఉండాలి. విద్యార్థి ఎగిరే గాలిపటం అయితే దానికి ఆధారమైన దారం గురువు. ఉపాధ్యాయులు తమ మేధో సంపత్తిని పెంపొందించు కోవాలి. తమ జీవిత కాలంలో కనీసం నాలుగు తరాల భవిష్యత్తు ఆధారపడి ఉంటుందనే విషయాన్ని గమనించాలి. వృత్తి నైపుణ్యాల పెంపు, కంప్యూటర్ వినియోగం, డిజిటల్ లిటరసీ కార్యక్రమాలను నిర్వహించాలి. బాలబాలికల్లో విద్యా ప్రమాణాలు మెరుగు పరిచేందుకు కృషిచేయాలి. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ 'మార్చలేని గతాన్ని గురించి ఆలోచించవద్దు.. చేతిలోఉన్న భవిష్యత్తు కోసం శ్రమించు' అనేవారు. ఉపాధ్యాయ లోకం కానీ రిమోట్ లెర్నింగ్ అందించడానికి, వెనక బడుతున్న విద్యార్థులకు మద్దతు ఇవ్వడానికి, అభ్యాస అంతరాలను తగ్గించేలా ఉపాధ్యాయుల కృషి పరంగా ఇది చాలా కీలక సమయం. విద్య యొక్క భవిష్యత్తును మరియు బోధనా వృత్తిని రూపొందించడంలో ఉపాధ్యాయుల పాత్ర చాలా ముఖ్యం. ఉపాధ్యాయుడు తన బోధనా పద్ధతుల్ని పునః సమీక్షించుకొని తదనుగుణంగా విద్యార్థులను నవ సమాజానికి అందించాలి. ఒకప్పుడు గుమాస్తాలను తయారుచేసే విధంగా విద్యాలక్ష్యం వుండేది. నేడు సామాజిక ప్రాధాన్యతలు మారి పోయాయి. దేశానికి పరిశోధకులు కావాలి. వ్యక్తుల స్వభావాన్ని, సామర్థ్యాన్ని, వారి భవిష్యత్తును తీర్చిదిద్దే పవిత్రమైన వృత్తి ఉపాధ్యాయ వృత్తి అని ప్రవచించిన అబ్దుల్ కలాం పలుకులకు సార్థకత చేకూర్చాలి. నేటి యువ ఉపాధ్యాయులు అందుకు కంకణ బద్ధులై వృత్తిని నిబద్ధతతో నిర్వర్తించాలి.

రామ కిష్టయ్య సంగన భట్ల...

# నాకు ఏమీ తెలియదు

"ఒకే ఒక విషయం మాత్రమే నాకు తెలుసు ... మరియు అది ఏమిటంటే - నాకు ఏమీ తెలియదు."పాశ్చాత్య తత్వశాస్త్ర స్థాపకులలో ఒకరైన సోక్రటీస్ సుమారు 2,400 సంవత్సరాల క్రితం ఆలా అన్నారు. సోక్రటీస్ కంటే తెలివైన వారు ఎవరూ లేరని ఒరాకిల్ ఆఫ్ డెల్ఫీ ప్రకటించినందుకు ఇది సోక్రటీస్ ప్రతిస్పందన. ఒరాకిల్ ఆఫ్ డెల్ఫీ ఎవరు? ఒరాకిల్ ఆఫ్ డెల్ఫీ పురాతన గ్రీస్‌లోని ఒక పూజారిణి , ఆమె డెల్ఫీలోని తన మందిరం వద్ద ఉన్న సందర్శకులకు గ్రీకు దేవుడు అపోలో యొక్క ప్రవచనాలను తెలియజేసేది. ఒరాకిల్ యొక్క సందేశం వివరాలు: సోక్రటీస్ స్నేహితుడు చెరెఫోన్ ఒరాకిల్‌ను సోక్రటీస్ కంటే ఎవరైనా తెలివైనవారా అని అడిగారు మరియు ఒరాకిల్ సోక్రటీస్ కంటే తెలివైనవారు ఎవరూ లేరని సమాధానం ఇచ్చారు. సోక్రటీస్ ప్రతిస్పందన: సోక్రటీస్ అయోమయంలో పడ్డాడు, ఎందుకంటే అతను తెలివైనవాడు కాదని అతనికి తెలుసు, కాబట్టి అతను తనకు తెలిసిన తెలివైనవారు అనుకోబడే ఎథీనియన్లతో మాట్లాడటం ద్వారా ఒరాకిల్ వాదనను పరీక్షించాడు. ఈ మనుష్యులు వాస్తవానికి తెలివైనవారు కాదని, వారు తమను తాము జ్ఞానులమని అనుకున్నారని మాత్రమే అతను కనుగొన్నాడు. సోక్రటీస్ యొక్క వివరణ: సోక్రటీస్ అతను ఈ పురుషుల కంటే తెలివైనవాడని ముగించాడు ఎందుకంటే అతను "తనకు తెలియనప్పుడు ఏదో తెలుసునని" అతను అనుకోలేదు. అతను తన తోటి ఎథీనియన్లను వారి స్వంత అజ్ఞానాన్ని గుర్తించమని ప్రోత్సహించడం ద్వారా అపోలోకు "సహాయం" చేస్తున్నాడని అతను నమ్మాడు. డెల్ఫీ యొక్క ఒరాకిల్ ఎల్లప్పుడూ ఒక మహిళ, మరియు ఆమెని పైథియా అని కూడా పిలుస్తారు: పైథియా ఎవరు? పైథియా డెల్ఫీలోని అపోలో దేవాలయానికి ప్రధాన పూజారిణి . అపోలో సత్యానికి ప్రాతినిధ్యం వహించే గొప్ప గ్రీకు దేవుడు. పైథియా ఎలా ఎంపిక చేయబడేది? పైథియా డెల్ఫీ పౌరుల నుండి ఎంపిక చేయబడేది మరియు సాధారణంగా 50 సంవత్సరాల కంటే ఎక్కువ వయస్సు ఉండేది. ఆమె జీవితాంతం పనిచేసేది. ఆమె కన్య మరియు అవివాహిత. పైథియా అపోలోతో ఎక్కడ సంప్రదించేది? పైథియా అపోలో ఆలయం లోపల ఒక గది అయిన అడిటన్‌లో కాంస్య త్రిపాదపై కూర్చొని అపోలోతో సంప్రదింపులు జరిపేది. గది మండుతున్న ఆకులతో సువాసనగా అలంకరించబడి ఉండేది. సంప్రదింపులకు ముందు ఏమి జరిగేది? సంప్రదింపులకు ముందు, శకునాలను తనిఖీ చేయడానికి మేక వంటి చిన్న జంతువును బలి ఇచ్చేవారు. ఒరాకిల్ ఆఫ్ డెల్ఫీ పురాతన మధ్యధరా సముద్రం క్షేత్రమంతటా గౌరవించబడింది. సోక్రటీస్ తరచుగా ఏథెన్స్‌లోని విద్యార్థులు మరియు పౌరులను ప్రశ్నలు మరియు సమాధానాలను (సోక్రటిక్ పద్ధతి) ఉపయోగించి తాత్విక చర్చలలో నిమగ్నం చేసేవాడు. సోక్రటీస్ ఎథీనియన్ ప్రభుత్వం యొక్క బహిరంగ విమర్శకుడు, ఇది చివరికి అతని నేరారోపణకు దారితీసింది మరియు అతనికి విషం తాగడం ద్వారా మరణశిక్ష విధించబడింది. అతను విషం తాగడానికి సిద్ధపడ్డాడు కానీ ఆత్మసాక్షికి విరుద్ధంగా ప్రవర్తించడానికి, ప్రభుత్వం అడుగులకి మడుగులొత్తడానికి ఒప్పుకోలేదు. హింస మరియు నష్టం విజ్ఞాన శాస్త్రంలో కూడా అసాధారణం కాదు. పునరుజ్జీవనోద్యమ కాలంలో, భూమి సూర్యుని చుట్టూ తిరుగుతుందనే ఆలోచనలు ఉద్భవించాయి (సూర్యకేంద్ర సిద్ధాంతం). నికోలస్ కోపర్నికస్ ఈ సిద్ధాంతాన్ని 1543లో తన ప్రసిద్ధ రచన 'ది రివల్యూషన్‌బస్ ఆర్బియమ్ కోలెస్టియమ్' లో ప్రచురించాడు , ఇది బైబిల్ బోధనలను నేరుగా సవాలు చేసింది. బహుశా అదృష్టవశాత్తూ, అతను దాని ప్రచురణ అయిన కొద్దినాళ్లకే మరణించాడు. కోపర్నికస్ మరణించిన కొన్ని దశాబ్దాల తర్వాత జన్మించిన గెలీలియో గెలీలీకి ఇది అంతగా ఫలించలేదు. గెలీలియో కోపర్నికన్ సూర్యకేంద్రక దృక్కోణాలకు మద్దతు ఇచ్చే అతని ప్రచురణల వలన మతవిశ్వాసా ల గురించి "తీవ్రంగా అనుమానించబడ్డాడు" అని కాథలిక్ చర్చి గుర్తించింది. అతను విచారించబడ్డాడు, దోషిగా నిర్ధారించబడ్డాడు మరియు గృహనిర్బంధానికి గురయ్యాడు, అతను తన జీవితాంతం అక్కడే ఉన్నాడు మరియు అతని ఆక్షేపణీయ గ్రంథాలు నిషేధించబడ్డాయి. నాలుగు శతాబ్దాల తర్వాత, పోప్ జాన్ పాల్ II గెలిలియోను ఖండించడంలో క్యాథలిక్ చర్చి తప్పు చేసిందని అంగీకరించాడు. నాకు ఏమీ తెలియదు. నీకు కూడా ఏమీ తెలియదు. నిజానికి మనకందరికీ ఏమీ తెలియదు. మనం చూస్తున్న భూమి బల్లపరుపు. కానీ కొన్ని ఆధారాల మూలంగా గోళాకారం అని అంగీకరిస్తున్నాము. కొంత మంది ఇప్పటికి కూడా భూమి బల్లపరుపు గానే ఉందని వాదిస్తుంటారు. వారిని ఫ్లాట్ ఎర్థర్స్ అని పిలుస్తాము. కానీ ఇప్పటి విజ్ఞాన శాస్త్రం గుర్తించిందేమిటంటే అది మొత్తం గోళాకారంగా కూడా లేదు. ఈ సందర్భంగా మనం అందరం ఒప్పుకోవాల్సినది ఏమిటంటే మనకి ఏదీ కూడా ఖచ్చితంగా తెలియదు. మన నమ్మకాలూ, అభిప్రాయాలూ అన్నీ కూడా మన అనుభవాలు, ప్రయోగాలు, ఫలితాలు నుంచి ఏర్పడినవే. కొత్త అనుభవాలు, ప్రయోగాలు, ఫలితాలు లభించినప్పుడు మన నమ్మకాలను, మన సిద్ధాంతాలను సవరించుకోవలసి ఉంటుంది. ఇది అందరూ ఎల్లప్పుడూ గుర్తుపెట్టుకోవలసినంత ముఖ్యమైన విషయం.

ఇది మనుషుల గుణాల గురించి కూడా సత్యమే. మనం శ్రేయోభిలాషులు అనుకున్నవారు మనకు నష్టం కలిగించవచ్చు. మనకు ఏమీ తెలియదు కాబట్టి ఏ చర్యా చేబట్ట వద్దని నేను చెప్పటం లేదు. మనకు కలిగిన అనుభవాలను మదించి, కొన్ని నిర్ణయాలు తీసుకుని ముందుకు పోవాలి. కొత్త అనుభవం ఎదురైనప్పుడు మన ప్రవర్తన దానికి అనుగుణంగా మార్చుకుని ముందుకు కొనసాగాలి. ఈ విషయం మదిలో సదా ఉంచుకున్నప్పుడు మనం ఊహాతీత సంఘటనలను చక్కగా ఎదురుకోగలుగుతాము. కొంత మంది తమకు తెలియదు అని భావిస్తారు, కానీ బాబాలని, స్వాములని, ఇతర మత బోధకులని నమ్ముతారు.

ఉదాహరణకు:

నా పేరు XXXX నేను XX-XX-XXXX న జన్మించాను ,నా భర్త చనిపోయారు,నాకు మళ్ళీ పెళ్ళి యోగం వుందా?

మొదటి పెళ్లి జాతకాలు ముహూర్తాలు చూసే చేసుకుని ఉంటారుగా? అప్పుడు మీ భర్త చనిపోతాడని మీకు పెళ్లి చేసిన పంతులు గారు చెప్పారా? చెప్పరు , ఎందుకంటే పాపం వారికీ తెలియదు మరి. ఇప్పుడైనా మీరు ఆలోచించండి.

సీతా రామ రాజు సనపల

# నేడు వనపర్తి అసెంబ్లీ సంస్థాగత ఎన్నికల వర్క్ షాప్

**– బిజెపి జిల్లా అధ్యక్షులు డి. నారాయణ, మీడియా ఇన్చార్జి పెద్దిరాజు**



వనపర్తి నవంబర్ 10(వుదయం ప్రతినిధి):భారతీయ జనతా పార్టీ రాష్ట్ర పార్టీ ఆదేశానుసారం నేడు ఉదయం 10 గంటలకు జిల్లా కేంద్రంలోని లక్ష్మీ కృష్ణ గార్డెన్స్ లో బిజెపి జిల్లా అధ్యక్షులు డి. నారాయణ అధ్యక్షతన జరగబోయే సంస్థాగత ఎన్నికల వనపర్తి నియోజకవర్గ స్థాయి కార్యశాలకు ముఖ్యఅతిథిగా సంస్థాగత ఎన్నికల జిల్లా రిటర్నింగ్ అధికారిగా నియమితులైన బిజెపి రాష్ట్ర నాయకులు చదువు రాజేందర్ రెడ్డి హాజరవుతారని తెలిపారు. సెప్టెంబర్ లో ప్రారంభమైన బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గంలోని 296 పోలింగ్ బూత్ ల వారిగా నమోదైన సభ్యత్వ విశ్లేషణ 100 సభ్యత్వాలు పూర్తి చేసిన నాయకులకు క్రియాశీల సభ్యత్వ కార్యక్రమాన్ని ముఖ్య అతిథి చే ప్రారంభించడం జరుగుతుందని, సభ్యత్వ నమోదు ఆధారంగా బూత్ కమిటీల, మండల కమిటీల ఎన్నికపై వర్క్ షాపు నిర్వహించడం జరుగుతుందని, సమావేశానికి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మోర్చాల రాష్ట్ర నాయకులు జిల్లా పదాధికారులు, కార్యవర్గ సభ్యులు, మండల బూత్ కమిటీ అధ్యక్షులు, శక్తి కేంద్ర ఇన్చార్జులు, సీనియర్ నాయకులు తప్పనిసరిగా హాజరై వర్క్ షాప్ ను విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు.

# అనాథ పిల్లలకు చేయూత నిద్దాం

**మండల సర్పంచులు సంఘం మాజీ అధ్యక్షులు మంజుల శేఖర్ రెడ్డి...**



నాగర్ కర్నూల్ నవంబర్ 10(వుదయం ప్రతినిధి) కన్నవాళ్ళు దూరమయ్యో....అయిన వాళ్ల ఆదరణకు నోచుకోలేకో .

.. కని పెంచాల్సిన వాళ్ళు కాదనుకున్న వాల్లెందరో అనాథాలుగా మిగిలి పోయారని బిజినాపల్లి మండల సర్పంచుల సంగం మాజీ అధ్యక్షులు గుండ్లపల్లి మంజుల శేఖర్ రెడ్డి అన్నారు.ఆదివారం గంగారం గ్రామ బిఆర్ఎస్ మాజీ సర్పంచ్ గుండ్లపల్లి మంజుల శేఖర్ రెడ్డి ల వివాహమై నేటికీ 25 సంవత్సరాలు కావస్తున్న శుభ సందర్భంగా వారి వివాహ వార్షికోత్సవ కానుకగా నాగర్ కర్నూలు జిల్లా కేంద్రంలోని జ్ఞానేశ్వర వాత్సల్య సేవ మందిరం అనాథ బాలికల వసతి గృహానికి 30వేల రూపాయలను ఆర్థిక సాయం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో ప్రేమ ఆప్యాయత అనురాగాలకు దూరమైన అభాగ్యులకు ప్రతి ఒక్కరూ అండగా నిలుద్దాంమని వారు పిలుపునిచ్చారు. ఆర్థికంగా ఎదిగిన వారు సమాజంలో ఎందరో ఉన్నారని, అలాంటివారు తమ సంపాదించిన సంపాదన నుంచి కొంత డబ్బులు అనాథ పిల్లల ఉజ్వల భవిష్యత్తుకు సహాయం చేసి వారికి చేయూత నిద్దాంమని పిలుపు నిచ్చారు. అనాదాలంటే దేవుడి పిల్లలని అలాంటి వారికి మన సహాయం చేస్తే పరోక్షంగా దేవునికి చేసినట్లేనని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వార్డెన్ కల్పన, బాలికలు తదితరులు పాల్గొన్నారు .


# బాధిత కుటుంబానికి నిత్యవసర వస్తువులు పంపిణీ

**బిఆర్ఎస్ జిల్లా నాయకులు పి శ్రీనివాస్ రెడ్డి**



రాయపర్తి నవంబర్ 10 (వుదయం ప్రతినిధి):మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఐత సంపత్ తండ్రిఐతమల్లయ్యఇటీవల అనారోగ్యం తో మరణించగా, ఈ రోజు వారి కుటుంబ సభ్యులను మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు బిఆర్ఎస్ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాసరెడ్డి పరామర్శించి, నిత్యావసర వస్తువులు బియ్యం, నూనె అందించారు.ఈ కార్యక్రమం లో మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, పార్టీ ముఖ్య నాయకులు ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి, లేతకుల మహేందర్ రెడ్డి,లేతకుల సుధాకర్ రెడ్డి, దళిత రత్న అయిత యాకయ్య,మాజీ ఎంపీటీసీ ఐత రామ్ చందర్, కోల సంపత్ ,ముద్రబోయిన సుధాకర్, చందు రామ్, సంధి దేవేందర్ రెడ్డి,చందు మల్లేష్, ఐత ఎల్లయ్య ,ఐత మారుతి, ఐత యకయ్య, వేణు మాధవ్, తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 13న రామాలయంలో సామూహిక తులసి కల్యాణం



నాగర్ కర్నూల్ నవంబర్ 10(వుదయం ప్రతినిధి) శ్రీ క్రోదినామ సంవత్సరం కార్తీకమాసం క్షీరాబ్ది ద్వాదశి పురస్కరించుకొని నాగర్ కర్నూల్ పట్టణంలోని రాంనగర్ కాలనీలో గల శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయంలో ఈనెల 13న తులసి కళ్యాణం బుధవారం నాడు సాయంత్రం 7గంటలకు సామూహికంగా నిర్వహించనున్నట్లు ఆలయ ప్రధాన అర్చకులు కందాడై వరదరాజన్ అయ్యంగార్ ఆదివారం నాడు తెలిపారు.ఈ నెల 13న బుధవారం నాడు ఉదయం 6గంటలకు ఆలయ ఆవరణలోని శివాలయంలో ప్రత్యేక అభిషేకాలు,అర్చనలు ఉ న్నాయనితెలిపారు. సాయంత్రం 5గంటలకు సామూహిక విష్ణు సహస్రనామ పారాయణ పఠనం,6గంటలకు సామూహిక దీపారాధన, ఆరున్నర గంటలకు సామూహిక ఆకాశ దీపోత్సవం,అనంతరం 6.45 నిమిషాలకు తులసి కళ్యాణం భక్తులచే సామూహికంగా నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.తులసి దామోదర కళ్యాణోత్సవ కార్యక్రమానికి భక్తులు పూలు,పండ్లు టెంకాయలు, స్వామి వారికి వడి బియ్యం వన్నింపుటకు పూజా సామాగ్రి తమ ఇంటి నుండి తెచ్చుకోవాలని ఆయన సూచించారు.అనంతరం భక్తులకు తలంబ్రాలు, మార్పులు శేష వస్త్రాల పంపిణీ, వాయనం,8 గంటలకు అల్పారం ఉన్నట్లు తెలిపారు. భక్తుల అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపాకటాక్షాలకు పాత్రులు కావాలని కోరారు. మరిన్ని వివరాలకు ప్రధాన అర్చకులు సెల్ 94409 81253 లలో సంప్రదించాలన్నారు.

# బాసర అమ్మవారి ఆలయంలో కార్తీక మాస దీపోత్సవం

**దీపకాంతులతో వెలిగిపోతున్న బాసర ఆలయం**



బాసర నవంబర్ 10 ( వుదయం ప్రతినిధి) బాసర శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారి ఆలయంలో కార్తీక మాసం పురస్కరించుకుని దేవాదాయ శాఖ ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు ప్రతినిత్యం ప్రదోష కాలంలో ఆలయ ప్రాంగణంలో దీపోత్సవంలో భాగంగా ఆదివారం దీపోత్సవం కార్యక్రమాన్ని విశేషంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.ప్రతిరోజూ సాయంత్రం 6 గంటల నుండి రాత్రి 8 గంటల వరకు ఈ దీపోత్సవం కార్యక్రమం జరగనుంది. దీపోత్సవంలో పాల్గొనే భక్తులకు ఉచితంగా మట్టి ప్రమిదలు, నూనె వత్తులు, పసుపు కుంకుమలు అందజేస్తున్నారు.

గోదావరి తీరంలో కార్తీక శోభ

కార్తీక మాసం కావడంతో బాసర గోదావరి తీరం భక్తులతో కిటకిటలాడుతోంది. ఉదయాన్నే భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి పవిత్ర గోదావరి నదిలో కార్తీక స్నానాలు ఆచరిస్తున్నారు. పుణ్య స్నానాలు చేసి అమ్మవారి సన్నిధిలో కార్తీక దీపాలు వెలిగిస్తున్నారు. సహస్ర దీపారాధన కార్యక్రమంలో భాగంగా ఓంకారం, శివలింగం ఆకారంలో దీపాలను వెలిగించారు. శివనామ స్మరణతో గోదావరి తీరం మారుమోగింది. ఈ సందర్భంగా వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందీ లేకుండా అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు.

# దివ్యాంగులకు ఎలక్ట్రికల్ ట్రై సైకిల్ వేహికల్ అందజేత

**ఫౌండేషన్ చైర్మన్ పరూపాటి శ్రీనివాసరెడ్డి**



రాయపర్తి నవంబర్ 10 (వుదయం ప్రతినిధి):మండలంమొరిపిరాల గ్రామానికి చెందిన నీరుపేద దివ్యాంగులు సిరిమల్ల నాగరాజు కు ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎలక్ట్రిక్ ట్రై సైకిల్ వెహికల్ ను ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి నివాసంలో అందజేశారు.ఈ కార్యక్రమం లో మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్ , నాయకులు సంధి దేవేందర్ రెడ్డి, కోలా సంపత్, బిక్షపతి కోలా రాజు,తదితరులు పాల్గొన్నారు.

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే



లక్షెటిపేట్ నవంబర్ 10: (వుదయం ప్రతినిధి)::- మండలంలోని మోదెల, ఇటిక్యాల గ్రామలలో మెప్మా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు ఆదివారం ప్రారంభించి మాట్లాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రెమ్ సాగర్ రావు మాట్లాడుతూ. రైతుల వరి ధాన్యం చివరి గింజ వరకు కోంటామని అన్నారు. రైతులను అన్ని విధాలుగా ఆదుకుంటాం అని హామీ ఇచ్చారు. రైతుకు ఎలాంటి నష్టం వాటిల్లకుండా తూకం చేయాలని సంబంధిత అధికారులను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్, ప్రెమ్ చంద్ వైస్ చైర్మన్ ఎండీ ఆరీఫ్, మండల అద్యక్షుడు పింగలి రమేష్,బియ్యల తిరుపతి, బాణాల రమేష్, కిషన్ గౌడ్, డైరెక్టర్లు, నస్పూర్ మున్సిపల్ చైర్మన్, మంచిర్యాల వైస్ చైర్మన్, కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# ఖమ్మం నగర నాయి బ్రాహ్మణ అధ్యక్షులుగా పోటీ చేయుచున్న యలమందల జగదీష్...

– నా పూర్తి సహకారం అందిస్తా..... మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

**నా సోదరుడు యలమందల జగదీష్ ను గెలిపించాలని యావత్ ఖమ్మం నగర నాయి బ్రాహ్మణ సోదరులకి సూచించిన.....మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

ఖమ్మం నవంబర్ 10 (వుదయం ప్రతినిధి):ఖమ్మం నగర నాయి బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు గా పోటీ చేయుచున్న యలమందల జగదీష్ శుక్రవారం రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి వర్యులు . పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయంలో మంత్రి పొంగలేటిని వందమందితో కూడిన భారీ బైక్ ర్యాలీతో వెళ్లి మర్యాద పూర్వకం గా కలిసి తమరి ఆశీర్వాదం కావాలని కోరిన వెంటనే మంత్రి పొంగులేటి అభినందనలు తెలియజేస్తూ మీకు నా సహాయ సహకారాలు ఉంటాయి అని ఎల్లపుడూ మీకు అందుబాటులో ఉంటానని తెలియజేశారు. అనంతరం నా సోదరుడు యలమందల జగదీష్ ను గెలిపించాలని యావత్ ఖమ్మం నగర నాయి బ్రాహ్మణ సోదరులకి మంత్రి పొంగులేటి సూచించారు కార్యక్రమం లో ఖమ్మం నగర నాయి బ్రాహ్మణ సంఘ నాయకులు, గుండ్లపల్లి శ్రీనివాస్, నంద్యాల రాము, సురభి సైదులు, శ్రీరాముల విజయ్, అద్దంకి పాపారావు, సంఘ సభ్యులు సురభి సందీప్, శ్రీగాద శ్రీనివాస్, సింధూర నరసింహారావు, శ్రీరామ సైదులు, ఎలమందల కోటయ్య, జూలూరి హరీష్, ఎలమందల శ్రీను, గుండ్లపల్లి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

**సత్యసాయి బాలవికాస్ తరగతులు మానవత విలువలకు తోడ్పాటు..**

**సత్యసాయి సేవా సమితి కన్వీనర్ హకీమ్ విశ్వ ప్రసాద్**



నాగర్ కర్నూల్ నవంబర్ 10(వుదయం ప్రతినిధి) పట్టణంలో భగవాన్ శ్రీ సత్యసాయి సేవా సమితి వారి ఆధ్వర్యంలో బాలవికాస్ తరగతులు చిన్నారులకు ప్రతి ఆదివారం ఒక గంట సమయం మార్కెట్ యార్డ్,సాయి మందిరం,శ్రీనగర్ కాలనీ, రాంనగర్ కాలనీ, ఉయ్యాలవాడ,ఏండబెట్ల గ్రామం లలో నిర్వహిస్తున్నట్లు సత్య సాయి సేవ సమితి కన్వీనర్ హకీమ్ విశ్వ ప్రసాద్ తెలిపారు.చిన్నారులకు క్రమశిక్షణ తోపాటు సంస్కారం,తల్లి తండ్రులను గౌరవించడం,సామాజిక సేవా,ఆధ్యాత్మిక విషయాలను చిన్ననాటి నుండే బాబా వారి ఆశయాలకు అనుగుణంగా బలవికాస్ గురువులు నేర్పుతూ మానవత విలువలు ఆచరణలో ఉంచారు.

ఈ కార్య క్రమంలో బాలవికాస్ గురువులు రాఘవేందర్, నతీష్ కుమార్,రవి కుమార్,నుప్రజా,లలిత, శివమ్మ,సుజాత,అరుణ చిన్నారులు పాల్గొన్నారు.

# స్పోర్ట్స్ మీట్ కు ఏర్పాట్లు పూర్తి

**కళాశాల ప్రిన్సిపాల్ రమా కళ్యాణి.**



లక్షెట్టిపేట నవంబర్ 9: (వుదయం ప్రతినిధి):- సాంఘిక సంక్షేమ బాలిక గురుకుల పాఠశాల, కళాశాల ఆవరణలో 11 నుండి 14 వరకు జరగబోయే జోనల్ స్థాయి స్పోర్ట్స్ మీట్ కు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని కళాశాల ప్రిన్సిపాల్ రమా కళ్యాణి అన్నారు. శనివారం స్థానిక కళాశాలలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ రామా కళ్యాణి మాట్లాడుతూ..జోనల్ స్థాయి స్పోర్ట్స్ మీట్ లో కబడ్డీ,ఖో ఖో, చెస్, క్యారం, అండర్ 14 అథ్లెటిక్స్ లు కూడా ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఈ స్పోర్ట్స్ మీట్లో జోనల్ స్థాయి 15 పాఠశాలలు, కళాశాలలు 1500 మంది క్రీడాకారులు పాల్గొనడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనరల్ ఇంచార్జ్ సట్లం శంకర్, ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఎన్ మల్లిక, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థులు ఉన్నత లక్ష్యాన్ని ఎంచుకోవాలి

## –ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు.






లక్షెట్టిపేట్ నవంబర్ 10: (వుదయం ప్రతినిధి):- విద్యార్థులు ఉన్నత లక్ష్యాన్ని ఎంచుకోవాలి అని ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు అన్నారు. ఆదివారం పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఫ్రెషర్స్ పార్టీ కి ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు, ఏసీపీ ప్రకాష్, హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..విద్యార్థులు క్రమశిక్షణతో చదివితే ఉన్నత లక్ష్యాలను చేరుకుంటారని అన్నారు. ప్రతి విద్యార్థి చదువుపై శ్రద్ధ పెట్టి చదివి తల్లిదండ్రులకి గురువులకి మంచి పేరు తీసుకురావాలని అన్నారు. చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని అన్నారు. విద్యార్థి దశ చాలా విలువైనదని దాన్ని సన్మార్గంలో నడిచే విధంగా మలుచుకోవాలని సూచించారు. ప్రతి విద్యార్థి చదువుతూనే ఉన్నత లక్ష్యాలను సాధించవచ్చు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో లక్షెటిపేట్ మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రేమ్చంద్, వైస్ చైర్మన్ ఎండి ఆరిఫ్, సిఐ నరేందర్, ఎస్సై సతీష్,కళాశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు, కౌన్సిలర్లు,నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# వుదయం కథనానికి స్పందన



దడ పుట్టిస్తున్న గ్యాస్ గోదాం దారి

గుబులు పుట్టిస్తున్న గుంతలు
దుమ్ము లేపుతున్న ఇసుక మేటలు.
ఇబ్బందులకు గురవుతున్న ప్రజలు.
పట్టించుకోని యజమాన్యం.

లక్షెట్టిపేట నవంబర్ 10: (వుదయం ప్రతినిధి): దడ పుట్టిస్తున్న గ్యాస్ గోదాం దారి అనే కథనానికి స్పందించి ఆదివారం రోడ్డు పై మొరం వేయించారు. ప్రజలకు ఏలాంటి ఇబ్బందికరంగా ఉండ కుండా వినియోగదారుల సౌకర్యార్థం సంబంధిత గ్యాస్ గోదాం యజమాన్యం స్పందించి మొరం పోశారు.

# బాధితునికి ఎల్ఓసి అందజేత.



లక్షెట్టిపేట నవంబర్ 10 :(వుదయం ప్రతినిధి)':- మండలంలోని కొత్త కొమ్ముగూడెం గ్రామానికి చెందిన ఎస్. మల్ల గౌడ్ కు ఆరోగ్యం క్షీణించడంతో చికిత్స నిమిత్తం అతడి కుటుంబీకులు ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు ను కలువ గా ఖర్చుల నిమిత్తం ఎల్వోసీని ఆదివారం మంజూరు చేయించడం జరిగింది. ఈమేరకు ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు కి బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

# సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను విజయవంతంగా నిర్వహించాలి....

ఖమ్మం, నవంబర్ 10 (వుదయం ప్రతినిధి)::రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను ఖమ్మం జిల్లాలో విజయవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.శనివారం జిల్లా కలెక్టర్ ఖమ్మం నగరంలోని సారధి నగర్ లో ఎన్యూమరెటర్లు, అధికారులతో కలిసి ఇంటింటికి తిరుగుతూ జరుగుతున్న ఇంటింటి సర్వే ప్రక్రియలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ మాట్లాడుతూలి, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను అధికారులు విజయవంతంగా నిర్వహించాలని అన్నారు. సర్వే జరిగే సమయం సంబంధిత ప్రజలకు ముందుగానే తెలిసేలా ప్రచారం చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. సర్వేను సకాలంలో ప్రారంభించాలని, ప్రతి కుటుంబం దగ్గర సంపూర్ణంగా వివరాలను ఎటువంటి పొరపాట్లు లేకుండా సేకరించాలని, ప్రజల నుంచి సేకరించిన వివరాలను ఎప్పటికప్పుడు తప్పులు లేకుండా ఆన్ లైన్ లో నమోదు చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.

# భక్తిశ్రద్ధలతో రామాలయంలో కార్తీక దీపారాధన,దీపదాన పూజలు..



నాగర్ కర్నూల్ నవంబర్ 10(వుదయం ప్రతినిధి) శ్రీ క్రోది నామ సంవత్సరం కార్తీకమాసం పురస్కరించుకొని నాగర్ కర్నూల్ పట్టణంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయంలో భక్తిశ్రద్ధలతో కార్తీక మాస దీపారాధన, ఆకాశ దీపోత్సవం, దీపదాన ప్రత్యేక పూజ కార్యక్రమాలు శాస్త్రోక్తంగా జరుగుతున్నాయి. రామాలయంలో దీపారాధనకు ఒత్తులు నువ్వుల నూనె ప్రమిదలు ఉచితంగా భక్తులకు అందజేస్తున్నారు.మహిళా భక్తులు ప్రధాన అర్చకులకు దీపదానం వేద మంత్రోచరణల మధ్య నిర్వహించారు. ఆకాశ దినోత్సవకార్యక్రమంలో మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రామాలయ ప్రధాన అర్చకులు కందాడై వరదరాజన్ అయ్యంగార్ భక్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఖానాపురం గ్రామంలో ఇంటింటికి కులగణన చేస్తున్న అంగన్వాడీలు

### ఉదయం ఏడు గంటల నుంచి కులగణన సర్వే జాగ్రత్తగా వివరాలు సేకరణ



అనంతగిరి, (వుదయం నవంబర్ 10) అనంతగిరి మండల పరిధిలో ఖానాపురం గ్రామంలో ఇంటింటికి కుల గణన సర్వే సేకరణలో అంగన్వాడీలు ఉదయం 7 గంటల కానించే ఇంటింటికి తిరిగి వివరాలు సేకరిస్తున్నారు వివరాలు సేకరించడంలో కూడా చాలా జాగ్రత్తగా వ్యవహరిస్తున్నారు గ్రామంలో లేని వారి వివరాలు కూడా ఫోన్ చేసి వారిని గ్రామానికి రావలసిందిగా కోరుతున్నారు ఎక్కడెక్కడో బతుకు తెరువు కోసం పట్టణాలకు వెళ్లిన ప్రజలు ఈ కుల గణన సర్వే కోసం పల్లెలకు వస్తున్నారు కొన్ని గ్రామాలలో పట్టణాల నుంచి వచ్చే వారితో సందడిగా గ్రామాలు కనిపిస్తున్నాయి కుల గణన సర్వే చేసే అధికారులు కూడా వినయంగా మాట్లాడుతూ వివరాలు సేకరిస్తున్నారు గ్రామాలలో ప్రతి ఒక్క కుటుంబం కుల గణన సర్వేకు సహకరించాలని అధికారులు ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నారు

## సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేకు సహకరిద్దాం

### మున్సిపల్ చైర్ పర్సన్ మనోరమ వెంకటేష్



అలంపూర్ నవంబర్ 10 (వుదయం ప్రతినిధి) అలంపూర్ మున్సీపాలిటీలో జరుగుచున్న "సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే " చేస్తున్న విధానాన్ని అలంపూర్ పట్టణంలోని వివిధ వార్డులను సందర్శించి మున్సిపల్ చైర్మన్ మనోరమ వెంకటేష్ పరిశీలించారు. ఈ సందర్భముగా సర్వేకు ప్రజలందరు సహకరించాలని అలంపూర్ మున్సిపల్ చైర్ పర్సన్ మనోరమ వెంకటెష్ తెలిపారు. ఈ సర్వే వలన పట్టణంలోని అన్ని కులాల అభ్యున్నతితో పాటు సమాజంలోని వివిధ సామాజిక ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ అవకాశాలను మెరుగుపరచడానికీ అవసరమైన ప్రణాళికల తయారు చేయడం వాటిని అమలు పరచడానికి తోడ్పడుతుంది. కావున మన పట్టణంలోని ప్రజలందరు ఎన్యూమరేటర్లకు సరియైన సమాచారాన్ని ఇచ్చి సహకరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ఇంతియాజ్,సఖీనాబీ, సూపర్ వైజర్ నారాయణ, ఎన్యూమరేటర్లు అన్నపూర్ణ, యాదగిరి, రామకృష్ణ, పుష్పలత, ఈశ్వరయ్య, తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికలకు కార్యకర్తలు సిద్ధంగా ఉండాలి



అలంపూర్ నవంబర్ 10 (వుదయం ప్రతినిధి) అయిజ పట్టణంలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షులు గోపాల కృష్ణ అధ్యక్షతన బిజెపి సంస్థాగత ఎన్నికల నిర్వహణ వర్క్ షాప్, క్రియాశీల సభ్యత్వ నమోదుపై సమీక్ష సమావేశ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెవైఎమ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాజశేఖర్ శర్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి బూత్ లలో నాయకులు, కార్యకర్తలు అందరూ కూడా క్రియాశీలక సభ్యత్వాలు తీసుకోవాలని అందరూ కలిసి కట్టుగా పని చేసి సంస్థాగతంగా పార్టీని బలోపేతం చేయాలని, 6 గ్యారెంటీలో అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని, నమ్మించి మోసం చేసిన కాంగ్రెస్ పై రాష్ట్ర ప్రజలు ఆగ్రహంతో ఉన్నారని తెలిపారు. కాంగ్రెస్, బిఆర్ఎస్ ను నమ్మే పరిస్థితుల్లో యువత, మహిళలు లేరని, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ అధిక స్థానాల్లో గెలుపొందే విధంగా పార్టీ పథకాల గురించి గ్రామాల్లో ప్రజలకు విస్తృతంగా ప్రచారం చేయాలని నాయకులకు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో ఓబీసీ మోర్చ జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటేష్, పట్టణ ఉపాధ్యక్షుడు లక్ష్మణ్ గౌడ్, సోషల్ మీడియా ఇన్చార్జి గిడ్డన్న, బీజేపీ సీనియర్ నాయకులు మహేష్, రాజశేఖర్, భీమన్న, రమేష్, వీరాంజనేయులు, రామకృష్ణ, జనార్దన్, దేశన్న, తదితరులు పాల్గొన్నారు.

## రహదారిపై ట్రాక్టర్ బోల్తా తప్పిన పెను ప్రమాదం



అనంతగిరి, వుదయం (నవంబర్ 10) రహదారిపై ధాన్యం లోడు ట్రాక్టర్ బోల్తా పడిన ఘటన మండల పరిధిలోని చనుపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. రైతుల వివరాల ప్రకారం... జక్కపల్లి గ్రామానికి చెందిన కొత్త లక్ష్మారెడ్డి చన్నుపల్లి నుండి త్రిపురవరానికి ధాన్యం లోడుతో వెళుతుండగా ట్రాక్టర్ అదుపుతప్పి బోల్తా పడినట్టు తెలిపారు. ట్రాక్టర్ డ్రైవర్ కు ఎలాంటి ప్రాణాపాయం జరగలేదని ప్రాణాలతో బయటపడినట్టు అన్నారు. ట్రాక్టర్ పొలంలో బోల్తా పడడంతో ధాన్యం నేలపాలై తీవ్ర నష్టం జరిగిందని రైతు ఆవేదన వ్యక్తం చేశారు.

## మాజీ ఎమ్మెల్యే జ్యోతిదేవి మరణం మహిళా లోకానికి తీరని లోటు...

### టీబీసీ జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు హరి ఆశోక్ కుమార్



కోరుట్ల నవంబర్ 10 (వుదయం ప్రతినిధి) జగిత్యాల జిల్లా మెట్ పల్లి మాజీ ఎమ్మెల్యే కొమిరెడ్డి జ్యోతిదేవి మరణం మహిళా లోకానికి బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ వర్గాలకు తీరనిలోటని టీబీసీ జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు హరి ఆశోక్ కుమార్ అన్నారు ఆదివారం మెట్ పల్లి లో ఆమె భౌతిక కాయానికి పూలమాలలు వేసి హరి ఆశోక్ కుమార్ వారి సంఘ ప్రతినిధులు నివాళులర్పించారు అనంతరం జగిత్యాల టీబీసీ జేఏసీ కార్యాలయంలో జ్యోతిదేవి సంతాప సభ నిర్వహించారు ఈ సందర్భంగా హరి ఆశోక్ కుమార్ మాట్లాడుతూ 33 శాతం మహిళా రిజర్వేషన్ కోసం 1998 లో ఢిల్లీలో ధర్నా నిర్వహించి మహిళలను దేశ వ్యాప్తంగా చైతన్య వంతులను చేశారని ఆమె భర్త కొమిరెడ్డి రాముల తో కలిసి బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ వర్గాల సంక్షేమం సమస్యల పరిష్కారానికి కృషి చేశారని కొనియాడారు 14 నెలలు ఎమ్మెల్యే పదవిలో ఉండి మెట్ పల్లి నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులను నిర్వహించి ప్రజా ఎమ్మెల్యేగా పేరొందారని స్మరించుకున్నారు ఈకార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కొండా లక్ష్మణ్ కార్యదర్శి ములస్తం శివ ప్రసాద్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగం భాస్కర్ వెల్ముల ప్రకాష్ రావు పుప్పాల కిషోర్ కుమార్ పుప్పాల నర్సింగారావు కస్తూరి శ్రీమంజరి గంగం జలజ సింగం పద్మ తదితరులు పాల్గొన్నారు

## ఉత్తనూర్ చౌరస్తా - ఉప్పల్ చౌరస్తా వరకు రోడ్డు విస్తరణ

### *డివైడర్ విత్ సెంట్రల్ లైటింగ్ సిస్టంను ఏర్పాటు చేయాలి*
### *బిజెపి జిల్లా అధ్యక్షులు ఎస్. రామచంద్ర రెడ్డి*



అలంపూర్ నవంబర్ 10 (వుదయం ప్రతినిధి)అయిజ పట్టణ సుందరీకరణలో భాగంగాఉత్తనూర్ చౌరస్తా నుండి ఉప్పల్ చౌరస్తా వరకు రోడ్డు విస్తరణ, సెంట్రల్ లైటింగ్ విత్ డివైడర్ వ్యవస్థను ఏర్పాటు చేయాలని అలాగే ఉత్తనూర్ చౌరస్తాను, అయిజ కర్నూల్ రాయచూర్ మెయిన్ చౌరస్తా, మేడికొండ చౌరస్తా, సిటీ పాడు చౌరస్తా మరియు ఉప్పల్ చౌరస్తాను అభివృద్ధి చేయాలని భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడు రామచంద్రా రెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం కేంద్ర పట్టణ అభివృద్ధి శాఖ పట్టణాల అభివృద్ధి కోసం అనేక నిధులు కేటాయిస్తున్నప్పటికీ మీరు సరైన ప్రతిపాదనలు పంపక అయిజ పట్టణం అభివృద్ధికి నోచుకోవడం లేదు. ఇప్పటికైనా అయిజ పట్టణ పూర్తిస్థాయి పట్టణ ప్రణాళికలు తయారుచేసి ప్రతిపాదనలు పంపించాలని అయిజ పట్టణాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని భారతీయ జనతా పార్టీ జిల్లా పక్షాన డిమాండ్ చేస్తున్నాము. ఈ కార్యక్రమం లో కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేడికొండ భీమ్ సేన్ రావు, అయిజ మండలం బీజేపీ అధ్యక్షులు గోపాల కృష్ణ, ఓబీసీ జిల్లా అధికార ప్రతినిధి ఉప్పల వెంకటేష్, ప్రతీప్ స్వామి, మహేష్, జనార్దన్ తదితరులు పాలుగోన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మను దగ్ధంచేసిన బీఆర్ఎస్వి జిల్లా కోఆర్డినేటర్ కురువ పల్లయ్య



అలంపూర్ నవంబర్ 10 (వుదయం ప్రతినిధి) అలంపూర్ నియోజకవర్గం అయిజ మున్సిపాలిటీ లో తెలంగాణ చౌరస్తా నందు సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పై నిన్న జరిగిన నల్గొండ సభలో మూసి సుందరీకరణకు అడ్డొస్తే ముక్కలు చేస్తా, బుల్డోజర్లతో తొక్కిస్తామని, మూసిలో పారేస్తామంటూ" దుర్భాష వ్యాఖ్యలకు నిరసనగా సీఎం రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మను దగ్ధం చేసినట్లు బీఆర్ఎస్వి జిల్లా కోఆర్డినేటర్ కురువ పల్లయ్య తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూఇంకోసారి కెసిఆర్ పైన దుర్భాషలాడితే నాలుక చీరెస్తాం అని హెచ్చరిస్తున్న అని అన్నారు. ఈ కార్యక్రమం లో బీఆర్ఎస్వి మాజీ అధ్యక్షులు వీరేష్, మండలం అధ్యక్షుడు మత్తాలి, ఉపాధ్యక్షుడు మైబు, రాజు, రంజిత్, రవితేజ, అనిల్, తదితరులు ఉన్నారు.

## వ్యక్తి మృతదేహంతో ఆస్పత్రి ఎదుట నిరసన...

### డాక్టర్ నిర్లక్ష్యంతో మృతి చెందాడని బంధువుల ఆరోపణ...
### మెట్ పల్లి శ్రీగణేశ ఆసుపత్రి లో ఘటన...



మెట్ పల్లి నవంబర్ 10 (వుదయం విలేఖరి) డాక్టర్ నిర్లక్ష్యం వల్లే జలంధర్ అనే వ్యక్తి మృతి చెందాడని ఆరోపిస్తూ బంధువులు ఆసుపత్రి ఎదుట బైఠాయించారు ఈ ఘటన మెట్ పల్లి పట్టణంలో గల శ్రీ గణేశ ఆసుపత్రిలో చోటుచేసుకుంది మృతుడి బంధువులు తెలిపిన వివరాల ప్రకారం జగిత్యాల జిల్లా మేడిపల్లి మండలం కమ్మరి పేట గ్రామానికి చెందిన జువ్వాజీ జలంధర్ (36) అనే వ్యక్తి శనివారం జ్వరంతో మెట్ పల్లి లోని శ్రీ గణేశ ఆసుపత్రి లో అడ్మిట్ అయ్యాడు అయితే సాయంత్రం వరకు అతడి పరిస్థితి విషమించడంతో మెరుగైన చికిత్స కోసం వేరే ఆసుపత్రి కీ తీసుకువెళ్లాలని సిబ్బంది సూచించారు దీంతో బంధువులు మెట్ పల్లి ప్రభుత్వ ఆసుపత్రి కీ తరలించగా జలంధర్ అప్పటికే చనిపోయాడని ఆసుపత్రి వైద్యులు నిర్ధారించారు ఆగ్రహానికి లోనైన బంధువులు మృతదేహన్ని తీస్కొని శనివారం రాత్రి శ్రీ గణేశ ఆసుపత్రి ముందు బైఠాయించారు డాక్టర్ నిర్లక్ష్యంతో మృతి చెందాడని ఆరోపిస్తూ నిరసనకు దిగారు సమాచారం అందుకున్న ఎస్ఐ చిరంజీవి ఆసుపత్రి కి చేరుకొని న్యాయం జరిగేలా చేస్తామని తెలిపినప్పటికి బంధువులు వెనక్కి తగ్గలేదు శనివారం నుండి మృతదేహన్ని ఆసుపత్రి లోనే ఉంచి నిరసన తెలుపుతున్నారు మృతునికి ఇద్దరు కూతుళ్లు ఉండగా న్యాయం జరిగే వరకు మృతదేహన్ని తీసుకెళ్ళేది లేదని ఆసుపత్రి వద్దే పడిగాపులు కశారు నిన్నటి నుండి సమస్య సద్దుమనగక పోవడంతో ఆదివారం గ్రామస్తులు మృతుని బంధువులు రోడ్డు పై బైఠాయించెందుకు రాగా విషయం తెలుసుకున్న మెట్ పల్లి ఎస్సై చిరంజీవి ఘటన స్థలానికి చేరుకున్నారు

## పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం..



కోరుట్ల నవంబర్ 10 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 1998-2001 విద్యా సంవత్సరంలో డిగ్రీ పూర్తి చేసిన పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనాన్ని మండలంలోని వెంకటాపూర్ గ్రామ వెంకటేశ్వర స్వామి దేవాలయ ఆవరణలో ఆదివారం నిర్వహించారు ఈసందర్భంగా ఆనాటి మధుర జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు ఆట పాటలు ఆనందోత్సాహల మధ్య గడిపారు 23 సంవత్సరాల తరువాత ఈ కలయిక ఎంతో ఆనందాన్ని కలిగించిందని పేర్కొన్నారు ఈ వేడుకల్లో ప్రభుత్వ కళాశాలలో డిగ్రీ పూర్తి చేసి తహసీల్దార్ గా విద్యుత్ శాఖలో జేఏవో గా న్యాయవాదిగా ప్రభుత్వ ఉపాధ్యాయులుగా ఆయా రంగాల్లో విధులు నిర్వహిస్తున్న పూర్వ విద్యార్థులు ఒక్క చోట కలిశారు ఈకార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు

## కెసిఆర్ కేటీఆర్ తిట్టడం కాదు అభివృద్ధిపై దృష్టి సారించండి...

### భారత రాష్ట్ర సమితి పార్టీ జగిత్యాల జిల్లా అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు
### జగిత్యాల జిల్లా పరిషత్ మాజీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్



కోరుట్ల నవంబర్ 10 (వుదయం ప్రతినిధి) భారత రాష్ట్ర సమితి పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు భారత రాష్ట్ర సమితి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు లను మూసి ప్రక్షాళన పేరుతో అసభ్య పదజాలంతో దూషించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ల పై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని భారత రాష్ట్ర సమితి పార్టీ ప్రతినిధులతో కలిసి ఆదివారం జగిత్యాల జిల్లా కేంద్రంలోని వన్ టౌన్ పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేసిన జగిత్యాల జిల్లాభారత రాష్ట్ర సమితి పార్టీ అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు జిల్లా పరిషత్ చైర్ పర్సన్ దావ వసంత సురేష్ ఈసందర్భంగా విద్యాసాగర్ రావు మాట్లాడుతూ తెలంగాణ కోసం పోరాడి ప్రాణాలు పణంగా పెట్టి రాష్ట్రాన్ని సాధించిన మా నాయకులు బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ని ఉద్దేశించి ఇటీవల మూసి పాదయాత్ర సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి ఇష్టం వచ్చినట్లు నోటికొచ్చినట్లు మాట్లాడుతూ బుల్డోజార్లతో తొక్కిస్తామని మాట్లాడిన మాటలు ప్రజలందరూ గమనిస్తున్నారని స్వాతంత్రం వచ్చినప్పటి నుండి ఏ ప్రధానమంత్రి ఏ ముఖ్యమంత్రి ఇటువంటి మాటలు మాట్లాడిన వారు లేరని మూసి ప్రక్షాళన ఎవరు వద్దు అంట లేరు అక్కడ నివసించే వారికి న్యాయం చేయాలనీ హైడ్రా పేరుతొ ఇళ్ళు కులగొట్టడం పేద ప్రజలు అప్పు చేసి కొనుకున్న ఇళ్లను కులగొట్టి ఇబ్బందులు పెడుతున్నారని మూసి సుందరికరణ కోసం లక్ష యాభై వేల కోట్ల బడ్జెట్ పెట్టారు అసలు మీ దగ్గర డబ్బులే లేవు ఇంతవరకు రైతు బందుకు దిక్కు లేదు ఎదో విధంగా డైవర్ట్ చేసుకుంటా రాజకీయాలు చేస్తున్నారు దౌర్భాగ్యపు ముఖ్యమంత్రి నీచ రాజకీయాలు చేస్తున్నారని మాజీ సీఎం కేసీఆర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన సీఎం రేవంత్ రెడ్డి పై జగిత్యాల పట్టణ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడం జరిగింది ప్రజాస్వామ్య దేశంలో న్యాయం ఇంకా బ్రతికే ఉందనిపిస్తే సీఎం రేవంత్ రెడ్డి పై వెంటనే పోలీస్ వారు చర్యలు తీసుకోవాలని కోరారు అనంతరం దావ వసంత సురేష్ మాట్లాడుతూ చావు నోట్లో తలపెట్టి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ లేకుంటే పీసీసీ అధ్యక్షునిగా ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి ఆయుండేవారేనా? కెసిఆర్ అంటే రేవంత్ రెడ్డి కి భయం వణుకు ఎందుకన్నారు తెలంగాణ స్వరాష్ట్రం కోసం ఉద్యమ సమయంలో పదవులకు రాజీనామా చేయకుండా అప్పటి పాలకులకు భయపడి పారిపోయిన ప్రస్తుత చీఫ్ మినిస్టర్ రేవంత్ రెడ్డి కి కెసిఆర్ గురించి మాట్లాడే అర్హత లేదన్నారు సిఎం రేవంత్ రెడ్డి మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి లు ప్రజలకు సంక్షేమ పై ఆరు గ్యారెంటీలు అమలు పై మూసి ప్రక్షాళన ఎ విధంగా చేస్తారో తమ భాషలో చెప్పకుండా కెసిఆర్ ని సంస్కారం లేని భాష అసభ్య పదజాలంతో మాట్లాడినట్టు గల్లి రౌడీలు కూడా మాట్లాడారు సాధించుకున్న రాష్ట్రాన్ని పది సంవత్సరాల కాలంలో బంగారు తెలంగాణ గా చేస్తే మీ పాలనలో విధ్వంస రాష్ట్రంగా మారిందన్నారు అబద్ధపు హామీలు అమలు చేయలేక పని చేయటం చేతగాక మీ చేతులారా ప్రజలందరి నోట కెసిఆర్ తెలంగాణకు శ్రీరామ రక్షగా మళ్ళీ కెసిఆర్ రావాలని కోరుకునే విధంగా చేశారన్నారు ముఖ్యమంత్రి స్థాయిలో ఉండి మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ పై ఇష్టానుసారంగా అసభ్య పదజాలం వాడటం పట్ల రేవంత్ రెడ్డి ఒకసారి ఆత్మ విమర్శ చేసుకోవాలన్నారు ఒక ముఖ్యమంత్రి మంత్రి స్థాయిలో ఉన్న మీరే ఈ విధంగా మాట్లాడితే రాష్ట్రంలో ఉన్న ప్రజల పరిస్థితి ఎలా అన్నారు మీ ఆధ్వర్యంలో పని చేస్తున్న కాంగ్రెస్ కార్యకర్తలు కూడా గుండాల లాగా చెలాయిస్తున్నారన్నారు కాంగ్రెస్ పార్టీకి చెందిన పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి స్వయంగా రాష్ట్రంలో శాంతి భద్రతలు కరువైనాయని అన్నారు కెసిఆర్ కేటీఆర్ లు మన రాష్ట్రం హైద్రాబాద్ బ్రాండ్ ఇమేజ్ ను పెంచితే మీరు మన రాష్ట్ర స్థాయిని దిగజరుస్తున్నారనీ విమర్శించారు రికార్డ్స్ లో ఉన్న కెసిఆర్ పై మాట్లాడిన మాటలు పరిగణనలోకి తీసుకొనీ చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా అధ్యక్షునీ ఆధ్వర్యంలో జిల్లా బిఆర్ఎస్ పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నామన్నారు ఈకార్యక్రమంలో జగిత్యాల బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు గట్టు సతీష్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ శీలం ప్రియాంక జగిత్యాల రూరల్ అధ్యక్షులు ఆయిల్నేని ఆనంద్ రావు జగిత్యాల అర్బన్ అధ్యక్షులు తుమ్మ గంగాధర్ సారంగాపూర్ అధ్యక్షులు తెలు రాజు రాయికల్ అధ్యక్షులు బర్కం మల్లేశం రాయికల్ పట్టణ అధ్యక్షులు ఎలిగేటి అనిల్ అర్బన్ యూత్ అధ్యక్షులు సన్నిత్ రావు రూరల్ మండల సమన్వయ కమిటీ నాయకులు గంగారాం మైనారిటీ నాయకులు రిజ్వాన్ నాయకులు నీలి ప్రతాప్ గాజుల శ్రీనివాస్ వీరవేణి సాయి కోటగిరి సుమన్ రెహ్మాన్ నరేష్ తదితరులు పాల్గొన్నారు

## కొండపాక లో ఆదివారం సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే కొనసాగుతున్నట్లు తెలిపిన ఎంఆర్ఓ దిలీప్ నాయక్



కొండపాక ,నవంబర్10(వుదయం ప్రతినిధి): సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ఆదివారం సైతం కొనసాగుతున్నట్లు సిద్దిపేట జిల్లా కొండపాక మండల తహసీల్దార్ దిలీప్ నాయక్ తెలిపారు.మండలపరిధిలోని గ్రామాలకు వచ్చిన ఏమ్యూనరేటర్లు ఇంటింటికి తిరుగుతూ ప్రజలనుండివివరాలుఅడిగిసేకరిస్తున్నారు . దీనిలో భాగంగా వెలికట్ట గ్రామం మధిర ఆరెపల్లి లో సమగ్ర సర్వే కార్యక్రమాన్ని పరిశీలించారు ఎమ్మార్వో దిలీప్ నాయక్. అనంతరం కాంగ్రెస్ నాయకులు,పాక్స్ డైరెక్టర్ బూర్గుల సురేందర్ రావు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ%శీ% ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర కుటుంబఇంటింటిసర్వేలోఏన్యూమారేటర్లకు ప్రజలు ఇంటి వద్ద ఉండి పూర్తి వివరాలు అందించి సహకరించాలని కోరారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రజలందరికి సమాన న్యాయం అందించాలనే మంచి ఆలోచనతో చేపట్టిన ఈ కార్యక్రమంలో ప్రజలందరూ భాగస్వాములవ్వాలని కోరుతూ గ్రామస్థులకు అవగాహనా కల్పించారు సురేందర్ రావు.

# నేటి నుంచి జోనల్ స్థాయి క్రీడా పోటీలు

## క్రీడా పోటీలకు ఏర్పాట్లు పూర్తి

ముధోల్, నవంబర్10 (వుదయం ప్రతినిధి) ముధోల్ నియోజకవర్గ కేంద్రంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాలలో జోనల్ స్థాయి క్రీడా పోటీలను నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసిన్నట్లు జోనల్ స్పోర్ట్స్ కోఆర్డినేటర్, సత్యనారాయణ, ప్రిన్సిపాల్ నరసింహా రెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రెటరీ నిరంజన్ లు తెలిపారు. ఆదివారం ముధోల్ గురుకుల కళాశాల క్రీడా మైదానంలో నిర్వహించే 10వ జోనల్ స్థాయి క్రీడల ఏర్పాట్ల గురించి నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. సోమవారం నుంచి 14వరకు ముధోల్ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాల క్రీడా మైదానంలో 10వ జోనల్ స్థాయి బాలుర విభాగంలో అండర్-14, 17, 19 స్థాయిల్లో వాలీబాల్, ఫుట్‌బాల్, కబడ్డీ, ఖోఖో, చెస్ క్యారం, వాల్ బ్యాట్ మెంటల్, హ్యాండ్ బాల్, టెన్నికైడ్స్, అథ్లెటిక్స్ విభాగాల్లో పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆదిలాబాద్, నిర్మల్, కామారెడ్డి, నిజామాబాద్, జగిత్యాల, జిల్లాల్లోని 12 సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలు, కళాశాలల నుంచి సుమారు 85 మంది విద్యార్థుల చొప్పున మొత్తం 1020 మంది క్రీడాకారులు, 300మంది సిబ్బంది 5 మంది పీడీలు, 18మంది పీఈటీలు పాల్గొంటారని అన్నారు. క్రీడల నిర్వహణకు 17 కమిటీలు ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ఈ క్రీడల ప్రారంభోత్సవానికి ముధోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్ తో పాటు, ఎమ్మెల్సీ, తదితరులు హాజరవుతున్నట్లు వారు తెలిపారు.

# సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే



ముధోల్, నవంబర్ 10 (వుదయం ప్రతినిధి) ముధోల్ మండలంలోని ఆయా ఆయా గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు ఆదివారం ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు. అనారోగ్యంతో బాధపడుతూ ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేసుకున్న 24 మంది లబ్ధిదారులకు చెక్కులు మంజూరు కాగా వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి ముధోల్ మండల అధ్యక్షులు కోరి పోతన్న, నాయకులు తాటివార్ రమేష్, మాజి ఎంపిటిసి దేవోజి భూమేష్, జీవన్, మండల నాయకులు, వివిధ గ్రామాల లబ్ధిదారులు,తదితరులు పాల్గొన్నారు.

# ప్రగతి ప్రణాళికల రూపకల్పనకు కుల సమగ్ర సర్వే ఉపయోగపడుతుంది

## జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



జయశంకర్ భూపాలపల్లి నవంబర్ 10(వుదయం ప్రతినిధి) ప్రగతి ప్రణాళికల రూపకల్పనకు జరుగుతున్న సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ మరియు కుల సమగ్ర సర్వే ఉపయోగపడుతుందని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. ఆదివారం రేగొండ మండలం, తిరుమలగిరి గ్రామంలో కూర్మాచలం వెంకటేశ్వర్లు కుటుంబ సమాచార సేకరణ సర్వే ప్రక్రియను జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తిరుమలగిరి గ్రామంలో మొత్తం 1185 గృహాలున్నాయని, 7 ఎన్యూమరేషన్ బ్లాకులుగా విభజించి 7 మంది సర్వే సిబ్బందిని, 7 మంది సూపర్ వైజర్లు ను నియమించినట్లు తెలిపారు. సర్వేలో ఎన్యూమరేటర్లు సేకరించిన డేటాను ఎంట్రీ చేసేందుకు 65 మంది డేటా ఎంట్రీ సిబ్బందిని నియమించినట్లు తెలిపారు. సర్వే మెటీరియల్ పటిష్ఠ భద్రతకై ట్రంక్ పెట్టెల్లో భద్రపరచాలని ఆదేశించారు. డేటా ఎంట్రీ నమోదు చాలా సీక్రెట్ గా జరగాలని, నమోదు చేసే సమయంలో ఇతరులను అనుమతించొద్దని పర్యవేక్షణకు ప్రత్యేక అధికారులను నియమించాలని సూచించారు. సర్వే టైం బాండ్ ప్రోగ్రామని వేగం పెంచాలని స్పష్టం చేశారు. ఎలాంటి పొరపాటుకు తావులేకుండా కుటుంబం యొక్క సమగ్ర సమాచారాన్ని నమోదు చేయాలని కలెక్టర్ సూచించారు. సర్వే సమగ్రాభివృద్ధికి తొలి మెట్టు అని, దీని ద్వారా అరులైన ప్రజలకు ఏది అవసరమో, ఎలా అమలు చేయాలనే అంశాలపై ప్రణాళికలు రూపకల్పన జరుగుతుందని అన్నారు. ప్రణాళికలు లేకుండా అభివృద్ధి సాధ్యం కాదని ప్రజలు సర్వే సిబ్బందికి కుటుంబ సమగ్ర సమాచారం ఇవ్వాలని సూచించారు. జిల్లాలో కుటుం బాల వారీగా ప్రజల ఆర్థిక స్థితిగతులు తదితర అంశాలన్నింటినీ సమగ్రంగా సేకరించే ఉద్దేశంతోనే ప్రభుత్వం ఎంతో ఆలోచన చేసి ప్రతిష్టాత్మకంగా సర్వే చేపట్టినట్లు తెలిపారు. జిల్లా తద్వారా రాష్ట్ర సమగ్రాభివృద్ధికి ఈ సర్వే ఉపయోగపడుతుందని ఆయన పేర్కొన్నారు. జిల్లాలోని 242 గ్రామపంచాయతీలు, ఒక మున్సిపాలిటీలో ముమ్మరంగా సర్వే జరుగుతున్నట్లు తెలిపారు. కుటుంబాల వారీగా ఇళ్లను గుర్తించి స్టిక్కర్ వేశారని, 8వ తేదీ రానున్న 15 రోజుల పాటు జరుగనున్న సర్వేలో ప్రజల వివరాలు సేకరిస్తామని అన్నారు. సర్వే నిర్వహణ తీరును సూపర్ వైజర్లు, మండల నోడల్ అధికారులు, నియోజకవర్గ ప్రత్యేక అధికారులు, జిల్లా నోడల్ అధికారి పర్యవేక్షణ చేయనున్నట్లు తెలిపారు. ప్రతి ఎన్యుమరేటర్ రోజుకు పది ఇళ్లను సర్వే చేయాలని లక్ష్యాన్ని నిర్దేశించినట్లు తెలిపారు. సర్వే కొరకు 150 కుటుంబాలను ఒక ఎన్యుమరేషన్ బ్లాకుగా కేటాయించామని తెలిపారు. సర్వేకు ముందు రోజు ఆయా గ్రామాలు, వార్డులలో ప్రజలకు సమాచారం చేరవేస్తున్నామని అన్నారు. ఎన్యుమరేటరుకు క్షేత్రస్థాయిలో ఇబ్బందులు తలెత్తకుండా సర్వే కిట్లు అందించామని బుక్ లెట్ లో ఇచ్చిన కోడ్స్ నమోదులో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా పకడ్బందీగా వ్రాయాలని సూచించారు. రోజువారీగా జరిగిన సర్వే వివరాలను ఎంపీడీఓ కార్యాలయంలో ఆన్లైన్ చేయనున్నట్లు ఆయన స్పష్టం చేశారు. ఇందుకోసం ప్రతి మండలానికి అవసరమైన డేటా ఎంట్రీ ఆపరేటర్లను నియమించామని తెలిపారు. ప్రజలు ఇచ్చిన వివరాలను ఇతరులెవరికీ ఇవ్వమని, ఆధారాలు చూపించాలని, ఎన్యుమరేటర్లు ప్రజలు పట్ల భాధ్యతగా వ్యవహరిస్తారని ప్రజలు స్వచ్ఛందంగా తమ సమాచారమందించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మండల నోడల్ అధికారి శ్రీనివాసరావు, తహసిల్దారు శ్వేత, ఎంపీడీవో వెంకటేశ్వరరావు, సూపర్ వైజర్ రజాక్, ఎన్యూమరేటర్ శ్యాం ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# వాటర్ ట్యూబులకు నిప్పంటించిన గుర్తుతెలియని వ్యక్తులు



జయశంకర్ భూపాలపల్లి నవంబర్ 10(వుదయం ప్రతినిధి)

తమ మిర్చి చేనులో వాటర్ ట్యూబులకు గుర్తుతెలియని వ్యక్తులు నిప్పంటించారని బాధిత రైతు ఆదివారం ఆవేదన వ్యక్తం చేశారు మహదేవపూర్ మండలం ఎలికేశ్వరం గ్రామానికి చెందిన రాళ్ల బండి అశోక్ అనే రైతు ఎల్కేశ్వర్ శివారులో గత సంవత్సరం అప్పుచేసి మిర్చి పంట వేయగా పంట దిగుబడి రాక నష్టం వాటిల్లిందని ఈ సంవత్సరం మహాదేపూర్ మండలంలో వేరే పని చేయడానికి ఉపాధి అవకాశాలు లేక రెండెకరాల మిర్చి సాగు చేస్తున్నానని చేనులో తడుపు కోసం అమర్చిన వాటర్ ట్యూబులను గుర్తుతెలియని వ్యక్తులు నిప్పంటించారని ఆవేదన వ్యక్తం చేశారు

# సోమవారం నిర్వహించే ప్రజావాణి రద్దు : జిల్లా కలెక్టర్

జగిత్యాల జిల్లా ప్రతినిధి నవంబర్ 10( వుదయం ):జిల్లాలో నిర్వహిస్తున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే సందర్భంగా అధికారులు అందరూ నిమగ్న మైనందున, ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణిని రద్దు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ నేడు ఒక ప్రకటనలో తెలిపారు. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో ప్రజలు సిబ్బందికి సహకరించి సమగ్ర సమాచారం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. సోమవారం నిర్వహించే ప్రజావాణి రద్దు చేసినట్లు, ప్రజలు దీనిని గమనించి కలెక్టరేట్ కార్యాలయానికి ఎవరూ రావద్దని కలెక్టర్ అట్టి ప్రకటన లో వెల్లడించారు.

# రైతు సంక్షేమమే ప్రజా ప్రభుత్వ ధ్యేయం

## ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



జయశంకర్ భూపాలపల్లి నవంబర్ 10(వుదయం ప్రతినిధి) రైతు సంక్షేమమే ప్రజా ప్రభుత్వ ధ్యేయమని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. ఆదివారం శాయంపేట మండల పరిధిలోని నేరేడుపల్లి, హుస్సేన్ పల్లి, శాయంపేట, మాందారిపేట, పెద్దకోడెపాక గ్రామాలల్లో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ముఖ్య అతిథిగా హాజరై, ప్రారంభించారు. అనంతరం ఆయా గ్రామాలల్లో ఎమ్మెల్యే మాట్లాడుతు రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని, రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన వరి ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలల్లో విక్రయించాలని రైతులకు సూచించారు.

రాష్ట్ర ప్రభుత్వం గ్రేడ్ ఏ రకం క్వింటాల్ వరి ధాన్యానికి రూ. 2320 ఇస్తుందని, అదేవిధంగా, సాధారణ రకానికి రూ. 2300 ఇస్తున్నట్లు తెలిపారు. అంతేకాకుండా, క్వింటా సన్న ధాన్యానికి అదనంగా మరో రు 50ఇస్తున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అధికారులు రైతులు ఉన్నారు.

# నేడు రైతులు పత్తిని మిల్లులకు తీసుకురావొద్దు

జయశంకర్ భూపాలపల్లి నవంబర్ 10(వుదయం ప్రతినిధి) నేడు రైతులు పత్తిని మిల్లులకు తీసుకురావొద్దు అని భూపాలపల్లి జిల్లా మార్కెటింగ్ అధికారి కనకశేఖర్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు 11.11.2024 సోమవారం కాటన్ మిల్లర్ల సమస్యలపై రాష్ట్రవ్యాప్తంగా రాష్ట్ర కాటన్ మిల్లర్స్ అసోసియేషన్ పిలుపు మేరకు పత్తి దిగుమతులు చేయమని జిన్నింగ్ ఇండస్ట్రీస్ యజమానులు తెలిపినందున ఈ విషయాన్ని రైతురులు గమనించి పత్తిని మిల్లులకు తీసుకురావొద్దని తెలిపారు.

# సిపిఎం ఏరియా ప్రథమ మహాసభను జయప్రదం చేయండి

## సిపిఎం చెన్నారావుపేట మండల కార్యదర్శి నమిండ్ల స్వామి.



చెన్నరావుపెట ,నవంబర్10(వుదయం ప్రతినిధి): చెన్నారావుపేట మండల కేంద్రంలో నవంబర్ 17న జరుగు చెన్నారావుపేట, నెక్కొండ,పర్వతగిరి మండలాల ఏరియా ప్రథమ మహాసభను జయప్రదం చేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) సిపిఎం మండల కార్యదర్శి నమిండ్ల స్వామి పార్టీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండల కేంద్రంలో జరిగే ఏరియా మహాసభ కు సంబంధించిన కరపత్రాలను పార్టీ నాయకులతో ఆవిష్కరించారు ఈ సందర్భంగా మండల కార్యదర్శి నమిండ్ల స్వామి మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా రానున్న రోజులలో ప్రజా ఉద్యమాలు చేయడం కోసం పార్టీ కార్యకర్తల్లో నూతన ఉత్తేజాన్ని నింపడం కోసం ఈ మహాసభ జరుపుతున్నామని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు, ప్రజా సమస్యల పరిష్కారానికి రాను రోజుల్లో మరిన్ని ఆందోళన,పోరాటం చేస్తామని, ప్రజా పోరాటాలతోటే ప్రభుత్వాలకు బుద్ధి చెబుతామని వారు అన్నారు,ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు బిల్ల భూపాల్ రెడ్డి,మొగులూరు శారద,పరికి మధుకర్, ఏనుగుతల నరేష్,జన్ను రమేష్, చీనూరి యాకన్న తదితరులు పాల్గొన్నారు.

# పారదర్శకంగా సర్వే చేపట్టాలి.. ఎంఈఓ. మల్లేశం



బెల్లంపల్లి, నవంబరు10 (వుదయం ప్రతినిధి) ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర సర్వేను అధికారులు, సిబ్బంది ప్రతీ ఇంటికి వెళ్లి పక్కాగా వివరాలు సేకరించాలని తాండూర్ మండల ఎం ఈ ఓ మల్లేశం అన్నారు. ఆదివారం మండలంలోని కిష్టంపేట, తంగళ్లపల్లి గ్రామాల్లో పర్యటించిన ఆయన సర్వే జరుగుతున్న తీరును పరిశీలించారు. సర్వే చేయడంలో సిబ్బంది నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. మండలంలో మూడో రోజు సర్వే విజయవంతంగా సాగుతుంది. కార్యక్రమంలో ఎన్యుమారేటర్లు మాసాడి శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.


# నర్సంపేటలో విశ్వ శాంతి కై శ్రీ లక్ష్మీనారసింహా స్వామి వారి కళ్యాణం, కరపత్ర ఆవిష్కరణ.



నర్సంపేట వుదయం ప్రతినిధి నవంబర్ 10. నర్సంపేట పట్టణంలోని ద్వారక పేట లో ని శ్రీ వేణుగోపాల స్వామి ఆలయంలో శ్రీశ్రీశ్రీ పరమహంస పరివ్రజకాచార్య త్రిదండి శ్రీమన్నారాయణ చిన జీయర్ స్వామి వారి మంగళ శాషనములతో కార్తీక మాసం పురస్కరించుకొని శుద్ధ ఏకాదశి తేదీ. 12.11.2024 మంగళవారం రోజున సాయంత్రం 6 గంటలకు డఫోడిల్ స్కూల్ నర్సంపేట వేదికగా విశ్వ జగత్తు, ప్రకృతి, జలచరాలు, ప్రానులు మంచిగా ఉండాలని, ఉపద్రవాలు పోవాలని శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి కల్యాణోత్సవం సాయంత్రం 6 గంటలకు నిర్వహించ బడుతుంధని తెలిపారు. ఈ సందర్బంగా కరపత్ర ఆవిష్కరణ కొమ్మాల ఆలయ ప్రధాన అర్చకులు రామాచార్య భక్తులచే ప్రారంభిచారు. వారు మాట్లాడుతూ తోలుత వికాస తరంగణి నర్సంపేట శాఖ వారి ఆధ్వర్యంలో సాయంత్రం 5 గంటలకు శ్రీ నారసింహ శతనామావలి, శ్రీలక్ష్మి అష్టోత్తరపూజలు శ్రీ విష్ణు సహస్ర నామ కార్యక్రమం, అనంతరం శ్రీ లక్ష్మీనరసింహాస్వామి వారి కల్యాణోత్సవం నిర్వహించ బడుతుందని ఈ కళ్యాణములో పాల్గొనే భక్తులు 250 రుసుము చెల్లించి మిమి గోత్ర నామాలు వ్రాయించుకోవాలని కావున మన నర్సంపేట పుర ప్రజలు దూర ప్రాంత ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమం విజయవంతం చెయ్యాలని వికాస తరంగిని బాధ్యులు కృష్ణారావు రంగనాథ స్వామి తెలిపారు. అనంతరం స్వామి వారి కళ్యాణ ములో కూర్చున్న దంపతులకు స్వామి వారి శేష వస్రాలు, తలంబ్రాలు తీర్థ ప్రసాదాలు అందజేస్తామన్నారు. ఈ వేడుకలకు వివాహార్దులు, గ్రహ దోషం ఉన్నవారు, విధ్యా ఉద్యోగం, సమస్యలు ఆటంకాలు ఉన్నవారు, చిన్నారులు ఇట్టి ఆధ్యాత్మిక కార్యక్రమం లో పాల్గొని మీ కోరికలు భక్తి శ్రద్దలతో పాల్గొని నేరవేర్చకోవాలని చెప్పారు. ఈ.కార్యక్రమం లో విటి బాధ్యులు, మహిళలు, ఆలయ అర్చకులు వెంకటాచార్య, శ్రీధరాచార్య తదితరులు పాల్గొన్నారు.

# పీజీ సీట్లు పొందిన విద్యార్థులు 12 లోగా కళాశాలలో చేరాలి

## - ప్రిన్సిపల్ డాక్టర్ కాంపల్లి శంకర్, పీజీ సెంటర్ ఇన్చార్జి మేడ తిరుపతి



బెల్లంపల్లి, నవంబరు10 (వుదయం ప్రతినిధి) బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈ విద్యా సంవత్సరం నుంచి ప్రారంభమయ్యే కాకతీయ యూనివర్సిటీ పీజీ రెగ్యులర్ కోర్సుల కోసం మూడవ విడతలో సీట్లు పొందిన విద్యార్థులు ఆన్లైన్లో 800 రూపాయల అక్నాలెడ్జ్మెంట్ పేమెంట్ ఫీజు చెల్లించి ఈ నెల 12వ తేదీలోగా కళాశాలలో రిపోర్టు చేయాలని ప్రిన్సిపాల్ డాక్టర్ కాంపల్లి శంకర్, పీజీ సెంటర్ ఇన్చార్జి మేడ తిరుపతి తెలిపారు. ఇక్కడ ఎంఏ పొలిటికల్ సైన్స్ తో పాటు ఎంఏ ఇంగ్లీష్, ఎం.కామ్ కోర్సుల్లో మూడవ విడతలో విద్యార్థులకు సీట్లు కేటాయించినట్లు పేర్కొన్నారు. వీరు ఈనెల 12వ తేదీలోగా తమ యొక్క సీపీగెట్ ర్యాంకు కార్డులు, సీట్ అలాట్మెంట్ లెటర్, అక్నాలెడ్జ్మెంట్ పేమెంట్ ఫీజు రిసిప్ట్ మరియు ఒరిజినల్ టి సి ఇతర ధ్రువీకరణ పత్రాలతో హాజరుకావాలని సూచించారు. వివరాలకు ఈ ఫోన్ నెంబర్లో 9959269975 సంప్రదించాలని ప్రిన్సిపాల్ డాక్టర్ కాంపల్లి శంకర్ కోరారు.

# జాగృతి పాఠశాలలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం




చెన్నరావుపెట ,నవంబర్10(వుదయం ప్రతినిధి): చెన్నారావుపేట: మండల కేంద్రంలోని జాగృతి విద్యానికేతన్ పాఠశాలలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆదివారం 2003-04వ విద్యా సంవత్సరంలో పదవ తరగతి పూర్తి చేసుకున్న పూర్వ విద్యార్థులు పాఠశాల ఆవరణలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా తాము చదువుకున్న రోజుల్లో తమ చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకొని ఆనందంగా గడిపారు. అనంతరం దివంగత ఉపాధ్యాయులు తాళ్ల పెల్లి కృష్ణ విజేందర్ గౌడ్ బాల కృష్ణ ఫర్ మిత్రుడు వీరేందర్ లకు 2 నిమిషాలు మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు.. అనంతరం ఆనాడు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ఈగ సత్యనారాయణ, ఉపాధ్యాయులు విజయ్ కుమార్, హరి ప్రసాద్, సత్య కుమార్, వెంకటేశ్వర్లు, రమేష్, బిక్షపతి, సాంబయ్య, సంతోష్, నరసయ్య, సాంబయ్య, శౌరి అసంతీన, సంగీత, విజయ, మంజుల, పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# సునందా వర్ధంతి సందర్భంగా అన్నదానం



బెల్లంపల్లి, నవంబర్10 (వుదయం ప్రతినిధి) బెల్లంపల్లి నియోజకవర్గం బీజేపీ పార్టీ అసెంబ్లీ కన్వీనర్ రాచర్ల సంతోష్ సతీమణి కీర్తిశేషులు సునందా వర్ధంతి సందర్భంగా ఆదివారం బెల్లంపల్లి పట్టణంలో కాంట చౌరస్తా వద్ద అమ్మఒడి సంస్థ సహకారంతొ అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి పట్టి వెంకట క్రిష్ణ, బెల్లంపల్లి పట్టణ అధ్యక్షురాలు దార కళ్యాణి, సీనియర్ నాయకులు శ్రీనివాస్, యువ నాయకుడు ప్రీతం, కళావతి తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కరించాలని మేయర్ కు వినతి...



కుత్బుల్లాపూర్, నవంబర్ 10,(వుదయం ప్రతినిధి ),నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసిన ప్రగతి నగర్ డాక్టర్స్ కాలనీ వెన్న హోమ్స్ అసోసియేషన్ సభ్యులు వారి ప్రాంతంలో నెలకొన్న పలు సమస్యలు, అదే విధంగా కావల్సిన మౌలిక సదుపాయాల ఏర్పాటుకు కృషి చేయగలరని వినతి పత్రం అందజేశారు. అందుకు మేయర్ సానుకూలంగా స్పందిస్తూ తగిన పరిష్కారాలకు కృషి చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో 4వ డివిజన్ నాయకులు సురేంద్ర కుమార్ యాదవ్, అసోసియేషన్ సభ్యులు శివ కుమార్ యాదవ్, నెహ్రూ, రవి వర్మ, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

### సమగ్ర సర్వే భాగంగా ఊరుకొండ పేట గ్రామాన్ని సందర్శించి పరిశీలించిన ఎంపీడీవో



ఊర్కొండ ,నవంబర్10(వుదయం ప్రతినిధి): , ఈరోజు ఇంటింటి సర్వేలో భాగంగా రేవల్లి, తిమ్మన్నపల్లి, ఊర్కొండ, ఊర్కొండపేట గ్రామాలను సందర్శించి, ఎన్యుమరేటర్లు చేపడుతున్న సర్వేను పరిశీలించడం, ప్రశ్నలకు అనుగుణంగా కోడ్స్ నమోదు చేయుటకు ఎన్యూమరేటర్లకు సూచనలు చేయడం జరిగింది. అలాగే 6 గురు సూపర్ వైజర్లు వారికి కేటాయించిన బ్లాక్ లకు వెళ్లి సర్వే సరళిని పర్యవేక్షించడం జరిగింది. తాసిల్దార్ రామకోటి. డిప్యూటీ తాసిల్దార్ శ్రీనివాసులు. ఎంపీడీఓ ఊర్కొండ.

### సిద్దిపేట జిల్లా కుకునూరుపల్లి మండలం రామచంద్రపూర్ వద్ద రోడ్డు ప్రమాద బాధితుల పట్ల మంత్రి పొన్నం ప్రభాకర్ దాతృత్వం



కుకునూర్ పల్లి ,నవంబర్10(వుదయం ప్రతినిధి): డిసిఎం ఆటో డీకొని ముగ్గురికి తీవ్ర గాయాలు అయిన సంఘటన సిద్దిపేట జిల్లా కుకునూర్ పల్లి మండలం రామచంద్రాపురం స్టేజి దగ్గర రాజీవ్ రహదారి పై చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం సిద్దిపేట పట్టణానికి చెందిన మురికి పెద్దమ్మ, కనకవ్వ, స్వప్న లు హైద్రాబాద్ నుండి పూలు తీసుకొని వస్తున్నారు. మార్గ మధ్యలో సిద్దిపేట జిల్లా కుకునూర్ పల్లి మండలం రామచంద్రాపురం స్టేజ్ వద్ద ముందు వెళ్తున్న డిసిఎం వ్యాన్ డీ కొట్టగా ముగ్గురికి తీవ్రగాయలు అయ్యాయి.

అటుగా మంత్రి పొన్నం ప్రభాకర్ వెంటనే ప్రమాదాన్ని గ్రహించి క్షత్తగాత్రులను పరిశీలించి దైర్యంగా ఉండాలని చెప్పి అంబులెన్స్ లో గజ్వేల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వైద్యులతో ఫోన్లో ప్రమాద బాధితులకు మంచి వైద్యం అందించాలని ఆదేశించారు.

## సందడిగా సదర్ ఉత్సవాలు



గుమ్మడిదల మండలం ,నవంబర్10(వుదయం ప్రతినిధి): గుమ్మడిదల్లో యాదవుల ఐక్యతకు సదర్ ఉత్సవాలు ప్రతీకగా నిలుస్తాయని బీఆర్ఎస్ నాయకులు, సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్ చిమ్ముల గోవర్ధన్ రెడ్డి అన్నారు. శుక్రవారం రాత్రి గుమ్మడిదల మండల కేంద్రంలో యాదవ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సదర్ ఉత్సవాల్లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులతో కలిసి శ్రీకృష్ణుడి చిత్రపటం ముందు జ్యోతి ప్రజ్వలన చేశారు.

అనంతరం ఆయన మాట్లాడుతూ... యాదవుల ఐక్యతకు సదర్ ఉత్సవాలు నిదర్శనంగా నిలుస్తాయన్నారు. ప్రతి ఏటా సదర్ ఉత్సవాలు ఘనంగా నిర్వహించడం అభినందనీయమన్నారు. గ్రామంలో ఊరేగింపుగా నిర్వహించిన దున్నపోతుల విన్యాసాలను వీక్షించారు. ఉత్సవాలతో గ్రామంలో సందడి నెలకొంది. దున్నపోతుల విన్యాసాలు ప్రజలను ఎంతగానో ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో యాదవ సంఘం సభ్యులు నిర్వాహకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం




నల్లగొండ నవంబర్ 10(వుదయం ప్రతినిధి): నల్లగొండ జిల్లా చిట్యాల మండలం ఉరుమడ్ల గ్రామంలోని జెడ్పీ హైస్కూల్ లో 2005 - 06 సం.లో పదవ తరగతి చదువుకున్న విద్యార్థులు ఆదివారం రోజు జనంపల్లిలోని రిసార్ట్ లో ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా తమకు పాఠాలు నేర్పిన ఆనాటి ఉపాధ్యాయులకి పూర్వ విద్యార్థులుపుష్ప గుచ్చాలు అందజేసి సాధరంగా ఆహ్వానించారు. స్నేహితులరూ ఆనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. మిత్రులందరూ దాదాపు 20 సం.లు కావస్తున్న సందర్భంగా కలుసుకోవడంతో భావోద్వేగా క్షణాల మధ్య ఆనందంగా గడిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఉపాధ్యాయులను విద్యార్థులు శాలువాలు, మెమంటోలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రవీందర్, అంజయ్య, నర్సిరెడ్డి, కస్తూరి, శ్రీనివాస్, విద్యార్థులు సాగర్ల లింగస్వామి, కంబంపాటి సతీష్, అంతటి నాగరాజు, వెంకటేష్, విష్ణు, వరలక్ష్మి, స్వప్న, మహేష్, నరేందర్, శ్రీనివాస్, మహేందర్, మల్లేష్, లింగస్వామి నాగరాజు, నరేష్, రామస్వామి, శంకర్, మధు, జ్యోతి, రఘానీ, వరమ్మ, శోభ, స్వాతి, రోజా, రాధా, సౌజన్య, అలివేలు, రుక్మిణి, స్వప్న, సరిత, మాధవిలత, సత్యనారాయణ, రమేష్, భాస్కర్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ నాయకుడిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే



(వుదయంప్రతినిది) కామారెడ్డి జిల్లా నిజాంసాగర్ కు చెందిన మాజీ సర్పంచ్, బీఆర్ఎస్ నాయకుడు బేగరి రాజు నాలుగు రోజుల కిందట రోడ్డు ప్రమాదంలో గాయపడ్డాడు. విషయం తెలుసుకున్న జుక్కల్ మాజీ ఎమ్మెల్యే హన్మంత్ సింధే ఆదివారం ఆయనను పరామర్శించారు. లింగాగౌడ్ సైతం తీవ్ర గాయాలై చికిత్స పొందుతుండటంతో ఆయన గురించి ఆరా తీశారు. నాయకులు దుర్గారెడ్డి, అచ్చంపేట విండో ఛైర్మన్ నరసింహారెడ్డి, గైని విఠల్, రమేష్ గౌడ్, యాటకారి నారాయణ, రమేష్, విజయ్, శ్రీకాంత్ రెడ్డి, దేవేందర్ రెడ్డి ఉన్నారు...

## ఉమార్కేడ్ బహిరంగ సభలో పాల్గొన మాజి ఎంపీ బిబి పటేల్...



(వుదయంప్రతినిది) కామారెడ్డి మహారాష్ట్ర ఎన్నికల ప్రచారంలో భాగంగా ఈరోజు ఉమరే?డ్ నియోజకవర్గంలో నిర్వహించిన బహిరంగ సభలో కేంద్ర మంత్రి వర్యులు శ్రీ నితిన్ గడ్కారీ గారితో కలిసి పాల్గొన్న ఉమరే?డ్ నియోజకవర్గ ప్రభారి, జహీరాబాద్ మాజీ పార్లమెంట్ సభ్యులు శ్రీ బీబీ పాటిల్ పాల్గొన్నారు..

## గ్రామీణ వైద్యులకు ఇందిరమ్మ ప్రభుత్వం అండగా ఉంటుంది..!

- గ్రామీణ వైద్యుల గుర్తింపు కొరకు కృషి చేస్తా . గ్రామాలలో ఆర్.ఎమ్.పి సేవలు మరువలేనివి వైరా శాసన సభ్యులు మాలోత్ రాందాస్ నాయక్

ఖమ్మం నవంబరు 10 (వుదయం ప్రతినిధి):: గ్రామాలలో నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి వైద్య సేవలు అందిస్తున్న గ్రామీణ వైద్యులకు ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి సారధ్యంలోని ఇందిరమ్మ ప్రభుత్వం అండగా ఉంటుందని వైరా శాసన సభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ అన్నారు. ఆదివారం కొణిజర్ల మండలం కేంద్రంలోని శ్రీరామ పంక్షన్ హాలులో గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం సమావేశం జిల్లా అధ్యక్షులు పిట్టల నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగింది.

ఈ సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామీణ వైద్యుల గుర్తింపు కొరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహాతో మాట్లాడి కృషి చేస్తానన్నారు. గ్రామాలలో రాత్రినక పగలనక సేవలుందిస్తున్న గ్రామీణ వైద్యుల సేవలు మరువలేనివి అని కొనియాడారు. పేద ప్రజలకు సేవా భావంతో ప్రాథమిక వైద్య సేవలు అందించి ప్రజల మన్ననలు పొందాలన్నారు. ఆర్ఎంపీలు ప్రాథమిక వైద్యం చేయాలని సూచించారు. టిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో నిర్వీర్యమైన కార్పోరేషన్లు.... కేసిఆర్ సారధ్యంలోని టిఆర్ఎస్ ప్రభుత్వం హాయంలో వివిధ కుల సంఘాలకు ఏర్పాటు చేసిన కార్పోరేషన్ల కు నిధులు నిర్వీర్యం చేశారని ఎమ్మెల్యే ఆరోపించారు. 7 లక్షల కొట్లు అప్పులు చేసి పోగా ప్రస్తుతం ఆ అప్పులకు వడ్డీలకు చెల్లించలేక ఇబ్బందులు పడుతుందన్నారు. ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమం కోసం కట్టుబడి పని చేస్తుంటే ప్రతిపక్ష నేతలు సభ్యత లేకుండా ఆరోపణలు చేయటం మంచిది కాదన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం అధ్యక్ష, కార్యధర్ములు, పిట్టల నాగేశ్వరరావు, అనంతారపు వెంకటాచారి, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు సూరంపల్లి రామారావు, నెల్లూరి రమేష్, కొణతం ఉమాశంకర్, కొణిజర్ల మండల అధ్యక్ష, కార్యదర్శులు సున్నం రామారావు, జి. దేవరాజ్, నాగేందర్, తుడుం సురేష్, సతీష్, సైదులు, కె.బ్రహ్మం, సత్యనారయణ, టి. నాగేశ్వరరావు, శ్రీనివాసరావు, జిల్లా నాయకులు నెమెలికొండ మణికుమార్, నారపోగు సుదర్శన్, గరడేపల్లి వెంకటరామయ్య, దాసరి శ్రీను, ప్రముఖ వైద్యులు శీలం పాపారావు, రాము గౌడ్, న్యాయవాది మేకల సుగుణరావు తదితరులు పాల్గొన్నారు.

## హామీలను వెంటనే అమలు చేయాలి.

### సి.పి.ఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు

### ఉత్సాహపూరితంగా సిపిఎం వన్ టౌన్ మహాసభలు

ఖమ్మం నవంబర్ 10 (వుదయం ప్రతినిధి):ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి అని సిపిఎం జిల్లా కార్యదర్శి ఉన్న నాగేశ్వరరావు అన్నారు. ఆదివారం నాడు జరిగిన సిపిఎం పార్టీ వన్ టౌన్ మహాసభల ప్రారంభ సూచికంగా అరుణ పతాకాన్ని పార్టీ సీనియర్ నాయకులు కామ్రేడ్ వ%శీ%జాకు లక్ష్మీనారాయణ ఆవిష్కరించారు. జాతీయ కార్యదర్శి చిత్రపటానికి నున్న నాగేశ్వరరావు పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం షేక్ బేగం, చిన్న శ్రీనివాస్, కురపాటి శ్రీను అధ్యక్షతన జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అధికారంలో ఉన్న ప్రభుత్వం పది నెలలు గడుస్తున్న రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాల్సిన ఆరు గ్యారెంటీలు అమల్లో పేదలకు గృహ నిర్మాణ పథకం వితంతువులు, వృద్ధులు వికలాంగులు పెన్షన్లు పెంపుదల ఊసే లేదన్నారు డబల్ బెడ్ రూమ్ దళిత బంధు ఇతర సంక్షేమ పథకాలు అమలు వైఫల్యం వల్లే కేసీఆర్ ప్రభుత్వం ను. ఎన్నికల్లో ఓడించారని కాంగ్రెస్ ప్రభుత్వం కూడా పేదలకు ప్రాధాన్య తేవడం లేదని అన్నారు. క్షేత్రస్థాయిలో ప్రజా సమస్యలను గుర్తించి ప్రజలను కదిలించి పోరాటాలకు సిద్ధం కావాలని అన్నారు. అనంతరం సిపిఎం వన్ టౌన్ కార్యదర్శి ఏం ఏ జబ్బర్ నివేదికను ప్రవేశపెట్టారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు యర్రా శ్రీకాంత్, మున్సిపల్ మాజీ చైర్పర్సన్ అఫ్రోజ్ సమిన, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కళ్యాణ%శీ% వెంకటేశ్వర రావు, వై విక్రం, జిల్లా కమిటీ సభ్యులు ఏం ఏ జబ్బార్, ఎస్ నవీన్ రెడ్డి, తిరుపతి రావు, యర్రా శ్రీనివాస్, మీరా సాహెబ్, విష్ణు వర్ధన్, బషిరుద్దీన్, ఉపేందర్, నాయకులు మోటమర్రి జగన్మోహన్రావు, ఏఎస్ కుమార్, యాదగిరి, గట్టగిరి, నాగరాజు, కిరణ్ తదితరులు పాల్గొన్నా ఈ కార్యక్రమంలో సిపిఎం వన్ టౌన్ కార్యదర్శిగా షేక్, నాగుల మీరా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. 22 మందితో నూతన మండల కమిటీని నియమించడం జరిగింది.

## చెత్త బండి క్రమం తప్పకుండా వస్తుందా ....

ఖమ్మం, నవంబర్ 10 (వుదయం ప్రతినిధి):ఇంటికి చెత్త బండి సక్రమంగా వస్తుందా, చెత్త సేకరణ సజావుగా జరుగుతుందా, ఇంటి నుంచి తడి, పొడి చెత్త విడివిడిగా ఇస్తున్నారా అంటూ జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ జూబ్లీపుర, సారథినగర్ ప్రాంతంలో తిరిగి స్థానికులను అడిగారు.

శనివారం ఉదయం ఖమ్మం నగరంలోని జూబ్లీపుర, సారధినగర్ ప్రాంతాలలో చెత్త సేకరణ పనులను జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. రోజువారి పనులలో నిమగ్నమైన మున్సిపల్ కార్మికులతో కలెక్టర్ ముచ్చటించారు. పారిశుధ్య సిబ్బంది పూర్తి స్థాయిలో విధులకు హాజరవుతున్నారా, ఎంతమంది సిబ్బంది గైర్హాజరయ్యారు వంటి వివరాలను కలెక్టర్ ఆరా తీశారు. మురికి కాల్వలు శుభ్రం చేస్తున్నారా, అవసరమైన జాగ్రత్తలు పాటిస్తున్నారా వంటి వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ మాట్లాడుతూలి, పారిశుధ్య సిబ్బందికి అవసరమైన పరికరాలు అందిస్తామని, పారిశుధ్య కార్మికుల హెల్త్ ప్రొఫైల్ రూపకల్పనకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. నగర కార్పొరేషన్ లో పారిశుధ్య కార్మికుల నుంచి, పై స్థాయి వరకు ప్రతి ఒక్కరు ప్రణాళిక ప్రకారం పని చేస్తేనే నగర పారిశుధ్య నిర్వహణ మెరుగవుతుందని అన్నారు.

## మానవత్వం చాటుకున్న మద్నూర్ ఎస్సై విజయ్ కొం



కామారెడ్డి జిల్లా జుక్కల్ ,నవంబర్10(వుదయం ప్రతినిధి): నియోజకవర్గం మద్నూర్ ఎస్సై విజయ్ కొండ రోడ్డు ప్రమాదంలో గాయపడిన వారికి సాయం చేసి మానవత్వం చాటుకున్నారు. విధి నిర్వహణలో భాగంగా ఆదివారం మద్నూర్ బై పాస్ రోడ్డు వైపు వెళుండగా ప్రమాదాన్ని గమనించి వాహనాన్ని ఆపారు. గాయపడిన వారికి పోలీసు వాహనంలో ఎక్కించుకొని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. గాయాలతో ఉన్న వారిని గుర్తించి పోలీస్ వాహనంలో ఆసుపత్రికి తరలించిన ఎస్ఐ విజయ్ కొండని స్థానికులు అభినందించారు...

## వరిగోలు కేంద్రాన్ని ప్రారంభించిన నర్సాపూర్ ఎమ్మెల్యే



నర్సాపూర్ ,నవంబర్10(వుదయం ప్రతినిధి): ఊమెదక్ జిల్లా నర్సాపూర్ నియోజకవర్గం కౌడిపల్లి మండలం కుకుట్లపల్లి గ్రామంలోని కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే సునితాలక్ష్మారెడ్డి ప్రారంబించారు . ఈ కార్యక్రయంలో మాజీ జెడ్పీటీసీ కవితఅమర్ సింగ్ ,మండలపార్టీ అధ్యక్షులు సార రామాగౌడ్ బారాసా శ్రేణులు కాంతా రావు, గుంజరి ప్రవీణ్ కుమార్, ఎల్లమయ్య, మహిపాల్ రెడ్డి ,శ్రీనివాస్ రెడ్డి , సార ప్రతాప్ గౌడ్ , రవి సాగర్ ,నర్సాపూర్ మున్సిపల్ పట్టణ వైస్ ఛైర్మెన్ నయీం ఉద్దీన్ షేక్ హుస్సేన్,ప్రసాద్ తాదాడితరులు పాలగోవన్నారు

## వీరభద్రుడి ఆలయంలో 15న లక్ష దీపోత్సవం



గుమ్మడిదల మండలం ,నవంబర్10(వుదయం ప్రతినిధి): వీరన్న గూడెం గ్రామపంచాయతీ పరిధిలోని ప్రసిద్ధ శైవ క్షేత్రం భద్రకాళి సమేత వీరభద్ర స్వామి ఆలయంలో కార్తీక దీపోత్సవ కార్యక్రమాలను ఈ నెల 15వ తేదీ పౌర్ణమిని పురస్కరించుకొని సాయంత్రం ఐదు గంటలకు నిర్వహించనున్నట్లు ఆలయ పాలకమండలి సభ్యులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. కార్తీకమాసాన్ని పురస్కరించుకొని తులసి కళ్యాణం తో పాటు లక్ష దీపోత్సవాన్ని నిర్వహించనున్న సందర్భంగా భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి కార్యక్రమాలను జయప్రదం చేయాలని కోరారు.


## మృతుని చిత్రపటానికి శ్రద్ధాంజలి.

### వెలమ సంఘం డివిజన్ అధ్యక్షుడు బచ్చు.



ఖానాపురం నవంబర్ 10 వుదయం ప్రతినిధి. మండల కేంద్రానికి చెందిన వెలమ సంఘం ప్రధాన కార్యదర్శి వీరమనేని సాగర్ రావు మామ మలిరెడ్డి శ్రీనివాసరెడ్డి ఇటీవలే గుండెపోటుతో మృతిచెందగా మృతిని చిత్రపటానికి నియోజకవర్గ వెలమ సంఘం అధ్యక్షుడు బచ్చు వెంకటేశ్వర్ రావు ఖానాపురం వెలమ సంఘం అధ్యక్షుడు పల్లెల్ల సోమేశ్వర్ రావు లు సందర్శించి మృతుని చిత్రపటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించి మృతుని కుటుంబ సభ్యుల పరామర్శించి సానుభూతి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్, గ్రామ వెలమ సంఘం సభ్యులు బంధువులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక ఓటరు నమోదు ప్రక్రియ పరిశీలన



గుమ్మడిదల మండలం ,నవంబర్10(వుదయం ప్రతినిధి): గుమ్మడిదల్లో ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమంలో భాగంగా చేపట్టిన ప్రక్రియను తాసిల్దార్ గంగాభవాని పర్యవేక్షించారు. శనివారం మండల కేంద్రంలోని పోలింగ్ బూత్లలో బి ఎల్ వో లు చేపట్టిన ఓటరు నమోదు ప్రక్రియను పరిశీలించారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకోవాలన్నారు. రెండు రోజులపాటు రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు నమోదు కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. కార్యక్రమంలో బిఎల్వోలు, నూతన ఓటర్లు సిబ్బంది పాల్గొన్నారు.

## బిజినెస్

### ఎస్‌బిఐ ఫలితాలు ఆకర్షణీయం




దేశంలోనే అతిపెద్ద విత్త సంస్థ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బిఐ) ఆకర్షణీయ ఆర్థిక ఫలితాలు ప్రకటించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం జులై నుంచి సెప్టెంబర్‌తో ముగిసిన ద్వితీయ త్రైమాసికం (క్యూ2)లో 28 శాతం వృద్ధితో రూ.18,331 కోట్ల నికర లాభాలు సాధించింది. రూ.15,500 కోట్ల లాభాలు ప్రకటించే అవకాశం ఉందని వచ్చిన అంచనాలకు.. మించి మెరుగైన ఫలితాలు సాధించింది. గతేడాది ఇదే త్రైమాసికంలో రూ.14,330 కోట్ల లాభాలు నమోదు చేసింది. కాగా.. క్రితం క్యూ2లో బ్యాంక్ నికర వడ్డీ ఆదాయం 5 శాతం పెరిగి రూ.41,620 కోట్లకు చేరింది. 2023-24 ఇదే క్యూ2లో రూ.39,500 కోట్ల ఎన్ఐఐ ప్రకటించింది. గడిచిన సెప్టెంబర్ త్రైమాసికంలో ఎస్‌బిఐ స్థూల రుణాలు 15 శాతం పెరిగి రూ.39.2 లక్షల కోట్లకు చేరాయి. డిపాజిట్లు 9 శాతం వృద్ధితో రూ.51.17 లక్షల కోట్లుగా నమోదయ్యాయి. క్రితం క్యూ2లో వ్యక్తిగత రుణాలు 13.66 శాతం పెరిగి రూ.7,64,141 కోట్లుగా నమోదయ్యాయి. కరెంట్ ఎకౌంట్, సేవింగ్ ఎకౌంట్ డిపాజిట్లు 4.24 శాతం వృద్ధితో రూ.19,65,899 కోట్లుగా ఉన్నాయి. బ్యాంక్ స్థూల నిరర్థక ఆస్తులు 2.13 శాతానికి తగ్గాయి. గతేడాది ఇదే త్రైమాసికం ముగింపు నాటికి 2.55 శాతం ఎన్‌పిఎలు నమోదయ్యాయి. ఇదే సమయంలో 0.57 శాతంగా ఉన్న నికర నిరర్థక ఆస్తులు 0.53 శాతానికి తగ్గాయి. పారు బకాయిల కోసం రూ.4,506 కోట్ల కేటాయింపులు చేసింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం రుణాల్లో 14-16 శాతం వృద్ధి ఉండొచ్చని ఎస్‌బిఐ ఛైర్మన్ సిఎస్ శెట్టి పేర్కొన్నారు. అయితే డిపాజిట్లలో మాత్రం 10-11 శాతం పెరుగుదల ఉండొచ్చని.. ఇంతక్రితం ఈ అంచనా 12-13 శాతంగా ఉందన్నారు. కార్పొరేట్ల రుణాల్లో తగ్గుదల ఉండొచ్చని శెట్టి ఆందోళన వ్యక్తం చేశారు. అన్‌సెక్యూర్డ్ రుణాల్లోనూ మందగింపు చోటు చేసుకోవచ్చన్నారు.

### టాటా మోటర్స్‌కు అమ్మకాల సెగ..




దేశీయ ఆటోమొబైల్ దిగ్గజాల్లో ఒకటైన టాటా మోటర్స్ లాభాలకు బ్రేక్‌పడింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం రెండో త్రైమాసికానికిగాను సంస్థ రూ.3,450 కోట్ల కన్సాలిడేటెడ్ నికర లాభాన్ని గడించింది.క్రితం ఏడాది ఇదే త్రైమాసికంలో వచ్చిన రూ.3,832 కోట్ల లాభంతో పోలిస్తే 9.9 శాతం పడిపోయింది. సమీక్షకాలంలో కంపెనీ ఆదాయం రూ.1,04,444 కోట్ల నుంచి రూ.1,00,534 కోట్లకు పడిపోయినట్లు వెల్లడించింది. అమ్మకాలు తగ్గుముఖం పట్టడం వల్లనే లాభాల్లో క్షీణత కనబరిచినట్లు కంపెనీ వర్గాలు వెల్లడించాయి. నిర్వహణ ఖర్చులు రూ.1,00,649 కోట్ల నుంచి రూ.97,330 కోట్లకు తగ్గాయి. జేఎల్ఆర్ ఆదాయం 5.6 శాతం తగ్గి 6.5 బిలియన్ పౌండ్లకు పడిపోయింది. గత త్రైమాసికంలో సంస్థ ప్యాసింజర్ వాహన విక్రయాలు 6.1 శాతం తగ్గి 1,30,500కు పడిపోయాయి. కమర్షియల్ వాహన అమ్మకాలు కూడా ఏడాది ప్రాతిపదికన 19.6 శాతం తగ్గి 79,800కి తగ్గాయి. ఐటీ సేవల సంస్థ విప్రోలో 1.6 శాతం వాటాను కొనుగోలు చేసింది ప్రైవేట్ ఈక్విటీ సంస్థ ప్రేమ్‌జీ. పూర్తిగా బ్లాక్‌డీల్‌లో జరిగిన ఈ ఒప్పందం విలువ రూ.4,757 కోట్లు. షేరుకు రూ.560 చొప్పున 8,49,54,128 షేర్లను బహిరంగ మార్కెట్లో కొనుగోలు చేసింది. దీంతో విప్రోలో అజీం ప్రేమ్‌జీకి చెందిన ప్రేమ్‌జీ ట్రేడర్ 4.49 కోట్ల షేర్లను కొనుగోలు చేసినట్లు అయింది.

# జీవితకాల కనిష్ఠానికి పడిపోయిన రూపాయి విలువ

అమెరికా డాలర్ మారకంలో దేశీయ కరెన్సీ రూపాయి విలువ జీవితకాల కనిష్ఠ స్థాయికి దిగజారింది. దేశీయ మార్కెట్లలోకి విదేశీ సంస్థాగత పెట్టుబడుల ప్రవాహం తగ్గిపోవడం, మరోవైపు మార్కెట్లు స్తబ్దుగా ఉండడం రూపీ విలువపై ప్రతికూల ప్రభావం చూపుతోంది. ఇవాళ ప్రారంభ ట్రేడింగ్‌లో అమెరికా డాలర్‌తో పోల్చితే రూపాయి మారకం విలువ 5 పైసలు మేర క్షీణించింది. దీంతో జీవితకాల కనిష్ఠ స్థాయి 84.37కి పతనమైంది. ఫారెక్స్ ఎక్స్ఛేంజ్ వద్ద రూపాయి ఈ రోజు లాభంతో 84.32 వద్ద ప్రారంభమైంది. అయితే ఆ తర్వాత 5 పైసలు పడిపోయి ఆల్ టైమ్ కనిష్ఠ స్థాయికి పడిపోయింది. కాగా గత ట్రేడింగ్ సెషన్ గురువారం అమెరికా డాలర్‌తో పోల్చితే రూపాయి 1 పైసా మేర క్షీణించిన విషయం తెలిసిందే.వడ్డీరేట్లను తగ్గిస్తూ ఇటీవల అమెరికా ఫెడరల్ రిజర్వ్ తీసుకున్న నిర్ణయంతో గ్లోబల్ ఫైనాన్షియల్ మార్కెట్లలో పరిస్థితులు మారాయని ఫారెక్స్ ట్రేడర్స్ చెబుతున్నారు. మరోవైపు డొనాల్డ్ ట్రంప్ అధ్యక్షుడిగా గెలవడంతో పన్నులు, వాణిజ్య విధానాలు గ్లోబల్ ఫైనాన్షియల్ మార్కెట్లను ప్రభావితం చేస్తాయేమోననే ఆందోళనలు నెలకొన్నాయని, అందుకే రూపాయి ఒడిదొడుకులకు లోనవుతోందని, తిరిగి పతన బాట పట్టిందని నిపుణులు చెబుతున్నారు. యూఎస్ ఫెడరల్ రిజర్వ్ ఇటీవల



ద్రవ్య విధాన ప్రకటనలో బెంచ్‌మార్క్ వడ్డీ రేటును 0.25 బేసిస్ పాయింట్లు తగ్గించడంతో 4.5 శాతానికి పడిపోయింది. ఇప్పుడు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నిర్ణయంపై మార్కెట్ దృష్టి ఉంటుందని సీఆర్ ఫారెక్స్ అడ్వైజర్స్ మేనేజింగ్ డైరెక్టర్ అమిత్ పబరి అన్నారు. ద్రవ్యోల్బణం, ఉపాధిలో సమతుల్య నష్టాలను గుర్తించి యూఎస్ ఫెడ్ తటస్థ నుంచి వడ్డీ రేటును తగ్గించిందని, ఆర్బీఐ నిర్ణయం ఎలా ఉంటుందో చూడాలన్నారు.

# అమెరికాలో వడ్డీరేట్ల కోత భారతీయ

అమెరికా ఫెడరల్ రిజర్వ్ గురువారం వడ్డీ రేట్లను 0.25 శాతం తగ్గించింది. 2024లో వడ్డీ రేట్లు తగ్గించడం ఇది రెండోసారి. ద్రవ్యోల్బణం ఇప్పుడు నియంత్రణలోకి వస్తుందని ఫెడ్ అభిప్రాయపడింది.డొనాల్డ్ ట్రంప్ అమెరికా అధ్యక్షుడిగా ఎన్నికై 48 గంటలు కూడా గడవని తరుణంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. యుఎస్ సెంట్రల్ బ్యాంక్ ఎకనామిక్ డేటాపై నిఘా ఉంచుతుందని యుఎస్ ఫెడ్ చీఫ్ జెరోమ్ పావెల్ చెప్పారు. డిసెంబర్‌లో జరిగే తదుపరి సమావేశంలో, 2024లో వడ్డీ రేట్లలో తుది కోత పెట్టాలా వద్దా అని ఫెడ్ నిర్ణయిస్తుంది. అమెరికాలో వడ్డీ రేట్ల తగ్గింపు భారత్‌పై ఎలాంటి ప్రభావం చూపుతుందో తెలుసుకుందా.. వడ్డీ రేట్ల తగ్గింపు అమెరికా, ఇతర దేశాల వడ్డీ రేట్ల మధ్య వ్యత్యాసాన్ని పెంచవచ్చు. దీని కారణంగా.. కరెన్సీ క్యారీ ట్రేడ్ పరంగా భారతదేశం వంటి దేశాలు మరింత ఆకర్షణీయంగా మారవచ్చు. యూఎస్ వడ్డీ రేట్లు తక్కువగా ఉంటే, మధ్యవర్తిత్వానికి ఎక్కువ అవకాశం ఉంటుంది. ఇతర దేశాలలో కూడా వడ్డీ రేట్ల తగ్గింపు దశ ప్రారంభమయ్యే వరకు ఇది కొనసాగుతుంది. వడ్డీరేట్లను తగ్గించాలన్న ఫెడ్ సంకేతం అమెరికాలో వృద్ధికి ఊతం ఇస్తుంది. ప్రపంచ వృద్ధికి ఇది శుభవార్త కావచ్చు. యూఎస్ డెట్ మార్కెట్లలో తక్కువ రాబడులు అభివృద్ధి చెందుతున్న మార్కెట్ స్టాక్‌లలో అస్థిరతకు దారితీయవచ్చు. దీంతో విదేశీ ఇన్వెస్టర్లలో ఉత్సాహం పెరిగే అవకాశం ఉంది. ఇది నిధుల ప్రవాహం కారణంగా కరెన్సీ మార్కెట్లపై కూడా ప్రభావం చూపవచ్చు. ఆర్‌బీఐ చివరిసారిగా మే 2020లో రెపో రేటును 40 బేసిస్ పాయింట్లు తగ్గించి 4%కి కుదించింది. అప్పుడు కరోనా మహమ్మారి కారణంగా డిమాండ్ తగ్గింది. ఉత్పత్తి కోతలు, ఉద్యోగాలు కోల్పోవడం జరిగింది.




అనియంత్రిత ద్రవ్యోల్బణాన్ని అధిగమించేందుకు ఆర్‌బీఐ రెపో రేటును 2.5 శాతం పెంచి 6.5 శాతానికి చేర్చింది. ద్రవ్యోల్బణం రేటును 4% వద్ద ఉంచాలని సెంట్రల్ బ్యాంక్ లక్ష్యంగా పెట్టుకుంది. దీని కోసం 2% పైకి లేదా క్రిందికి వెళ్ళే స్వేచ్ఛను కలిగి ఉంది. ఆర్‌బీఐ మానిటరీ పాలసీ కమిటీ (ఎంపీసీ) తదుపరి సమావేశం డిసెంబర్ 4-6 తేదీల్లో జరగనుంది.

## స్పోర్ట్స్

# క్లీన్‌స్వీప్ ఎందుకయ్యాం? కోచ్, కెప్టెన్‌లపై ప్రశ్నల వర్షం

సొంతగడ్డపై వరుసగా 18వ టెస్టు సరీస్ విజయం సాధించిన ఆనందాన్ని న్యూజిలాండ్ జట్టు ఆవిరి చేసింది. ఈ 12 ఏండ్లలో ఏ జట్టుకు సాధ్యం కాని ఘనతను సొంతం చేసుకుంటూ.. మూడు టెస్టుల సిరీస్‌లో టీమిండియాను వైట్ వాష్ చేసింది. స్వదేశంలో భారత జట్టుకు ఘోర పరాభవం ఎదురవ్వడాన్ని అభిమానులే కాదు మాజీ క్రికెటర్లు కూడా జీర్ణించుకోవడం లేదు. అంతచిక్కని ఈ దారుణ ఓటమిని భారత క్రికెట్ నియంత్రణ మండలి సైతం సీరియస్‌గా తీసుకుంది. కోచ్ గౌతం గంభీర్, కెప్టెన్ రోహిత్ శర్మలతో సుదీర్ఘ సమీక్ష సమావేశం నిర్వహించింది.

న్యూజిలాండ్ చేతిలో 3-0తో టెస్టు సిరీస్ ఓటమిపై గుర్రుగా ఉన్న బీసీసీఐ కోచ్ గంభీర్, కెప్టెన్ రోహిత్‌లపై ఆగ్రహం వ్యక్తం చేసింది. గంభీర్ కోచింగ్ విధానంపై కూడా బీసీసీఐ పెద్దలు మండిపడ్డారు. సుమారు ఆరుగంటల పాటు సాగిన సమీక్ష సమావేశంలో ఈ ఇద్దరి నిర్ణయాలను అధ్యక్షుడు రోజర్ బిన్ని, సెక్రటరీ జై షాలు తప్పుపట్టారు. 'అప్పటికే రెండు టెస్టుల్లో ఓటమి ఎదురైనా.. మళ్లీ స్పిన్ పిచ్ కావాలని ఎందుకు అడిగారు?' సిరీస్‌లో కీలకమైన మూడో టెస్టుకు 'జస్ప్రీత్ బుమ్రాకు ఎందుకు విశ్రాంతినిచ్చారు?' అని గంభీర్, రోహిత్‌లను నిలదీశారు. గౌతీ, హిట్‌మ్యాన్‌లు వివరణ ఇచ్చినా సరే క్లీన్‌స్వీప్ కావడం మాత్రం తీవ్రగా పరిగణించాల్సిన విషయమని బీసీసీఐ అధ్యక్షుడు, సెక్రటరీలు తేల్చి చెప్పారు.






**46 పరుగులకే ఆలౌట్**

బంగ్లాదేశ్‌పై 2-0తో టెస్టు సిరీస్ గెలుపొందిన టీమిండియాకు న్యూజిలాండ్ దిమ్మదిరిగే షాకిచ్చింది. చిన్నస్వామి స్టేడియంలో భారత్‌ను తొలి ఇన్నింగ్స్‌లో 46 పరుగులకే ఆలౌట్ చేసిన కివీస్.. ఆ మ్యాచ్‌లో రచిన్ రవీంద్ర సూపర్ సెంచరీతో కోలుకొని 8 వికెట్ల తేడాతో 8 విజయభేరి మోగించింది. ఇక టర్నింగ్ ట్రాక్ అయిన పుణేలో కూడా న్యూజిలాండ్‌దే పైచేయి అయింది. మిచెల్ శాంట్నర్ 13 వికెట్లతో విజృంభించగా రోహిత్ సేనకు ఓటమి తప్పలేదు.

ఇక వైట్‌వాష్ తప్పాలంటే గెలుపే లక్ష్యంగా వాంఖడేలో బరిలోకి దిగిన భారత జట్టు అనూహ్యంగా తడబడింది. రిషభ్ పంత్ అర్ధ శతకంతో పోరాడినా గెలిపించలేకపోయాడు. అజాజ్ పటేల్ తిప్పేయడంతో భారీ ఓటమితో తొలిసారి స్వదేశంలో వైట్‌వాష్‌కు గురైంది. అంతేకాదు మూడింటా ఓడిన రోహిత్ సేన ప్రపంచ టెస్టు చాంపియన్‌షిప్ ఫైనల్ అవకాశాలను సంక్లిష్టం చేసుకుంది. కివీస్‌పై ఒక్క మ్యాచ్‌లోనూ గెలవని భారత్ డబ్ల్యూటీసీ పట్టికలో అగ్రస్థానం కోల్పోయింది.

### అవును నిజమే.. కెప్టెన్సీ పోతుందేమోనని భయపడ్డా..!

తొడ కండరాల గాయం నుంచి కోలుకున్న ఇంగ్లండ్ కెప్టెన్ జోస్ బట్లర్ పునరాగమనం చేయబోతున్నాడు. రెండు నెలలకు పైగా జట్టుకు దూరమైన ఈ డాషింగ్ బ్యాటర్ వెస్టిండీస్‌తో టీ20 సిరీస్‌తో పునరాగమనం చేయనున్నాడు. కరీబియన్ జట్టుతో తొలి టీ20కి ముందు బట్లర్ మాట్లాడుతూ ఓ ఆసక్తికర విషయం పంచుకున్నాడు. టీ20 వరల్డ్ కప్ సెమీ ఫైనల్లో భారత జట్టు చేతిలో ఓటమి అనంతరం తనపై వేటు పడుతుందని, కెప్టెన్సీ కూడా పోతుందని భయపడ్డానని బట్లర్ అన్నాడు. 'ఒకానొక దశలో బోర్డు, సెలెక్టర్లు నన్ను కెప్టెన్‌గా తప్పిస్తారేమోనని భయపడ్డాను. టీ20 వరల్డ్ కప్ ముగిశాక నాపై వేటు పడడం ఖాయం అనిపించింది. ఎందుకంటే.. ఇంగ్లండ్ వన్డే, టీ20 జట్టు వైఫల్యానికి కారణాలపై టీమ్ డైరెక్టర్ రాబిన్ కీ చాలా లోతుగా అధ్యయనం చేశాడు. ఆ సమయంలో



నాకు భయం వేసింది. ఇంకేముంది నన్ను కెప్టెన్‌గా తొలగిస్తారు? అని మనసులో చాలా ఆందోళన చెందాను' అని బట్లర్ వివరించాడు. పొట్టి వరల్డ్ కప్ అనంతరం టీమ్ డైరెక్టర్ రాబిన్ కీతో చాలాసేపు మాట్లాడానని బట్లర్ చెప్పాడు. 'వైట్‌బాల్ క్రికెట్‌లో ఇంగ్లండ్‌ను సమర్థంగా నడిపించగల కెప్టెన్ నేను అని, ఆ నమ్మకం నాకు ఉందని రోబికి తెలిపాను. అందుకు ఆయన కూడా అవును అన్నట్టు తలూపాడు. రాబోయే రోజుల్లో ఇంగ్లండ్‌ను విజయాల బాట పట్టించి.. పూర్వ వైభవం తీసుకురాగల సామర్థ్యం నాకుందని రాబిన్ అనుకున్నాడు' అని బట్లర్ వెల్లడించాడు. వెస్టిండీస్, ఇంగ్లండ్‌ల మధ్య ఐదు టీ20ల సిరీస్ నవంబర్ 10న మొదలవ్వనుంది.

### 6 వికెట్ల తేడాతో నెగ్గిన ఆస్ట్రేలియా-ఏ జట్టు




మెల్‌బోర్న్: ఇండియా-ఏతో జరిగిన అనధికార టెస్టు మ్యాచ్‌లో ఆస్ట్రేలియా-ఏ జట్టు ఆరు వికెట్ల తేడాతో విజయం సాధించింది. 168 పరుగుల లక్ష్యంతో రెండో ఇన్నింగ్స్‌లో బరిలోకి దిగిన ఆస్ట్రేలియా.. 4 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని అందుకున్నది. వెబ్‌స్టర్ 46, శామ్ కోన్‌స్టాస్ 73 రన్స్ చేశారు. ఆ ఇద్దరూ అయిదో వికెట్‌కు అజేయంగా 96 రన్స్ జోడించి ఆస్ట్రేలియా జట్టుకు విజయాన్ని అందించారు. ఇండియా ఏ జట్టు తన రెండో ఇన్నింగ్స్‌లో 229 రన్స్‌కు ఆలౌటైంది. ఈ మ్యాచ్‌లో భారత్ తరపున జురల్ రాణించాడు. అతను రెండు ఇన్నింగ్స్‌లో హాఫ్ సెంచరీలు నమోదు చేశాడు. చాలా కూల్‌గా అతను తన బ్యాటింగ్ కొనసాగించాడు. సీనియర్ జట్టుకు అతను ఎంపికయ్యాడు. ఇండియన్ బౌలర్లలో ప్రసిద్ధి కృష్ణ ఒక్కడే రాణించాడు. అతను రెండు ఇన్నింగ్స్‌లో కలిపి ఆరు వికెట్లు తీసుకున్నాడు.

**స్కోరు బోర్డు**

**ఇండియా-ఏ 161 %a 229**

**%ఆస్ట్రేలియా-ఏ 223 %a 169/4**

# చక్కని ఆరోగ్యం

## నిద్రలోకి త్వరగా వెళ్లిపోవాలంటే..



ఇప్పుడు మనం సాంకేతిక యుగంలో ఉన్నాం. ప్రపంచంలో ఏ మూల ఏం జరుగుతున్నా అరచేతిలో ఉన్న ఫోన్ ద్వారా తెలుసుకునే స్థాయిలో అభివృద్ధి చెందాం. దీనికి తోడు స్మార్ట్ యుగంలో వెల్లువలా దూసుకు వచ్చిన యాప్స్ వల్ల మన జీవితం మరింత సుఖమయం అయిపోయింది. మంచి వెనుక చెడు ఉన్నట్టు.. అదేపనిగా ఫోన్ కు బానిస కావడం వల్ల కళ్ళ మీద ఒత్తిడి పెరిగిపోతుంది. ఫలితంగా కునుకు కరువు అవుతుంది. ఒకప్పుడు రాత్రి 8:00 కల్లా ముసుగు తన్నేవారు. ఇప్పుడు రాత్రి 12 దాటినా స్మార్ట్ ఫోన్ తోనే కాలక్షేపం చేస్తున్నారు. దీనివల్ల కళ్ళకు, శరీరానికి విశ్రాంతి లేకపోవడంతో అనారోగ్యం బారిన పడుతున్నారు. మానసిక సమస్యలు కూడా ఇబ్బంది పెడుతుండడంతో అనివార్యంగా వైద్య నిపుణుల సూచన మేరకు నిద్ర కలిగించే మాత్రలు వేసుకోవాల్సి వస్తోంది. అయితే దీర్ఘ కాలం ఈ మాత్రలు వేసుకోవడం వల్ల ఆరోగ్యం పై వాటి ప్రభావం తీవ్రంగా ఉంటుందని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఇలాంటి సమయంలో పడుకున్న వెంటనే నిద్ర లోకి జారుకోవాలి అంటే ఏం చేయాలంటే. ఉదయం టిఫిన్, మధ్యాహ్నం భోజనం, సాయంత్రం అల్పాహారం, రాత్రి భోజనం ఇన్నిసార్లు ఆహారం తీసుకున్నాకా అది వెంటనే కరగాలి.. శరీరానికి శక్తినివ్వాలి. అది కరగాలంటే అరిగేదాకా ఏదో ఒక పని చేస్తూ ఉండాలి. అప్పుడే శరీరానికి శ్రమ కలుగుతుంది. దేహం అలిసిపోతుంది. ఫలితంగా వెంటనే నిద్ర వచ్చేస్తుంది. ఉదయం, సాయంత్రం వ్యాయామం చేస్తే వైద్యుడిని సంప్రదించాల్సిన అవసరం ఉండదని నివేదికలు చెబుతున్నాయి. రోజూ ఒకే సమయానికి పడుకోవడం వల్ల శరీరం ఒక టైం టేబుల్ కు అలవాటు పడుతుంది. మొదట్లో కాస్త ఇబ్బందిగా ఉండొచ్చు. కానీ సమయానికి నిద్ర ముంచుకొస్తుంది. నిద్రకి కనీసం మూడు గంటల ముందు భోజనం చేస్తే బాగుంటుంది. దానివల్ల జీర్ణ వ్యవస్థ సక్రమంగా పనిచేస్తుంది. తిన్నది పూర్తిగా జీర్ణం అయిపోయి తొందరగా నిద్ర పడుతుంది. బెడ్ రూమ్ లో చాలామంది లైట్స్ ఆన్ లో ఉంచుతారు. ఆ విద్యుత్ దీపాల కాంతి మన కళ్ళను ప్రభావితం చేస్తుంది. దీనివల్ల త్వరగా నిద్ర పట్టదు. అలాంటప్పుడు బెడ్ రూమ్ లో లైట్స్ వెంటనే ఆఫ్ చేయండి. మొబైల్ ఫోన్ పక్కన పెట్టండి. దానిని చూస్తూ ఉంటే నిద్ర పట్టదు. పైగా సమయం అంతా వృధా అవుతుంది.. చాలామందికి పడుకునే ముందు టీ లేదా కాఫీ తాగడం అలవాటు. కానీ ఇది మంచి పద్ధతి కాదు. టీ లేదా కాఫీలో కెఫిన్ ఉండటంవల్ల నిద్ర భంగం కలుగుతుంది.

అందుకే రాత్రి పడుకునే ముందు కనీసం నాలుగు గంటల ముందు వరకు వీటిని తాగొద్దు. ఒత్తిడిని దూరం చేసుకుంటే నిద్ర హాయిగా పడుతుంది. మీరు నిద్రకు ఉపక్రమించే ముందు హాయిగా ఉండేందుకు ప్రయత్నించండి. శరీరంలో ఉష్ణోగ్రత తక్కువగా ఉన్నప్పుడు నిద్ర ముంచుకొస్తుంది. స్నానం చేసి ఒంట్లో వేడిని తగ్గించుకుంటే నిద్ర మరింత బాగా పడుతుంది. ఇప్పుడు పనివేళలు పూర్తిగా మారిపోయాయి కాబట్టి పొద్దంతా పడుకోవడం.. రాత్రంతా పనిచేయడం పరిపాటిగా మారింది. మధ్యాహ్నం నిద్రపోవడం మంచిదే. కానీ ఎక్కువసేపు నిద్రపోతే రాత్రి నిద్ర పట్టదు. అందుకే పగటిపూట నిద్ర పోకపోవడం మంచిది. ఇన్ని చేసినప్పటికీ నిద్ర రాకపోతే పుస్తకం చదవడాన్ని అలవాటు చేసుకోండి. దీనివల్ల త్వరగా నిద్ర ఆవహించేస్తుంది. మరి ముఖ్యంగా పడుకునే ముందు ధ్యానం చేస్తే మరింత ఫలితం ఉంటుంది.



## మోకాళ్ల నొప్పులు బాధిస్తున్నాయా?

ఇటీవల కాలంలో ఆరోగ్య సమస్యలు వేధిస్తున్నాయి. గతంలో అరవై ఏళ్లు వచ్చినా రాని నొప్పులు ఇప్పుడు నలభై ఏళ్లకే బాధిస్తున్నాయి. దీనికి కారణం సమతుల్య ఆహారం తీసుకోకపోవడమే. కానీ ఎవరు పట్టించుకోవడం లేదు. అందరు మాంసాహారాలకే ప్రాధాన్యం ఇస్తున్నారు. ప్రొటీన్లు, విటమిన్లు పుష్కలంగా లభించే పదార్థాలపై దృష్టి పెట్టడం లేదు. ఫలితంగా చిన్న వయసులోనే మోకాళ్ల నొప్పులు బాధిస్తున్నాయి. ఎక్కువ సేపు కూర్చుని పనిచేయడం, పోషకాలు లేని ఆహారం తీసుకోవడం, వ్యాయామం చేయకపోవడం వంటి కారణాలతో కీళ్లు, మోకాళ్లు, నడుము నొప్పులు బాధిస్తున్నాయి. కాల్షియం లోపం వల్ల ఎముకలు బలహీనంగా మారుతున్నాయి.దీంతో చిన్న ప్రమాదాలకే ఎముకలు విరగడం జరుగుతుంది. కీళ్ల నొప్పులు వేధిస్తున్నాయి. సరైన ఆహారం తీసుకోకపోవడంతోనే ఇలాంటి సమస్యలు వస్తున్నాయి. కాల్షియం ఉండే ఆహారం తీసుకుంటే ఈ సమస్యల నుంచి బయటపడొచ్చు. దీనికి ఓ ఆహారం తీసుకుంటే చాలు. మన నొప్పులకు చెక్ పెట్టొచ్చు. అటుకులు, పెరుగుతో ఓ వంటకం తయారు చేసుకుంటే పరిష్కారం లభిస్తుంది. దీనికి ముందుగా కడాయిలో ఆలివ్ నూనె వేసి వేడి చేసుకోవాలి. తరువాత అందులో ఆవాలు, జీలకర్ర, కరివేపాకు, మునగాకు, పసుపు, చిన్నగా తరిగిన పచ్చిమిర్చి, అల్లం, ఉప్పు వేసుకుని వేయించాలి. తరువాత నానబెట్టుకున్న అటుకులు నీళ్లు పిండి వేసుకుని కలుపుకోవాలి. అటుకులు వేగిన తరువాత పెరుగు, కొత్తిమీర వేసుకుని కలుపుకోవాలి. రెండు నిమిషాలు కలుపుకుని తరువాత తీసుకుంటే సరిపోతుంది. దీంతో మోకాళ్ల నొప్పులు రాకుండా ఉంటాయి. ఇంకా మనం తీసుకునే పాలల్లో కూడా కాల్షియం ఉంటుంది. కానీ ఎవరు కూడా పాలు తాగేందుకు ఇష్టపడరు. నువ్వుల్లో కూడా కాల్షియం మెండుగా ఉంటుంది. రోజు భోజనం చేశాక ఓ నువ్వుల ముద్ద ఆహారంగా తీసుకుంటే మోకాళ్ల నొప్పులు ఇట్టే మాయమవుతాయి. వీటిని పాటించి మోకాళ్ల నొప్పుల నుంచి దూరం కావచ్చు.

## ఎర్రగా ఉన్నాయని ఆపిల్స్ తింటున్నారా?

రోజు ఒక ఆపిల్ తింటే చాలు వైద్యుడి దగ్గరకు వెళ్లాల్సిన అసవరం ఉండదని చెబుతుంటారు. ఆపిల్ కు ఉన్న విలువ అలాంటిది. పండ్లు తింటే ఎంతో ప్రయోజనమని తెలియడంతో వాటిని తినేందుకు ఎక్కువ ఇష్టపడుతున్నారు.కానీ ఇటీవల కాలంలో పండ్లపై వాడే రసాయనాలతో పండ్లు రంగులుగా కనిపిస్తున్నా అవి తినడం వల్ల అనర్థాలు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో వినియోగదారులను ఆకట్టుకోవడానికి వ్యాపారులు రసాయనాలతో రన్నలు వేస్తున్నారు. దీంతో ఆరోగ్యం దెబ్బ తింటుంది. ఆపిల్స్ విషయంలో రంగుల ప్రభావం ఎక్కువ కావడంతో పలు రోగాల బారిన పడుతున్నారు. ఆపిల్స్ హిమాచల్ ప్రదేశ్, బెంగుళూరు నుంచి ఎక్కువగా ఆపిల్స్ రవాణా అవుతుంటాయి. దీంతో ఇవి ఎక్కువ కాలం నిల్వ ఉండేందుకు రంగులు కలిపిన రసానాలను పైన చల్లి వాటిని భద్రపరుస్తున్నారు బూట్లకు వాడే పాలిష్ తరహా రసాయనాలు పండ్లపై చల్లుతున్నారు. దీంతో ఇవి నిగారింపుగా కనిపిస్తున్నాయి. వ్యాపారులే రంగులు పూసి ఆకర్షణీయంగా ప్యాకింగ్ చేసి విక్రయిస్తున్నారు. దీంతో వాటిని ప్రజలకు అంటగట్టేందుకు సిద్ధపడుతున్నారు. వీటితో ఆరోగ్యం పాడైపోయే ప్రమాదం పొంచి ఉంటోంది.రసాయనాలు పూసిన ఆపిల్స్ తిన్న ప్రజల ఆరోగ్యం పాడైపోతోంది. పట్టణాల్లో వీటిని విక్రయిస్తూ వ్యాపారులు సొమ్ము చేసుకుంటున్నారు. వీటిని పిల్లలకు తినిపించడం వల్ల వారిలో తీవ్ర అనారోగ్య సమస్యలు వస్తున్నాయి. ముఖ్యంగా కేన్సర్ బారిన పడే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. పలు ప్రాంతాల్లో ఇలా ఇష్టారీతిగా పండ్లు విక్రయిస్తున్నా ఎవరు పట్టించుకోవడం లేదు. వ్యాపారుల మీద కనీస చర్యలు తీసుకోవడం లేదు. దీంతో మూడు పువ్వులు ఆరు కాయలుగా వ్యాపారాలు విస్తరిస్తున్నా అధికార యంత్రాంగం మాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలున్నాయి.

రసాయనాలు చల్లే పండ్లతో రోగాలు వ్యాపించే ప్రమాదమున్నా అధికారులు నిర్లక్ష్యంగా ఉంటున్నారనే వాదనలు వస్తున్నాయి. రసాయనాలు వాడిన వాటిని తినడం వల్ల రోగాలు సోకే ప్రమాదం ఉంది. వీటిని తినే ముందు నీటిలో ఉప్పువేసి కడిగిన తరువాత తినాలి. లేదంటే రసాయనాలు మన శరీరంలోకి ప్రవేశించి వ్యాధుల బారిన పడే అవకాశాలున్నాయి. దీంతో ఆపిల్ లను తినే ముందు జాగ్రత్తగా ఉండాలి. లేదంటే మనకు నష్టాలే రానున్నాయి. ఆపిల్ లు తినటానికి ముందే వాటిని శుభ్రం చేసుకుని తినడానికి చొరవ తీసుకుంటే మంచిది.

## కరోనా వ్యాక్సిన్ విషయమై శుభవార్త చెప్పిన భారత్ బయోటెక్

గత కొన్ని నెలలుగా ప్రపంచాన్ని వణికిస్తున్న ప్రాణాంతక కరోనా వైరస్ వ్యాక్సిన్ విషయమై ఫార్మా దిగ్గజ సంస్థ భారత్ బయోటెక్ గుడ్ న్యూస్ అందించింది. ఈ కంపెనీ రూపొందిస్తున్న కరోనా వ్యాక్సిన్ (అనీలజీలీతిని)ను అనుకున్న సమయానికంటే ముందుగానే అందుబాటులోకి తీసుకురానున్నట్లు తెలిపింది. భారత వైద్య పరిశోధన మండలి (ఎఅఓఖీ)తో కలిసి భారత్ బయోటెక్ 'కొవాగ్జిన్' టీకాను అభివృద్ధి చేస్తున్న సంగతి తెలిసిందే. వచ్చే ఏడాది మార్చి తర్వాతే ఈ వ్యాక్సిన్ అందుబాటులోకి వస్తుందని కొన్ని రోజుల కిందట కంపెనీ ఓ ప్రకటనలో తెలిపింది. కరోనా యోధులకే ముందుగా టీకా అందించనున్నట్లు పేర్కొంది. అయితే.. అంతకంటే ముందుగా ఫిబ్రవరిలోనే వ్యాక్సిన్ విడుదలయ్యే అవకాశం ఉందని ఐసీఎంఆర్ సీనియర్ శాస్త్రవేత్త రజనీకాంత్ గురువారం (నవంబర్ 5) అన్నారు. కొవిడ్-19 టాస్క్‌ఫోర్స్ సభ్యుడైన ఆయన చేసిన వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.

కొవాగ్జిన్‌కు సంబంధించి ఇప్పటికే రెండు దశల ప్రయోగాలు విజయవంతంగా పూర్తయ్యాయి. మూడో దశ ప్రయోగాలకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. వీటికి ఐసీఎంఆర్ అనుమతి లభించింది. దేశంలోని 13 నుంచి 14 రాష్ట్రాల్లో సుమారు 25 నుంచి 30 ప్రాంతాల్లో వ్యాక్సిన్ ప్రయోగాలు జరిపేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు భారత్ బయోటెక్




తెలిపింది. కొవాగ్జిన్ సమర్థంగా పనిచేస్తోందని, వచ్చే ఏడాది ఫిబ్రవరి లేదా మార్చిలోనే అందుబాటులోకి వచ్చే అవకాశం ఉందని రజనీకాంత్ పేర్కొన్నారు. మొదటి, రెండో దశ ప్రయోగాల్లో, జంతువులపై జరిపిన ప్రయోగాల్లో వ్యాక్సిన్ సమర్థంగా పనిచేసిందని రజనీకాంత్ తెలిపారు.

అయితే.. మూడో దశ ఫలితాలు పూర్తి కాకుండా 100 శాతం కచ్చితంగా పనిచేస్తుందని చెప్పలేమన్నారు. వ్యాక్సిన్ అత్యవసర వినియోగంపై కేంద్ర ప్రభుత్వం కూడా ఆలోచన చేస్తోందని రజనీకాంత్ తెలిపారు. మూడో దశ ప్రయోగాలు కాకముందే టీకా అందజేస్తారా అనే ప్రశ్నకు ఆయన బదులిస్తూ.. ఆ అంశంపై ఐసీఎంఆర్ నిర్ణయం తీసుకుంటుందన్నారు. వ్యాక్సిన్ అత్యవసర వినియోగం అంశాన్ని ప్రభుత్వం పరిశీలిస్తున్నామని ఇటీవల కేంద్ర ఆరోగ్య మంత్రి హర్షవర్ధన్ కూడా తెలిపారు.

## ఆరోగ్యమైన దంతాలు కోసం పసుపుని వాడండి

అందంగా ఉండాలంటే ముఖం ఒక్కటే సౌందర్యంగా ఉంటే సరిపోదు. ముఖంతో పాటు అందమైన చిరునవ్వు కావాలి. అందమైన చిరునవ్వు కావాలంటే ఆరోగ్యవంతమైన పళ్ళు ఉండాలి. ఇక బలమైనా, ఆరోగ్యకరమైన పళ్ళకి కావాల్సిన కాల్షియం, మెగ్నీషియం, సెలీనియం, విటమిన్ సీ అన్నీ పసుపులో ఉన్నాయి. ఇందులో ఉండే యాంటీ-ఇన్ఫ్లమేటరీ. యాంటీ-బాక్టీరియల్ ప్రాపర్టీస్ ఓరల్ ప్రాబ్లంస్ నించి రిలీఫ్ ని ఇస్తాయి.

పసుపు తో డైరెక్ట్ గా అలాగే కానీ, లేదా ఇంకొన్ని పదార్థాలు కలిపి కానీ వాడచ్చు. నాలుగు టేబుల్ స్పూన్ల పసుపులో రెండు టీ స్పూన్ల బేకింగ్ సోడా, మూడు టేబుల్ స్పూన్ల కోకోనట్ ఆయిల్ కలపండి.

ఈ మిశ్రమం లో బ్రష్ ముంచి ఒకటి రెండు నిమిషాలు మృదువుగా బ్రష్ చేయండి. తరువాత కరిగించిన కొబ్బరి నూనె ని నోట్లో వేసుకుని ఒక నిమిషం పాటూ పుక్కిలించండి. ఇప్పుడు మౌత్ వాష్ చేసేసుకోండి. మొదటి వారం ఇలా చాలా సార్లు చేసి, తర్వాతా వారానికి ఒకటి, రెండు సార్లు చేయండి. అర గ్లాసు మంచి నీటిలో అర టీ స్పూన్ 




పసుపు వేసి కలపండి.

ఈ మిశ్రమం తో ఒక నిమిషం పాటూ పుక్కిలించి ఉమ్మేయండి. ఆ తరువాత మామూలు నీటితో మౌత్ వాష్ చేసుకోండి. ఇలా రోజూ చేయవచ్చు. పసుపు కొమ్ముని కొద్ది నిమిషాలు వేయించండి. ఇప్పుడు దాన్ని మెత్తగా పొడి చేయండి. అందులో నిమ్మ రసం, ఉప్పు కలపండి. ఈ పేస్ట్ ని పళ్ళ మీద అప్లై చేసి కొద్ది నిమిషాలు అలాగే వదిలేయండి. మౌత్ వాష్ చేసేయండి. వారంలో మూడు సార్లు ఇలా చేయండి.



# సినిమా




## రేసు నుంచి తప్పుకున్న 'దేవకీ నందన వాసుదేవ'

తెలుగు అగ్ర కథానాయకుడు మహేశ్ బాబు మేనల్లుడు.. ప్రముఖ పారిశ్రామికవేత్త జయదేవ్ గల్లా తనయుడు అశోక్ గల్లా ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం దేవకీ నందన వాసుదేవ జాంబిరెడ్డి, హనుమాన్ చిత్రాల ఫేమ్ ప్రశాంత్ వర్మ ఈ చిత్రానికి కథనందిస్తుండగా.. గుణ 369 ఫేం అర్జున్ జంధ్యాల దర్శకత్వం వహిస్తున్నాడు. ఇప్పటికే ఈ షూటింగ్ కంప్లీట్ చేసుకున్న ఈ చిత్రం విడుదలకు రెడీ అవుతున్న విషయం తెలిసిందే. ఈ సినిమాను నవంబర్ 14న విడుదల చేయనున్నట్లు చిత్రబృందం ప్రకటించిన విషయం తెలిసిందే. అయితే ఇదే రోజున టాలీవుడ్ నుంచి వరుణ్ తేజ్ మట్కాతో పాటు కోలీవుడ్ నుంచి సూర్య కంగువ ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాయి. దీంతో రెండు పెద్ద సినిమాల మధ్య ఈ సినిమా విడుదల కానుడటంతో మూవీపై ఎఫెక్ట్ పడే అవకాశం ఉందని భావించిన మేకర్స్ తాజాగా మూవీ వారం రోజులకు వాయిదా వేశారు. ఈ సందర్భంగా కొత్త విడుదల తేదీని ప్రకటించారు. ఈ సినిమాను నవంబర్ 22న ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నట్లు తెలిపారు. ఈ సినిమాలో అశోక్ గల్లా సరసన హీరోయిన్‌గా మాజీ మిస్ ఇండియా (2020) మానస వారణాసి నటిస్తుంది. నల్లపనేని యామిని సమర్పణలో లలితాంబికా ప్రొడక్షన్స్ బ్యానర్‌పై సోమినేని బాలకృష్ణ (ఎన్ఆర్ఐ) ఈ మూవీని తెరకెక్కిస్తున్నారు. ఈ సినిమాకు సాయి మాధవ్ బుర్రా సంభాషణలు అందిస్తుండగా.. భీమ్స్ సిసిరోలియో మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. ఈ చిత్రానికి ప్రసాద్ మూరెళ్ల సినిమాటోగ్రాఫర్ కాగా తమ్మిరాజు ఎడిటర్. ఇక కార్తికేయ హీరోగా అర్జున్ జంధ్యాల చివరగా డైరెక్ట్ చేసిన గుణ 369 బాక్సాఫీస్ వద్ద డిజాస్టర్‌గా నిలిచింది. ఈ సారి ఎలాగైనా మంచి హిట్టు కొట్టాలని చూస్తున్నాడు అర్జున్ జంధ్యాల.

## అలాంటి పాత్రలకు దూరంగా ఉంటాను



హనీ బన్నీ' వెబ్ సిరీస్‌తో ప్రేక్షకుల ముందుకువచ్చి అందరినీ మరోసారి ఆకట్టుకున్నారు నటి సమంత. సినిమాల్లో మహిళల పాత్రల గురించి తాజాగా ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ.. వారికి తక్కువ ప్రాధాన్యమిస్తున్నారన్నారు. మహిళలకు గుర్తింపువచ్చేలా చేయడం నటిగా తన బాధ్యత అని అన్నారు. "ప్రేక్షకులు అన్ని విషయాలను గమనిస్తారు. అందుకే ఏం చేసినా బాధ్యతగా చేయాల్సి ఉంటుంది. నేను ఒక విషయానికి ప్రాతినిధ్యం వహిస్తున్నప్పుడు దానికి సంబంధించిన పూర్తి బాధ్యత నాపై ఉంటుంది. అందుకే పాత్రలను ఎంచుకునే సమయంలో ఎన్నో విషయాల గురించి ఆలోచించి ఎంపిక చేసుకుంటా. ప్రస్తుత సమాజంలో మహిళలకు న్యాయమైన ప్రాతినిధ్యం ఉండాలని భావిస్తున్నా. సినిమాల్లో కూడా రెండు, మూడు సన్నివేశాలకే పరిమితమయ్యే పాత్రలకు దూరంగా ఉంటాను. అలాగే నేను చేసే ప్రకటనల విషయంలోనూ ఆలోచిస్తాను. 'సిటడెల్: హనీ బన్నీ'లో నటించడం నాకు సవాలుగా అనిపించింది. హీరోకు సమానమైన పాత్ర. యాక్షన్ సన్నివేశాల్లోనూ హీరోతో సమానంగా చేశా. కానీ, ఇలాంటి అవకాశాలు అరుదుగా వస్తాయి. ఇలాంటి వాటికోసం నటీమణులు చాలామంది ఎదురుచూస్తున్నారు. నాకు ఎన్నో అవకాశాలు వచ్చినా.. కొన్నింటినే ఎంచుకున్నాను. నాకు వచ్చిన ఆఫర్లకు, నేను చేసిన సినిమాలకు మధ్య చాలా వ్యత్యాసం ఉంటుంది" అని సమంత చెప్పారు. సమంత నటించిన 'సిటడెల్: హనీ బన్నీ' ప్రస్తుతం 'అమెజాన్ ప్రైమ్ వీడియో' వేదికగా స్ట్రీమింగ్ అవుతోంది. ప్రియాంకా చోప్రా నటించిన హాలీవుడ్ సిరీస్ 'సిటడెల్'కు ఇది ఇండియన్ వెర్షన్. ఇందులో సమంత నటనపై సినీ ప్రముఖులు కూడా ప్రశంసలు కురిపించారు.

## ఈ ప్రయాణంలో ఆస్కార్ ఓ భాగం



'ఆల్ వి ఇమాజిన్ యాజ్ లైట్' ఆస్కార్‌కు ఎంపిక కాకపోవడంపై దర్శకురాలు పాయల్ కపాడియా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడారు. సినీ ప్రయాణంలో ఆస్కార్ ఓ భాగమేనన్నారు. ఇక భారత్ నుంచి 'లాపతా లేడీస్' ఆస్కార్‌కి ఎంపిక కావడంపై ఆనందంగా ఉన్నట్లు చెప్పారు. 'ఆల్ వి ఇమాజిన్ యాజ్ లైట్' విషయంలో నేను నిరాశ చెందడం లేదు. ఈ చిత్రం నేను ఊహించిన దానికంటే మంచి గుర్తింపు సొంతం చేసుకుంది. దీన్ని తెరకెక్కించడానికి నాకు చాలా సమయం పట్టింది. చిత్రీకరణ సమయంలో ఆర్థికంగా కూడా ఇబ్బందులు ఎదుర్కొన్నా. అందుకే దీన్ని తెరకెక్కించడానికి ఐదు సంవత్సరాలు పట్టింది. ఇది నాకు డ్రీమ్ ప్రాజెక్ట్. ఈ చిత్రం కేన్స్‌లో బహుమతి గెలుచుకోవడమే నాకు బోనస్‌తో సమానం. ఇంతకు మించి ఏమీ ఆలోచించడం లేదు. భారత్ నుంచి ఏదో ఒక చిత్రం ఎంపిక కావడం ముఖ్యం. ఆస్కార్‌కు 'లాపతా లేడీస్' సరైన ఎంపిక. నేను ఆ చిత్రానికి అభిమానిని. దానికి ఆస్కార్ రావాలని కోరుకుంటున్నా. ఆస్కార్ ప్రయాణంలో మార్కెటింగ్ కూడా చాలా ముఖ్యం. నేను ఈ విషయంలో కూడా సిద్ధంగా లేను' అని ఆమె చెప్పారు.




## బాలీవుడ్‌లో సోలోగా వస్తున్న 'పుష్ప 2'

### రేసు నుంచి తప్పుకుంటున్న విక్కీ కౌశల్ 'ఛావా'?

అల్లు అర్జున్ అభిమానులకు గుడ్ న్యూస్. బాలీవుడ్‌లో పుష్ప 2 సోలోగా రిలీజ్ కాబోతున్నట్లు తెలుస్తుంది. బాలీవుడ్ నటుడు విక్కీ కౌశల్ అల్లు అర్జున్‌కు పోటీగా వస్తున్న విషయం తెలిసిందే. ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ నటిస్తున్న తాజా చిత్రం పుష్ప 2. బ్లాక్ బస్టర్ మూవీ పుష్పకు సీక్వెల్‌గా రాబోతున్న ఈ చిత్రంపై భారీ అంచనాలు ఉన్నాయి. సుకుమార్ దర్శకత్వంలో వస్తున్న ఈ చిత్రం డిసెంబర్ 05న ప్రేక్షకుల ముందుకు రానుంది. అయితే ఇదే రోజున బాలీవుడ్ నుంచి మరో ప్రెస్టీజియస్ మూవీ రాబోతున్న విషయం తెలిసిందే. బాలీవుడ్ నటుడు విక్కీ కౌశల్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం ఛావా ఈ సినిమాను డిసెంబర్ 06న విడుదల చేయబోతున్నట్లు మేకర్స్ ప్రకటించారు. దీంతో ఈ రెండు సినిమాలు బాక్సాఫీస్ వద్ద తలపడబోతున్నట్లు తెలుస్తుంది. అయితే తాజా సమాచారం ప్రకారం పుష్ప 2 సినిమాకు ఉన్న క్రేజ్‌కి ఛావా తగ్గినట్లు తెలుస్తుంది. పుష్ప, ఛావా రెండు ఒకేసారి విడుదల అయితే సింగిల్ స్క్రీన్ డిస్ట్రిబ్యూటర్లు అంతా పుష్ప సినిమాకే మొగ్గు చూపినట్లు తెలుస్తుంది. దీంతో ఛావా సినిమాకి ఎదురుదెబ్బ తగిలే అవకాశం ఉంది. మరోవైపు కరోనా లాక్‌డౌన్ అనంతరం ఉత్తరాదిన మూతపడిన సింగిల్ స్క్రీన్ థియేటర్లు అన్ని పుష్ప సినిమాతోనే తెరచుకున్నాయి. దీంతో సింగిల్ స్క్రీన్ డిస్ట్రిబ్యూటర్లు అందరూ పుష్ప సినిమాకే ఓటు వేసినట్లు తెలుస్తుంది. ఇక ఛావా మేకర్స్ కూడా పుష్ప 2 కు ఉన్న పాపులారిటీని దృష్టిలో ఉంచుకుని విడుదలను వాయిదా వేయనున్నట్లు సమాచారం.

## 'జైలర్' దర్శకుడితో ఎన్టీఆర్ మూవీ.?



దేవరతో హిట్ అందుకున్న అగ్ర కథానాయకుడు ఎన్టీఆర్ ప్రస్తుతం వరుస సినిమాలకు ఒకే చేస్తున్న విషయం తెలిసిందే. ఇప్పటికే వార్ 2 సినిమాలో నటిస్తున్న తారక్ ఈ చిత్రం అనంతరం కేజీఎఫ్, సలార్ చిత్రాల దర్శకుడు ప్రశాంత్ నీల్‌తో మూవీ చేయబోతున్నాడు. ఈ చిత్రం డిసెంబర్‌లో షూటింగ్ ప్రారంభించనుంది. దీని తర్వాత మళ్లీ దేవర పార్ట్ 2 మొదలు పెట్టబోతున్నాడు తారక్. అయితే ఈ సినిమాలు లైన్‌లో ఉండగానే మరో క్రేజీ దర్శకుడితో తారక్ చేతులు కలపబోతున్నట్లు తెలుస్తుంది. హిట్లు లేక సతమవుతున్నా తమిళ సూపర్ స్టార్ రజనీకాంత్‌కు జైలర్ వంటి బ్లాక్ బస్టర్‌ను అందించిన దర్శకుడు నెల్సన్ దిలిప్‌కుమార్‌తో తారక్ నెక్స్ట్ ప్రాజెక్ట్ చేయబోతున్నట్లు సౌత్ ఇండస్ట్రీలో టాక్ వినిపిస్తుంది. జైలర్ వంటి సూపర్ హిట్ తర్వాత నెల్సన్ ఏ ప్రాజెక్ట్ పట్టాలెక్కించలేదు. రీసెంట్‌గా ఆయన నిర్మాతగా కవిన్ హీరోగా బ్లడీ బెగ్గర్ అనే సినిమా ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఈ సినిమా అనంతరం జైలర్ 2 సీక్వెల్ తెరకెక్కించేపనిలో ఉన్నాడు నెల్సన్. అయితే ఈ ప్రాజెక్ట్ అనంతరం నెల్సన్ తారక్ కోసం ఒక కథను రెడీ చేసినట్లు తెలుస్తుంది. కాగా దీనిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.



వరంగల్ జిల్లాలో పర్యటించేందుకు వెళ్తున్న భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కు అడుగడుగునా ఘన స్వాగతం పలికిన భారత రాష్ట్ర సమితి పార్టీ శ్రేణులుఆలేరు, జనగామ, స్టేషన్ఘన్పూర్, వరంగల్ పట్టణ ఎంట్రీలో కేటీఆర్ కు ఘన స్వాగతంజై తెలంగాణ నినాదాలు... వరంగల్ పట్టణ ప్రారంభంలో స్వాగతం పలికేందుకు వచ్చిన వాహనాలతో భారీ గా మారిన కేటీఆర్ కాన్వాయ్

# మహిమాన్వితాలు... పంచ పర్వాలు



కార్తీకమాసం అన్ని మాసములలో, అత్యంత పవిత్రమైనదిగా భావించ బడుతున్నది. 'న కార్తీక సమో మాసః' అని అత్రి మహాముని వచనము. కార్తీక మాసంతో సమానమైన మాసం లేదని అర్థం. కార్తీక మాసంలో చేయదగిన పుణ్య కార్యక్రమాలలో నదీ స్నానం, ఉపవాసం, పురాణ పఠనం, ఆధ్యాత్మిక అంశాల శ్రవణం, దీపారాధనం, దీప దానం, తులసిమాల ధారణం, సాలగ్రామ పూజ, దైవ పూజ, వనభోజనం మున్నగునవి. కాగా వీటిలో విశేష పుణ్య ఫలాలను ఇచ్చేది కార్తీక స్నానం.

జ్యోతిష శాస్త్ర ప్రకారం ప్రతి మాస నిర్ణయము ఆ మాసంలో పౌర్ణమి రోజున వచ్చే నక్షత్రం ఆధారంగా చేయబడుతుంది.. "చంద్రుడు పౌర్ణమి రోజున కృత్తికా నక్షత్రములో సంచరించే మాసం కార్తీక మాసం".అంబా దులా నితంతీ చ, అభ్రయంతి తథైవ చ, వర్షయంతి చపుణికా, షడ్ ఏతే కృత్తికా స్మృతా...అంబా, దులా, నితంతీ, అభ్రయంతీ, వర్షయంతీ, చపూణికా అనే పేర్లతో పిలవబడే షట్కృత్తికలు కార్తీక మాస మునకు అధిపతులు. కృత్తికా నక్షత్రము కృత్తికలకు అధిష్టానము, అగ్ని స్వరూపము. అశ్విన్యాది 27 నక్షత్రములు దేవతలకు ఇంద్రియ ములుగా చెప్పబడ్డాయి. 'నక్షత్రం దేవమింద్రియం అని శృతి వచనం. వాటిలో అతి ముఖ్యమైన తేజస్సును దేవతలకు అందించే నక్షత్రం కృత్తికా. అట్టి కృత్తికా నక్ష త్రముతో కూడిన పౌర్ణమాస్య కలిగిన ఈ మాసము కార్తీక మాసముగా, విశేష పుణ్య ఫలదముగా చెప్ప బడింది. చాంద్రమాన రీత్యా ఎనిమిదవ మాసమైన కార్తీకమునకు ఒక విశేష స్థానము కలదు. శరదృతువు ఉత్తర భాగములో వచ్చే కార్తీక మాసము నెల రోజులు పర్వ దినాలుగానే భావిస్తారు.ప్రత్యేకించి కార్తీక శుక్ల ఏకాదశి నుండి పౌర్ణమి వరకు "పంచ పర్వాలుగా" భావించ బడతాయి. కార్తీక శుద్ధ ఏకాదశి - ఉత్థాన ఏకాదశి ప్రత్యేకత ననుసరించి, ఆషాడ శుద్ధ ఏకాదశి మొదలు కార్తీక శుద్ధ ద్వాదశి వరకు గల నాలుగు మాసములు చాతుర్మాస్య వ్రతముగా చెప్పబడు చున్నవి. మహా విష్ణువు ఆషాడ శుద్ధ ఏకాదశి మొదలు కార్తీక శుద్ధ ఏకాదశి వరకు యోగనిద్రలో ఉండి, తిరిగి కార్తీక శుద్ధ ఏకాదశి నాడు ఉత్థానము చెందును కావున, దీనిని "ఉత్థాన ఏకాదశి" అని కూడా పిలుస్తారు. పీఠాధిపతులు, యతీశ్వరులు, మునులు ఈ వ్రతమును ఎంతో భక్తి శ్రద్ధలతో, ఆహార నియమాలతో చేయడం జరుగు తున్నది. కార్తీక శుద్ధ ఏకాదశి లేదా "ఉత్తాన ఏకాదశి" లేదా ప్రభోదనైకాదశి" అంటారు. ప్రబోధనైకాదశి నాడు విష్ణుమూర్తి క్షీరాబ్ది నుండి బయలు దేరి "క్షీరాబ్ది ద్వాదశి", "చిలుకు లేదా మదన ద్వాదశి", "యోగిని ద్వాదశి" నాడు విష్ణువు....లక్ష్మి. బ్రహ్మ మున్నగు వారితో కలిసి బృందావనంలో ప్రవేశిస్తాడు. దీనిని క్షీరసాగరాన్ని మథించిన చిలికిన దినంగా వ్యవహరిస్తారు. అమదేర్ జ్యోతిషీ గ్రంథ ప్రకారం చాతుర్మాస్య వ్రత సమాపనదినం. విష్ణు మూర్తికి ప్రీతిపాత్రమైనది కార్తీక శుద్ధ త్రయోదశి. విష్ణువు శంకరుడిని పూజించిన దినం "వైకుంఠ చతుర్దశి". ఇది జాగరణ వ్రతం, ప్రతిమావ్రతం, లింగ వ్రతం, ప్రబోధ వ్రతాలకు ఉద్దీపితమైనది. "కార్తీక పౌర్ణమి" శివునికి ప్రీతిపాత్రం. ముక్కంటి త్రిపురాసుడిని హత మార్చిన దినం. పార్వతి దేవి పాప పరిహా రార్థం శివారాధన చేసిన దినం. బౌద్ధులకు చాతు ర్మాస్య వ్రతారంభదినం. ఇలా ఐదు దినాలను పంచ పర్వాలుగా ఆచరించడం సనాతన సాంప్రదాయాచారం. దేవాలయా లలో మూల విరాట్టుల అభిషేకాలు, ప్రత్యేక అర్చనలు, పూజలు చేస్తారు. భక్తులు ఆలయాల మధ్య గల ఉసిరిక వృక్షం చుట్టూ సాంప్రదాయ ప్రదక్షిణలు ఆచరించి, ఉసిరికలను దానం చేసుకుని కార్తీక దామోదరునికి ప్రత్యేక పూజలొన రిస్తారు. మంగళ స్నానాలాచరించి, దొప్పలలో వెలిగించిన కార్తీక దీపాలను వదిలి పెడతారు.

# మాడపాటి హనుమంతరావు - ఆంధ్ర పితామహుడు




మాడపాటి హనుమంతరావు తెలంగాణ ప్రాంతంలో తెలుగు భాషాభిమానం, సాంస్కృతిక చైతన్యం కోసం కృషి చేసిన గొప్ప వ్యక్తి. 1885 జనవరి 22న వరంగల్ జిల్లా మధిర తాలూకా ఎర్రుపాలెం గ్రామంలో జన్మించిన మాడపాటి గారు, సాంఘిక సంస్కరణలు, తెలుగు భాషా చైతన్యం, రాజకీయ చైతన్యం కలిగించడంలో కీలక పాత్ర పోషించారు. 1885 జనవరి 22న వరంగల్ జిల్లాఎర్రుపాలెం గ్రామంలో జన్మించారు. వరంగల్‌లో ప్రాథమిక విద్య, తరువాత మద్రాసు మెట్రిక్ పాసయ్యారు. విద్యాశాఖలో ఉద్యోగ జీవితాన్ని ప్రారంభించి, అనంతరం న్యాయవాద వృత్తిలోకి మారారు.మాడపాటి హనుమంతరావు తెలంగాణ ప్రాంతంలో అనేక సాంఘిక సంస్కరణ కార్యక్రమాలు నిర్వహించారు. తెలంగాణ ప్రాంతంలోని స్త్రీ విద్యా విస్తరణకు ప్రాధాన్యం ఇచ్చి, మహిళల సామాజిక అభివృద్ధికి దోహదపడ్డారు.

స్త్రీ విద్యపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి, పాఠశాలలు ప్రారంభించారు. ఆయన స్థాపించిన పాఠశాలలు స్త్రీలకు నూతన అవకాశాలు కల్పించాయి. మాడపాటి తెలంగాణ ప్రాంతంలో అనేక గ్రంథాలయాలను స్థాపించి, తెలుగు భాషా చైతన్యానికి, సాంస్కృతిక చైతన్యానికి కీలక పాత్ర పోషించారు. సమాజంలో సమానత్వం తీసుకురావడానికి సంఘసంస్కరణల ఉద్యమాన్ని నడిపించారు. ఇది మహిళలకు, పేదలకు సమాన హక్కులను కల్పించింది.

తెలుగు భాషకు గౌరవం కల్పించేందుకు, ఆంధ్ర మహాసభను స్థాపించి, ఆంధ్రోద్యమంలో కీలక పాత్ర పోషించారు. నిజాం రాజ్యంలో తెలుగు ప్రజల హక్కుల కోసం కృషి చేసి, వారి రాజకీయ చైతన్యాన్ని పెంచారు. నిజాం కాలంలో తెలంగాణ ప్రాంతంలోని తెలుగు ప్రజల హక్కుల కోసం 'ఆంధ్ర జన సంఘం'లో కార్యదర్శిగా సేవలందించారు.

1951లో హైదరాబాద్ నగరానికి మొదటి మేయర్‌గా వ్యవహరించి, నగర అభివృద్ధికి త్రోవలు తీసుకువచ్చారు.

భారత దేశంలో ప్రప్రథమ బాలికల పాఠశాలల్లో ఒకటైన మాడపాటి హనుమంతరావు బాలికోన్నత పాఠశాలను స్థాపించారు.

మాడపాటి ప్రారంభించిన శ్రీ కృష్ణదేవరాయ ఆంధ్ర భాషా నిలయం, శ్రీ రాజరాజనరేంద్ర ఆంధ్ర భాషా నిలయాలు గ్రంథాలయ ఉద్యమంలో కీలక పాత్ర పోషించాయి.

మాడపాటి హనుమంతరావు కృషిని గౌరవిస్తూ, భారత ప్రభుత్వం ఆయనకు పద్మభూషణ్ పురస్కారాన్ని ప్రదానం చేసింది. తెలంగాణ ప్రాంతంలో తెలుగు భాషాభిమానాన్ని, ఆంధ్ర సంస్కృతిని పెంపొందించినందుకు "ఆంధ్ర పితామహుడు" అని పిలుస్తారు.

కవి, రచయిత, సాంఘిక సంస్కర్తగా మాడపాటి గారి పేరుగాంచారు. మాడపాటి 1970, నవంబరు 11న తన 85వ ఏట కన్ను మూశారు.

మాడపాటి హనుమంతరావు తెలంగాణలో తెలుగు భాషాభిమానాన్ని, సాంస్కృతిక చైతన్యాన్ని పెంపొందించడంలో స్ఫూర్తిదాయక వ్యక్తిగా నిలిచారు. ఆయన చేసిన కృషి తెలుగు ప్రజలకు స్ఫూర్తిగా నిలిచి, భవిష్యత్ తరాలకు ఆదర్శంగా నిలుస్తోంది.

## ఆధార్ అప్డేట్ చేసుకున్నారా..?
## డిసెంబర్ 14 వరకు గడువు..

హైదరాబాద్,నవంబర్10(వుదయం ప్రతినిధి): ప్రభుత్వ పథకాల నుంచి బ్యాంకు ఖాతా తెరవడం వరకు ఆధార్ కార్డు కీలకం.. అయితే, ఎంతో మంది పదేళ్లు దాటినా వాటిని అప్డేట్ చేసుకోవడం లేదు. చిరునామా, ఫొటోలను అప్ డేట్ చేయడం వల్ల మోసాలను నిరోధించవచ్చు.. ఈ నేపథ్యంలో పదేళ్లు దాటిన ఆధార్ సమాచారాన్ని ఫ్రీ గా అప్ డేట్ చేసుకునేందుకు DEC 14 వరకు కేంద్రం గడువునిచ్చింది. ఇదే చివరి గడువు కావొచ్చని ప్రచారం సాగుతోంది. MyAadhaar పోర్టల్లో లాగిన్ అయి అప్డేట్ చేసుకోండి..

# ఫ్యూచర్ సిటీకి జర్నలిస్టుల విజిట్

- డెక్కన్ జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీ ప్రతినిధుల ప్రత్యేక సందర్శన
- అక్కడ ఇంటి స్థలానికి ఆసక్తి చూపిన పాత్రికేయులు
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు... ఆరు నెలల్లో ఇవ్వాలని విన్నపం






హైదరాబాద్,నవంబర్10(వుదయం ప్రతినిధి): డెక్కన్ జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీ (డీజేహెచ్ఎస్) సభ్యులు వందలాదిమంది ఆదివారం ఫ్యూచర్ సిటీ (ఫోర్త్ సిటీ)ని ప్రత్యేకంగా సందర్శించారు. ఫ్యూచర్ సిటీలో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇస్తామని గతంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించిన నేపథ్యంలో డీజేహెచ్ఎస్ సభ్యులు అక్కడ సర్వసభ్య సమావేశం నిర్వహించారు.

ఫోర్త్ సిటీలో ఇళ్ల స్థలాలు ఇస్తామని ప్రకటించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. అందుకోసం చొరవ చూపిన సమాచారశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి, మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. ఫోర్త్ సిటీని సందర్శించిన జర్నలిస్టులు అక్కడి వాతావరణం పట్ల ఆసక్తి చూపించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో డీజేహెచ్ఎస్ అధ్యక్షులు బొల్లోజు రవి, ఉపాధ్యక్షులు మరిపాల శ్రీనివాస్, కోశాధికారి చిలుకూరి అయ్యప్ప, డైరెక్టర్లు దండ రామకృష్ణ (ఆర్కే), దేగ కుమార్, నాగరాజు మాట్లాడారు. ఫ్యూచర్ సిటీలో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు వీలైనంత త్వరగా ఇవ్వాలని కోరారు. ముఖ్యమంత్రి నిర్ణయం తమకు ఆమోదయోగ్యమని స్పష్టం చేశారు. ఆరు నెలల్లోగా ఇచ్చేలా కసరత్తు చేయాలని ముఖ్యమంత్రికి డీజేహెచ్ఎస్ అధ్యక్షులు బొల్లోజు రవి సూచించారు. హైదరాబాద్ కు ఇది నాలుగో సిటీగా అభివృద్ధి అవుతుందని ఆయన తెలిపారు. ఇప్పటికే అక్కడ అమెజాన్ డేటా సెంటర్ ఉందన్నారు. స్కిల్ యూనివర్సిటీ, వరల్డ్ ట్రేడ్ సెంటర్ రాబోతున్నాయన్నారు. నెట్ జీరో వల్ల కాలుష్య రహిత ప్రాంతంగా ఉంటుందన్నారు. హైటెక్ సిటీ, గచ్చిబౌలి తదితర ప్రాంతాలకు ధీటుగా ఇది అభివృద్ధి చేయాలని ప్రభుత్వం యోచిస్తుందన్నారు. అందువల్ల జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు అక్కడ ఇస్తామన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని స్పష్టం చేశారు. ఫ్యూచర్ సిటీకి మెట్రో రైలు మార్గం కూడా రానున్నందున ప్రయోజనం ఉంటుందన్నారు. ఇళ్ల స్థలాల విషయంలో జర్నలిస్టులంతా ఐకమత్యంతో ఉండాలని కోరారు. ప్రభుత్వం సానుకూలంగా ఉన్నందున దాన్ని సాధించుకునేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.

# కార్మిక సంక్షేమం బహుదూరం..!

విద్యా హక్కు చట్టం లాగే కార్మిక సంక్షేమానికి ఉద్దేశించిన చట్టాలను సంబంధిత అధికారుల సహకారంతో, కార్మిక సంఘాల నిష్క్రియాపరత్వంతో, యాజమాన్యాలు, నీరు గారుస్తున్నాయి.కర్మాగారాల చట్టం, 1948 ప్రకారం కార్మికుల పనిగంటలు వారానికి 48 మించరాదు. ఏ రోజైనా 9 గంటల కంటే అధికంగా పని చేయించరాదు. అంతకు మించి పనిచేయించవలసి వస్తే, ఆ కాలానికి అధిక వేతనం (ఓవర్ టైమ్) చెల్లించాలి. అలాగైనా, ఒక వారంలో (6 రోజులలో) మొత్తం పని గంటలు 62కి మించరాదు. కేంద్ర ప్రభుత్వం, వివిధ రాష్ట్ర ప్రభుత్వాలు రూపొందించిన 'దుకాణాలు, సంస్థల చట్టాల' ప్రకారం కూడా దుకాణాలు, సంస్థలలో పనిచేసే కార్మికుల పనిగంటల విషయమై ఇంచుమించు ఇలాంటి నిబంధనలే ఉన్నాయి. కానీ నేడు పలు సంస్థలు, దుకాణాలలో, అసంఘటిత, అనిబద్ధ రంగాలలోని కార్మికులకే కాదు, భారీ పరిశ్రమలలో ఒప్పంద కార్మికుల పనివేళలు కూడా ఎనిమిది గంటలకు మించే ఉంటున్నాయి. వీరంతా అధిక వేతనం ఊసే లేకుండా 62 గంటలకు పైగా ఒక వారంలో పనిచేస్తున్నారన్నది బహిరంగ రహస్యమే. ఈనాటికి కూడా కొన్ని సంస్థలలో ఉద్యోగుల నుండి 'మేము మా ఇష్టపూర్వకంగా రోజులో 12 గంటల వరకు పనిచేస్తామ'ని రాయించుకుని మరీ ఉద్యోగం ఇస్తున్నారు. భారీ కర్మాగారాలలో, పెద్ద పెద్ద బ్రాండ్‌ల వస్తువులు విక్రయించే మాల్స్‌లోనూ, గొలుసు దుకాణాలలోనూ కొందరు కార్మికుల పేర్లు చట్టాల ప్రకారం నిర్వహించాల్సిన దస్త్రాలలో ఉండవు. అనధికారిక చిట్టాపుస్తకాలలోనో, హాజరు పట్టీ- 2లోనో ఉంటాయి. వీరికి ఓచర్ల ద్వారా జీతాల చెల్లింపు జరుగుతుంది.వారికి కనీస వేతన చట్టం-1948 వర్తిస్తుంది. ఆ చట్ట ప్రకారం నిర్ణయించబడిన వేతనాల కంటే తక్కువ వేతనాలు చెల్లించడానికి వీలు కానీ, ఇతర విధాలుగా చట్ట నిబంధనలకు విరుద్ధంగా కానీ, యజమానులు కార్మికులతో చేసుకున్న ఒప్పందాలు చెల్లవని, ఆ చట్టంలోనే ఉంది. అయితే కనీస వేతనాలు ఎంతవరకు చెల్లించబడుతున్నాయనేది అందరికీ ఎరుకే. ఇక సాంఘిక భద్రత కల్పించే కార్మిక రాజ్య బీమా చట్టం, 1948, ఉద్యోగ భవిష్యనిధి చట్టం, 1952 అమలు గతీ ఇందుకు భిన్నం కాదు. ఇక 'భవన, ఇతర నిర్మాణ కార్మిక సంక్షేమ సెస్ చట్టం, 1996'. ఆ చట్టం ప్రకారం వివిధ రాష్ట్రాల్లో ఆ కార్మికుల సంక్షేమ మండలులు ఏర్పాటయ్యాయి. ఒక ఏడాదిలో కనీసం 90 రోజులు భవన లేదా ఇతర నిర్మాణ రంగాలలో పనిచేస్తున్న, 18 నుండి 60 ఏళ్ల మధ్య ఉండి, సభ్యత్వ రుసుము సంవత్సరానికి రూ.62 చెల్లించిన స్త్రీ, పురుష కార్మికులు ఈ చట్టం పరిధిలోకి వస్తారు. వీరు ప్రమాదం వల్ల మృతి చెందితే, వారి కుటుంబానికి రెండు లక్షల రూపాయలు, శాశ్వత అంగవైకల్యం కలిగిన వారికి బీమా సదుపాయం, 50% అంగవైకల్యం కలిగితే లక్ష రూపాయలు, సాధారణ మరణానికి 30 వేల రూపాయలు, మరికొన్ని ఆర్థిక సహాయాలు ఈ చట్టం ప్రసాదిస్తుంది. ఇందుకు నిధులను భవన నిర్మాతల నుండి సెస్(%జవం౦%) రూపంలో వసూలు చేస్తారు. అయితే, ఈ రంగాలలో పనిచేసే కార్మికులలో అధిక సంఖ్యాకులు నమోదు చేసుకోకపోవడం వలన వివిధ రాష్ట్రాల సంక్షేమ మండలుల వద్ద ఈ నిధులు పేరుకు పోతున్నాయి. 1-11-22 నాటికి ఆ నిధులు రూ. 38,209 కోట్లకు చేరుకున్నాయి. ఇక సమాన ప్రతిఫల చట్టం- 1976 లో అత్యవసర పరిస్థితి అమలులో ఉన్న కాలంలో ఈ చట్టం తొలుత ఆర్డినెన్స్‌గా వచ్చింది. ఈ చట్టం ప్రకారం స్త్రీ, పురుషులకు సమానమైన పనికి సమానమైన వేతనం ఇవ్వాలి.

సర్వోన్నత న్యాయస్థానం ఒక తీర్పులో (State of Punjab v. Jagjit Singh, 2016) తాత్కాలిక ఉద్యోగుల హక్కులకు సంబంధించి 'సమాన పనికి సమాన వేతనం' అనే రాజ్యాంగ సూత్రాన్ని గుర్తించింది. తాత్కాలిక ఉద్యోగులు, సాధారణ ఉద్యోగులు ఒకే విధమైన విధులను నిర్వర్తిస్తున్నందున, కరువు భత్యంతో పాటు అన్ని భత్యాలకు వారు కూడా అర్హులని ఆ తీర్పు స్పష్టం చేసింది. ఇక చట్టాల అమలు విషయంలో తరచూ వినబడే మాట "ఇన్స్పెక్టర్ రాజ్". ఇందుకు రెండు కారణాలు. చట్టాలు అమలుపరిచే బాధ్యతగల ప్రభుత్వ ఉద్యోగులలో అత్యధికులకు స్వలాభమే ప్రధానం. సుసంఘటితమైన ప్రభుత్వ ఉద్యోగ సంఘాలు తమ అవినీతి కారణంగా కార్మికుల హక్కులను, ప్రయోజనాలను కాలరాస్తున్న సభ్యుల ను ఉపేక్షిస్తున్నాయి. ఇందుకు తోడు కార్మిక హక్కుల పరిరక్షణ, శ్రేయోసాధన లక్ష్యంగా ఏర్పడిన కార్మిక సంఘాలు ఆ లక్ష్యానికి దూరమై, వారికి తల్లివేరైన రాజకీయ పక్షాల ప్రయోజనాలకే ప్రాధాన్యమిస్తున్నాయి. పర్యవసానం, చట్ట ప్రకారం లభించవలసిన ప్రయోజనాల నుండి కార్మికులలో అధిక సంఖ్యాకులు వంచితులవుతున్నారు. అందుకే కార్మిక చట్టాల అమలు విషయమై కర్మాగారాలు/సంస్థలు తనిఖీ చేసే ప్రభుత్వోద్యోగుల విస్తృతాధికారాలు "సులభతర వాణిజ్య విధానం" ప్రకారం రద్దు చేయబడినా, ఇప్పటిలా చట్టాల అమలు బాధ్యత చాలావరకు ఆయా కర్మాగారాల/ సంస్థల దయాదాక్షిణ్యాలకే విడిచిపెట్టక "సామాజిక తనిఖీ" వంటి ప్రత్యామ్నాయం అన్వేషించాలి.

# గ్రూప్ 3 హాల్ టికెట్లు విడుదల

రాష్ట్రంలో ఈ నెల 17, 18 తేదీలలో జరుగనున్న గ్రూప్ 3 పరీక్షల హాల్ టికెట్లను టిజిపిఎస్సి విడుదల చేసింది. రెండు సెషన్లలో ఈ పరీక్ష నిర్వహించనుండగా.. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పేపర్ -1, మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు పేపర్ -2 నిర్వహించనున్నారు.ఈ పరీక్ష మొదటి సెషన్‌కు ఉదయం 8.30 గంటల నుంచి, రెండో సెషన్‌కు మధ్యాహ్నం 1.30 గంటలలోపు పరీక్ష కేంద్రాల్లోకి అనుమతిస్తారు.

ఉదయం సెషన్‌లో 9.30 గంటలకు, మధ్యాహ్నం సెషన్‌లో 2.30 గంటలకు గేట్లు మూసివేస్తారు.. ఆ తర్వాత అభ్యర్థులు పరీక్షా కంద్రాల్లో ఎట్టిపరిస్థితుల్లో అనుమతించరు. అభ్యర్థులు టిజిపిఎస్సి వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకున్న హాల్ టికెట్ కాపీని భద్రంగా పెట్టుకోవాలని, తొలిరోజు పేపర్- 1 పరీక్షకు హాజరైన హాల్ టికెట్‌ను మిగతా పరీక్షలకు ఉపయోగించాలని కమిషన్ స్పష్టం చేసింది. ప్రశ్నపత్రాలు, హాల్ టికెట్లను నియామక ప్రక్రియ ముగిసేవరకు భద్రంగా పెట్టుకోవాలని సూచించింది. రాష్ట్రంలో దాదాపు 1380 గ్రూప్-3 పోస్టులకు 5.36 లక్షల మందికి పైగా దరఖాస్తు చేసుకున్న విషయం తెలిసిందే.



పరీక్షా విధానం ఇదే..గ్రూప్- 3 పరీక్షలో మ్మొత్తం మూడు పేపర్లకు పరీక్షలు నిర్వహిస్తారు. ప్రతి పేపర్‌కు 150 మార్కులు ఉంటాయి. ఈ మూడు పేపర్లకు కలిపి 450 మార్కులు ఉంటాయి. నవంబర్ 17 నుంచి ప్రారంభమయ్యే పరీక్షలకు ఒక్కో పేపర్ రాసేందుకు రెండున్నర గంటల సమయం మాత్రమే ఉంటుంది. ఒక ప్రశ్నకు ఒక మార్కు చొప్పున మూడు పేపర్లకు 450 మార్కులు ఉంటాయి. ఈ పరీక్షలు మూడు భాషల్లో నిర్వహిస్తారు. తెలుగు, ఇంగ్లిష్, ఉర్దూ భాషల్లో పరీక్షలు ఉంటాయి. గ్రూప్ -3 పోస్టులకు ఎలాంటి ఇంటర్వ్యూ ఉండదు. అత్యధిక మార్కులు సాధించిన అభ్యర్థులు ఉద్యోగం సాధిస్తారు.ఈ పరీక్షలో జనరల్ నాలెడ్జ్, భారత రాజ్యాంగం, భారత చరిత్ర, తెలంగాణ సామాజిక, సాంస్కృతిక చరిత్ర, రాష్ట్ర ఏర్పాటు, భారత ఆర్థిక వ్యవస్థ, తెలంగాణ ఆర్థిక వ్యవస్థ వంటి అంశాలపై ప్రశ్నలు ఉంటాయి.

Printed, Published & Owned by **SIRIKONDA MARIA,** Printed at ASHISH PUBLICATIONS H.No. 1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020 and Published from H. No. 1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020, Telangana. **Editor : SIRIKONDA AUGUSTIN. RNI No.: APTEL/2000/00272. E-mail :** voodayam2007@gmail.com, Cell : 9247698676. Telefax: 040-27678676.